




www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 07 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 16 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## వరుసగా రెండు విజయాలు

ఐపిఎల్‌లో గతం కన్నా మెరుగ్గా హైదరాబాద్



3

### బిఆర్ఎస్‌ను తొక్కినట్లే..

# బిజెపిని తొక్కుతాం

- నమో అంటే..నమ్మించి మోసం చేయడం
- ఇచ్చిన హామీలు అమలు చేయని మోడీకి ఓటెందుకు
- మద్దతు ధరలు ఇవ్వనందుకా...రైతులను కాల్చి చంపినందుకా ?
- ఉద్యోగాల పేరుతో మోసం చేసినందుకా..
- ఎందుకు బిజెపికి ఓటేయాలో ప్రజలు ఆలోచించాలి
- కెసిఆర్ ఇష్టం వచ్చినట్లే మాట్లాడితే చర్లపల్లిలో చిప్పకూడు ఖాయం
- తుక్కుగూడ సభలో ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్6(((అక్షరం న్యూస్)

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి పట్టిన గతే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి పడుతుందని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. కార్యకర్తల చెమట చిందించడం వల్ల తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిందని గుర్తుచేశారు. బిఆర్ఎస్‌ను తొక్కినట్లే బిజెపిని కూడా తొక్కాలన్నారు. పదేళ్లుగా ప్రధాని పదవి లో ఉన్న మోడీ..మరోమారు ఎందుకు ప్రధాని కావాలని అడిగారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వనందుకా..రైతులపై కాల్పులు జరిపినందుకా అంటూ విమర్శలు గుప్పించారు. తుక్కుగూడలో జరి గిన జన జాతర సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గోదావరి, కృష్ణా నది పోటెత్తి సునామీ సృష్టిస్తే ఎలా ఉంటుందో తుక్కుగుడ అలా కనిపిస్తోందని కార్యకర్తలను రేవంత్ రెడ్డి ఉత్తేజ పరిచారు. తమపై గుజరాత్ ఆధిపత్యం నడవదని తేల్చిచెప్పారు. ఉద్యోగాల పేరుతో బీజేపీ మోసం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రైతులను చంపినందుకు బీజేపీకి ఓటేయాలా? మతాల మధ్య చిచ్చు పెట్టినందుకు వేయాలా..? అని రేవంత్ అడిగారు. ఉత్తర, దక్షిణ భారత దేశాల మధ్య చిచ్చు పెట్టి మరోసారి అధికారంలోకి వద్దామని మోదీ చూస్తున్నారని ఆరోపించారు. హైదారాబాద్‌లో వరదలు వస్తే ప్రధాని మోదీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. మోదీకి తెలంగాణ అంటే చిన్న చూపు అని వివరించారు. నమో అంటే కొత్త అర్థం చెప్పారు. నమ్మితే మోసం పోవడం ఖాయం అన్నారు. బీజేపీని బొంద పెట్టే వరకు నిద్రపోవద్దని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను ఎలా ఓడించారో.. బీజేపీని అలాగే ఓడించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని.. జూన్ 9న ఢిల్లీలో మువ్వన్నెల జెండా ఎగరాలని అన్నారు. బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని.. వారి కష్టం వల్లే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని పేర్కొన్నారు. 'కేసీఆర్ పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నారు. బీఆర్ఎస్ హయాంలో వందేళ్ల విధ్వంసం సృష్టించారు. వారు ఏం మాట్లాడినా చూస్తూ ఊరుకుంటాం అని కేసీఆర్ అనుకుంటున్నారు. అలా ఊరుకోవడానికి నేను జానారెడ్డిని కాదు.. రేవంత్ రెడ్డిని. ఎలా పడితే అలా మాట్లాడితే కేసీఆర్ ను

➤ మిగతా 2వ పేజిలో..

### పదేళ్ళ మోడీ పాలనలో

# పేదలు మరింత పేదలు

- కార్పోరేట్ కంపెనీలకు లక్షలకోట్లు మాఫీ
- రైతులకు మాత్రం మొండిచేయిచూపిన మోడీ
- స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు
- ప్రతి మహిళ ఖాతాలో లక్ష రూపాయల నగదు జమ
- నిరుద్యోగులకు తోణ



- ఉద్యోగావకాశాలు..ఉపాధి కల్పన
- తెలంగాణలో ఆరు గ్యారెంటీలను అమలు చేసిచూపాం
- దేశంలోనూ ఐదు గ్యారెంటీల అమలుకు కట్టుబడి పనిచేస్తాం
- గత సిఎం కెసిఆర్ అధికార దుర్వినియోగంపై విమర్శలు
- మేడిన్ తెలంగాణ బ్రాండ్ రావాలని అకాంక్ష
- తుక్కుగూడ జనజాతర వేదికగా రాహుల్ హామీ

హైదరాబాద్,ఏప్రిల్6((అక్షరం న్యూస్)

నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశంలోని పేదలు మరింత నిరుపేదలయ్యారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపణలు చేశారు. ప్రధాని మోదీ కేవలం కార్పొరేట్ వ్యక్తులకు మాత్రమే రుణమాఫీ చేశారు గానీ, రైతులకు రుణమాఫీ చేయలేదని ధ్వజమెత్తారు. తెలంగాణలోని తుక్కుగూడలో నిర్వహించిన జనజాతర సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సభ సందర్భంగా న్యాయపత్రం పేరిట మేనిఫెస్టో విడుదల చేసిన రాహుల్ గాంధీ.. తాను మేనిఫెస్టో రిలీజ్ చేయడానికే వచ్చానని చెప్పారు. కొన్ని రోజుల క్రితం ఇక్కడే తమ గ్యారెంటీలను విడుదల చేశామని.. ప్రజల గొంతుని వినిపించేలా తాజా మేనిఫెస్టోని సిద్ధం చేశామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమ యంలో కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను తప్పకుండా నెరవేరు స్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే తెలంగాణలో 30వేల ఉద్యోగాలను తమ కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని.. మరికొన్ని ఉద్యోగాలను త్వరలోనే భర్తీ చేయబోతు న్నామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దేశ ప్రజల మనసులోని మాటలే తమ మేనిఫెస్టోలో ఉన్నాయని.. తామిస్తున్న ఐదు గ్యారెంటీలు తమ మేనిఫెస్టోకి ఆత్మలాంటి'వని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని.. వారికి ప్రత్యేక్ష శిక్షణ ఇస్తామని.. అన్ని రంగాల్లోని నిరుద్యో గులకు సంవత్సరానికి రూ.1 లక్ష చొప్పున స్టైఫండ్‌తో ట్రైనింగ్ ఇప్పిస్తామని మాటిచ్చారు. ఉద్యోగాలు చేసే మహిళలు.. ఆఫీసులో, ఇంట్లో కలిపి రెండు ఉద్యోగాలు చేస్తున్నారని ప్రశంసించారు. సంవత్సరానికి ప్రతి పేద మహిళకు రూ.1 లక్ష ఇస్తామని, ఆ డబ్బులను నేరుగా బ్యాంకుల్లో వేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో తరహాలోనే దేశంలోనూ కులగణన చేస్తామని, కులగణన చేస్తే అన్ని విషయాలు బయటపడతాయని వెల్లడించారు. దేశంలో ప్రతిరోజూ 30 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ సిఫార్సుల మేరకు.. పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తామని మాటిచ్చారు. అలాగే.. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కార్మికులకు కనీసం వేతనం రోజుకి రూ.400 అందిస్తామని చెప్పారు. భారత్‌లోనే ప్రముఖ కంపెనీ ఓనర్లలో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లేరని.. అన్ని రంగాల్లో వారి భాగస్వామ్యం ఉండాల్సినంత లేదని పేర్కొన్నారు.

➤ మిగతా 2వ పేజిలో..

## బొకారో ఉక్కు ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

**పొగపీల్చడంతో 23మందికి అస్వస్థత**

రాంచీ,ఏప్రిల్6 (అక్షరం న్యూస్)

ఝార్ఖండ్‌లోని సెయిల్ బొకారో ఉక్కు ఫ్యాక్టరీలో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించినట్లు, పొగ పీల్చడం వల్ల అస్వస్థతకు గురైన 23 మంది కార్మికులను

➤ మిగతా 2వ పేజిలో..

### కెసిఆర్ చేసిన ద్రోహానికి

# బొంద పెట్టాల్సిందే

- కాళేశ్వరం పేరుతో భారీ దోపిడికి పాల్పడ్డారు
- మిషన్ భగీరథలో వేలకోట్ల కుంభకోణం
- చేనేతకు చేసిన ద్రోమం అంతాఇంతాకాదు
- మండిపడ్డ మంత్రులు ఉత్తమ్, జూపల్లి, పొన్నం




హైదరాబాద్,ఏప్రిల్6 (అక్షరం న్యూస్)

: తెలంగాణకు భారాస అధ్యక్షుడు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోతులో పాతిపెట్టాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు,ఉత్తమ్, పొన్నం ప్రభాకర్‌లు పిలుపునిచ్చారు. కరీంనగర్ పర్యటన సందర్భంగా ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రులు మండిపడ్డారు. గత ప్రభుత్వ అస్తవ్యస్త పాలన వల్లే రాష్ట్రంలో కరవు వచ్చిందని

➤ మిగతా 2వ పేజిలో..

## హుజారాబాద్‌లో విషాద ఘటన

**టిప్పర్ బోల్తాపడి ముగ్గురు దుర్మరణం**

కరీంనగర్,ఏప్రిల్6 (అక్షరం న్యూస్)

హుజూరాబాద్‌లో విషాదం చోటుచేసుకుంది. టిప్పర్ బోల్తాపడి అందులో ఉన్న మట్టి మీద పడడంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువతులు, ఒక యువకుడు మృతి చెందారు. ఈ సంఘటన హుజూరాబాద్‌లోని బోర్నపల్లిలో శుక్రవారం అర్ధరాత్రి దాటాక చోటుచేసుకుంది. సైదాపూర్ మండలం

➤ మిగతా 2వ పేజిలో..

## మండుటెండల్లో చల్లటి వార్త

- రెండ్రోజుల్లో అక్కడక్కడా వర్షాలు
- వాతావరణశాఖ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్6( (అక్షరం న్యూస్)

ఎండలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శు భవార్త చెప్పింది. రాష్ట్రంలో రాగల రెండురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు కురుస్తాయని పేర్కొంది. ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో రాత్రిళ్లు వేడిగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో అక్కడక్కడ వేడి, తేమతో కూడిన పరిస్థితులుంటాయని చెప్పింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో రాత్రిపూట వేడిగా ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. సోమవారం పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే ఛాన్స్ ఉందని వివరించింది.

## షర్మిల ఓ పెయిడ్ ఆర్టిస్ట్

- ఆమె తెలంగాణ నుంచి ఎందుకు మాయం అయ్యారు
- షర్మిల చాలా సంజాయిషీలు చఇవ్వాల్సి ఉంది
- చంద్రబాబు కుట్రలు ప్రజలు గమనించాలి
- ఓటమి భయంతోనే పొత్తులకు సిద్ధం
- ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు

➤ 2వ పేజిలో..

# తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం

- కెసిఆర్ ప్రజలకోసం ఎర్రటి ఎండలో వచ్చారు
- సిఎం రేవంత్ మాత్రం ఐపిఎల్ మ్యాచ్‌లు చూశారు
- మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథా
- పిల్లర్లు కుంగాయంటూ బద్‌నామ్ చేస్తూ పోతున్నారు
- ఎన్నికల హామీల అమలులో పూర్తి నిర్లక్ష్యం
- రైతుదీక్షలో బిఆర్ఎస్ నేత కెటిఆర్ విమర్శలు

రాజన్నసిరిసిల్ల,ఏప్రిల్6 (అక్షరం న్యూస్)




తెలంగాణలో వ్యవసాయం సంక్షోభంలో ఉందని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 4 నెలల్లోనే ఈ దుస్థితి ఊహించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో రైతు దీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రటి ఎండలో ప్రజల్లోకి తిరిగితే.. సీఎం రేవంత్ రెడ్డి ఐపీఎల్ మ్యాచులు అంటూ తిరుగుతున్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు. పాలిచ్చే బర్రెను పంపించి దున్నపోతును తెచ్చుకున్నామని ఆవేదన చెందుతున్నారు. రైతులకు రూ.500 బోనస్ ఇవ్వాలని అడిగితే ఎన్నికల

➤ 2వ పేజిలో..

# బొకారో ఉక్కు ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం

**మొదటిపేజీ తరువాయి..**

ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు వెల్లడించారు. భారత ఉక్కు ప్రాధికార సంస్థ (సెయిల్) విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం, హాట్ స్ట్రిప్ మిల్ రీహీటింగ్ ఫర్నేస్‌కు గ్యాస్ సరఫరా జరిగే మిక్స్‌డ్ గ్యాస్‌పైప్‌లైన్‌లో మరమ్మతు పని జరుగుతుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. పైప్‌లైన్ మూసివేసి ఉందని, అందులో గ్యాస్ ఏదీ లేదని సెయిల్ తన ప్రకటనలో తెలియజేసింది. 'మరమ్మతు పనిలో భాగంగా పైప్‌లైన్‌లో కాంపెన్సేటర్‌ను కూడా మార్చవలసి ఉంది. శనివారం ఉదయం ఆ పని జరుగుతున్నప్పుడు మండే పదార్థాలైన, పైప్‌లైన్ లోపలి మిగులు నాఫ్తా, సల్ఫర్, తారు మొదలైనవాటికి నిప్పు అంటుకున్నది. ఫలితంగా దట్టంగా పొగ కమ్ముకున్నది. అది పైప్‌లైన్ ద్వారా వ్యాపించింది' అని సెయిల్ తన ప్రకటనలో వివరించింది. మంటలను ఆర్పివేసినట్లు సంస్థ తెలిపింది. హాట్ స్ట్రిప్మిల్ రీహీటింగ్ ఫర్నేస్ ప్రాంతంలో పని చేస్తున్న 23 మంది వ్యక్తులు పొగ పీల్చారని, వారిలో కొందరు కాంట్రాక్ట్ కార్మికులు అని సెయిల్ తెలియజేసింది. ముందు జాగ్రత్త చర్యగా వారిని బొకారో జనరల్ ఆసుపత్రిలో పరిశీలనలో ఉంచారని, ప్రాణ నష్టం ఏదీ జరగలేదని అధికారులు తెలిపారు.

# హుజూరాబాద్‌లో విషాద ఘటన

**మొదటిపేజీ తరువాయి..**

ఎలబోతారం గ్రామం నుంచి హుజూరాబాద్‌కు మట్టితో ట్రక్కు బయలుదేరింది. ఈ క్రమంలో బోర్నపల్లి మూలమలుపు వద్ద డ్రైవర్ బ్రేక్ వేయడంతో ట్రక్కు అదుపుతప్పింది. అదే సమయంలో బైక్‌పై వస్తున్న ముగ్గురు యువతీయువకులపై మట్టి పడింది. దీంతో వెంటనే వారిని హుజూరాబాద్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే విజయ్, సింధుజ ఇద్దరు మృతిచెందారు. వర్ష అనే యువతి చికిత్స పొందుతూ చనిపోయింది. మృతులు బోర్నపల్లికి చెందిన వారే. వారంతా పెద్దమ్మ బోనాల జాతరకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. మృతదేహాలను హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు.

# షర్మిల ఓ పెయిడ్ ఆర్టిస్ట్

- **ఆమె తెలంగాణ నుంచి ఎందుకు మాయం అయ్యారు**
- **షర్మిల చాలా సంజాయిషీలు చఇవ్వాల్సి ఉంది**
- **చంద్రబాబు కుట్రలు ప్రజలు గమనించాలి**
- **రావణుడిలా వేషాలు మార్చి వస్తున్నారు**
- **ఓటమి భయంతోనే పొత్తులకు సిద్ధం**
- **జనసేన, బిజెపిల్లోనూ బాబు మనుషులకే టిక్కెట్లు**
- **చంద్రబాబు కోసం పనిచేస్తున్న పురంధేశ్వరి**
- **ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శలు**

అమరావతి,ఏప్రిల్6((అక్షరం న్యూస్)

పీసీసీ చీఫ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పెయిడ్ ఆర్టిస్టుగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అభివర్ణించారు. తాడేపల్లిలోని వైసీపీ ఆఫీసులో మీడియాతో మాట్లాడుతూ..కడప లోక్‌సభ బరిలోకి దిగిన షర్మిల తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డనని .. వైఎస్ అవినాష్ రెడ్డి వివేకాను చంపిన వ్యక్తి అని.. ఎవరికి ఓటు వేయాలో ఆలోచించాలని ప్రజల్ని కోరుతున్నారు. హంతకుల ప్రభుత్వం పోవాలంటే సీఎం జగన్ ను ఓడించాలని పిలుపునిస్తున్నారు. ఈ అంశంపై సజ్జల రామకృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. షర్మిల ఇవ్వాల్సిన సంజాయిషీలు చాలా ఉన్నాయన్నారు. తెలంగాణ నుంచి హఠాత్తుగా షర్మిల ఎందుకు మాయం అయ్యారని సజ్జల రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఏపీ వచ్చి కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారని.. వాటిని ఎవరిచ్చారన్నారు. షర్మిల కాంగ్రెస్ బాధ్యతలు ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో కొట్లాడుతానని తెలంగాణలో పార్టీ పెట్టారని.. .ఇప్పుడు పెయిడ్ ఆర్టిస్ట్‌లాగా మాట్లాడుతున్నారని మండపడ్డారు. వివేకా హత్య కేసు గురించి నాలుగేళ్లుగా మాట్లాడని ఆమె.. ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారన్నారు. మరో నెలలో ప్రజాకోర్టులో ఇదంతా తేలుతుందన్నారు. మీడియా సమావేశంలో చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. జనసేన, బీజేపీలో ఉన్నవాళ్లకు నిరాశే కలిగిందని.. చంద్రబాబు ఎవరికి అనుకుంటే వాళ్లకు సీట్లు ఇచ్చేలా చేశారన్నారు. తన మనుషులకే టికెట్లు ఇప్పించుకున్నారు. బీజేపీలో కూడా బాబు చెప్పినట్లే సీట్లు ఖరారు అయ్యాయన్నారు. అయినా 2019 ఎన్నికలంటే టీడీపీ ఘోరంగా ఓడిపోబోతోందన్నారు. 2019లో అధికారంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబు తీరు ఎలా ఉందో అందరికీ తెలుసు. ఆయన పాలనను ప్రజలు మరిచిపోలేదు. గత ఎన్నికల సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సీఈవో మీదకు దూకుడుగా వెళ్లారు. దబాయించి మాట్లాడారన్నారు. చంద్రబాబు కక్షతో వలంటీర్ వ్యవస్థపై విష ప్రచారం చేసింది. ఇప్పుడు ఎన్నికల ముందు ఆ వ్యవస్థను దూరం చేసింది. తన ఏజెంట్ నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించారు.వృద్ధులకు, దివ్యాంగులకు ఫించన్లు, పథకాలు అందకుండా కుట్ర చేస్తోంది. వలంటీర్ వ్యవస్థ వల్ల రెండ్రోజుల్లో ఫించన్ల పంపిణీ పూర్తయ్యేది. కానీ, ఇప్పుడది ఆలస్యం అయ్యింది. దీంతో పెన్షనర్షలోనూ ఆందోళన వ్యక్తం అయ్యింది. దురదృష్టవశాత్తూ.. ఎండలకు తాళలేక కొందరు చనిపోయారు. అధికారులపైనా చంద్రబాబు అండ్ కో ఫిర్యాదు చేశారు. చంద్రబాబు రాక్షస మనస్తతత్వం ఏ నాయకుడిలో కనిపించలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ వ్యవస్థ పారదర్శకంగా పని చేస్తోంది. కోవిడ్ సమయంలోనూ సీఎం జగన్ ఒక్క పథకం కూడా ఆపకుండా అందించారన్నారు. ఇకపోతే చంద్రబాబు తన కూటమిలోని వాళ్లనే చిన్న చూపు చూస్తున్నారని.. ఆయన వల్లే బీజేపీ, జనసేనకు అసలు ఉనికే లేకుండా పోయిందని రామకృష్ణారెడ్డి అన్నారు. ఓటమిని గ్రహించే చంద్రబాబు పిచ్చిపట్టినట్లు ప్రవర్తిస్తున్నారని, ప్రజలకు సంక్షేమం అందకుండా కుట్రలు చేస్తున్నారని సజ్జల మండిపడ్డారు. వలంటీర్ వ్యవస్థ వల్ల రెండ్రోజుల్లో ఫించన్ల పంపిణీ పూర్తయ్యేది. కానీ, ఇప్పుడది ఆలస్యం అయ్యింది. దీంతో పెన్షనర్షలోనూ ఆందోళన వ్యక్తం అయ్యింది. దురదృష్ట వశాత్తూ.. ఎండలకు తాళలేక కొందరు చనిపోయారు. అధికారులపైనా చంద్రబాబు అండ్ కో ఫిర్యాదు చేశారు. చంద్రబాబు రాక్షస మనస్తతత్వం ఏ నాయకుడిలో కనిపించలేదు. చంద్రబాబు వదిన పురందేశ్వరి జాతీయ పార్టీలో ఉన్నా.. ఎజెండా మాత్రం చంద్రబాబు కోసం పని చేయడమే. అహంకారంతో ఈ మధ్య ఆమె అధికారులపైనే ఫిర్యాదు చేశారు. చంద్రబాబే సీఎం అనుకుని ఆమె లేఖ రాశారా?. ఈసీ తాను చెప్పినట్లు వింటుందని లేఖ రాశారా? తెలియదు. తన మరిదిని సీఎం చేయాలన్నదే ఆమె తాపత్రయంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు చేష్టలతో ఏపీ ప్రజలు ఉలిక్కిపడ్డారు. 2014-19 పాలన ఎక్కడ పునరావృతం అవుతుందో అని ఆలోచన చేశారు. రావణుడిలా చంద్రబాబు మారు వేషంలో ఓటర్ల దగ్గరకు వస్తున్నారు. బాబు సాధువు రూపంలో వచ్చి నమ్మించే యత్నం చేశారు. ఏపీ ఓటర్లు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతీ వ్యవస్థ పారదర్శకంగా పని చేస్తోంది. కోవిడ్ సమయంలోనూ సీఎం జగన్ ఒక్క పథకం కూడా ఆపకుండా అందించారు. సచివాలయ ఉద్యోగులు లక్షా పాతిక వేల మంది ఉన్నారని చంద్రబాబే స్వయంగా ఒప్పుకున్నారని అన్నారు.

# బిఆర్‌ఎస్‌ను తొక్కినట్లే..బిజెపిని తొక్కుతాం

**మొదటిపేజీ తరువాయి..**

జైల్లో పెడతాం. ఆయనకు చెర్లపల్లి జైలులో చిప్పకూడు తినిపించడం ఖాయం. నువ్వు పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టివ్వలేదు. నేను మాత్రం నీకు తప్పకుండా చెర్లపల్లి జైలులో డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తా. ఆయన కాలు విరిగింది. కూతురు జైలుకెళ్లారని జాలి చూపించాం అన్నారు. బిడ్డ, కొడుకు, అల్లుడు, ఆయన అందరూ కలిసి ఉండేలా ఇల్లు కట్టిస్తానని అన్నారు. ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోనని కేసీఆర్‌కు రేవంత్ వార్నింగ్ ఇచ్చారు. కరీంనగర్ సభలో కేసీఆర్ మాట్లాడిన మాటలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి భాష ఇలాగే ఉంటుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కార్యకర్తలు తలచుకుంటే కేసీఆర్ బయట తిరగలేరని తీవ్రంగా హెచ్చరించారు. కేసీఆర్‌కి కష్టం వచ్చిందని మానవత్వంతో మౌనంగా ఉన్నామన్నారు. ఢిల్లీ నుంచి రాష్ట్రానికి నిధులు కావాలంటే రాష్ట్రంలో 14 మంది ఎంపీలను గెలిపించాలి.' అని రేవంత్ పేర్కొన్నారు. తమ పాలన నచ్చితే పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాల్లో గెలిపించాలని కోరారు. తమ పాలన నచ్చకపోతే ఆలోచించాలని చెప్పారు. రాహుల్ గాంధీని దేశానికి ప్రధానమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. గంట గంటకు డ్రెస్ మార్చి, చెప్పిన అబద్ధం చెప్పకుండా ఉండే మోదీ ప్రధాని కావాలా అని ప్రశ్నించారు. రానున్నవి ఎన్నికలు కావు పోరాటమని చెప్పారు. మోదీ కుటుంబానికి, గాంధీ కుటుంబానికి జరుగుతున్న పోరాటం ఇదని అన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ, ఎలక్షన్ కమిషన్ మోదీ కుటుంబమని చెప్పారు. ప్రాణ త్యాగం చేసిన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పదవి త్యాగం చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తమ కుటుంబమని చెప్పారు. రాహుల్ గాంధీతో తెలంగాణ కలిసి నడుస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో భారాసను తుక్కుతుక్కు గా ఎలా ఓడించామో.. కేంద్రంలో భాజపానూ అలాగే ఓడించాలన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని కోరారు. గుజరాత్ మోడల్‌పై 'వైబ్రెంట్ తెలంగాణ' ఆధిపత్యం చూపిస్తోంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదేళ్లలో మోదీ 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉండగా.. కేవలం 7 లక్షల ఉద్యోగాలు ఇచ్చారు. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా దిల్లీలో రైతులు 17 నెలలు పోరాడారు. ఈ క్రమంలో 750 మంది చనిపోయారు. బాధిత కుటుంబాలను మోదీ పరామర్శించలేదు. జాతీయ ఎన్నికల మ్యానిఫెస్టోను తెలంగాణ నుంచి రాహుల్ గాంధీ విడుదల చేయడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ అన్నారు. తుక్కుగూడ నుంచి జాతికి 5 గ్యారంటీలను అంకితం చేశారన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ జండా ఎగురబోతుందన్నారు.

# పదేళ్ళ మోడీ పాలనలో పేదలు మరింత పేదలు

**మొదటిపేజీ తరువాయి..**

ఆర్థిక వ్యవస్థలో కూడా సర్వే చేసి.. భారత్‌లోని ధనం ఎవరి దగ్గర ఉందో బయటపెడతామని అన్నారు. ప్రజల హక్కులను ప్రజలకు తప్పకుండా అందించి తీరుతామని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు. తెలంగాణతో తనకున్నది రాజకీయ సంబంధం కాదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కుటుంబ సంబంధం అన్నారు. తెలంగాణ ప్రజలు విద్వేషాల బజార్లో ప్రేమ దుకాణాలను తెరిచారు. జీవితాంతం మీకు అందుబాటులో ఉంటానని మాట ఇస్తున్నా. రాష్ట్రం నుంచి చిన్న పిల్లోడు నన్ను పిలిచినా ఇక్కడికి వస్తాను. తెలంగాణ కొత్త రాష్ట్రం. కాంగ్రెస్ పాలనలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం. మేడ్ ఇన్ చైనా కంటే.. మేడ్ ఇన్ తెలంగాణ అనే వ్యవస్థగా మారాలి' అని రాహుల్ అన్నారు. తెలంగాణలో ఇచ్చిన హామీలను అమలు చేసినట్లుగానే.. జాతీయస్థాయిలోనూ కచ్చితంగా అమలుచేసి తీరుతామని రాహుల్ గాంధీ అన్నారు. కొన్ని నెలల క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయంలో తుక్కుగూడలోనే గ్యారంటీ కార్డు విడుదల చేశాను. రూ.500 సిలిండర్, గృహజ్యోతి, మహిళలకు ఉచిత బస్సు, గృహలక్ష్మి, గ్యారంటీలు ఇచ్చాం. వాటిని అమలు చేస్తున్నాం. ఈ సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు. ఇప్పటికే 25 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేశాం. మరో 50 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వబోతున్నాం. ప్రజల హృదయాల నుంచి పుట్టిందే మా గ్యారంటీల పత్రం. జాతీయ మేనిఫెస్టోలో 5 గ్యారంటీలు ఉన్నాయి. విద్యావంతులైన యువకులకు సంవత్సరం శిక్షణతోపాటు నెలకు రూ.8,500 ఇస్తాం. మహిళా న్యాయం ద్వారా మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తాం. వాటిని నేరుగా బ్యాంకులోనే జమ చేస్తాం. ఇది ఓ విప్లవాత్మక పథకం. ఇకపై దేశంలో ఏ కుటుంబానికి ఏటా రూ.లక్ష ఆదాయం కంటే తక్కువ ఉండదని అన్నారు. మోదీ ప్రభుత్వం ధనవంతులకే రూ.16 లక్షల కోట్లు రుణమాఫీ చేసింది. రైతుకు ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదు. స్వామినాథన్ సిఫార్సులను అనుసరించి పంటలకు మద్దతు ధర ఇస్తాం. జాతీయస్థాయిలో కనీస వేతనం రూ.400కి పెంచుతాం. ఉపాధి హామీ కూలీలకు వేతనం పెంచుతాం. దేశంలో 50శాతం జనాభా బీసీలుండగా... 8శాతం ఎస్టీలు, 15శాతం మంది మైనార్టీలు ఉన్నారు. మొత్తంగా 90శాతం పేదలే ఉన్నారు. దేశంలో ఏ సంస్థలో చూసినా ఈ 90శాతం మంది కనిపించరు. దేశంలోని 90 మంది ఐఏఎస్ అధికారులు ఉంటే ముగ్గురే బీసీలు. జనాభాలో ఓబీసీలు 50శాతం.. ఐఏఎస్‌ల్లో ఓబీసీల వాటా 3 శాతం మాత్రమే అని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ అన్నివర్గాలకు న్యాయం చేస్తుందని, ఇదే పార్టీ అభిమతమని చెప్పారు. మోదీ వద్ద ధనం, సీబీఐ, ఈడీ ఉంటే.. కాంగ్రెస్ వద్ద ప్రేమ, స్వచ్ఛత ఉన్నాయన్నారు. గత సీఎం కెసిఆర్ ఎలా పనిచేశారో మీ అందరికీ తెలుసు. వేల ఫోన్లు ట్యాప్ చేయించారు. రెవెన్యూ, ఇంటెలిజెన్స్ వ్యవస్థలను దుర్వినియోగం చేశారు. ట్యాపింగ్ ఆధారాలు దొరక్కుండా నదుల్లో పడేశారు. బెదిరించి, భయపెట్టి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇక్కడ మాజీ సీఎం చేసిందే.. కేంద్రంలో మోదీ చేస్తున్నారు. మోదీ వచ్చే ముందు ఈడీ వస్తుంది. దేశంలోనే భాజపా అతిపెద్ద వాషింగ్ మెషీన్‌గా మారింది. దేశంలోని అవినీతిపరులంతా మోదీ ముందే నిల్చొన్నారు. ఎన్నికల సంఘంలోనూ మోదీ మనుషులున్నారు. ఎలక్టోరల్ బాండ్ల జాబితా చూస్తే ఏం జరిగిందో మీకే అర్థమవుతోందని అన్నారు. ఈ సభకు భారీగా జనం హాజరయ్యారు. తుక్కుగూడ వేదికగా కాంగ్రెస్ జనజాతర సభ నిర్వహించింది. కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి, ఉత్తమ్, శ్రీధర్ బాబు, సీతక్క, పొన్నం, సీనియర్ నేతలు వి హెచ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చేసిన ద్రోహానికి బొంద పెట్టాల్సిందే

**మొదటిపేజీ తరువాయి..**

ఆరోపించారు. ఇది ముమ్మాటికీ కెసిఆర్ తెచ్చిన కరువు అన్నారు. కేసీఆర్ హయాంలో మిషన్ భగీరథ పేరుతో రూ. వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. చేనేత కార్మికులకు తీవ్ర ద్రోహం చేసిందే కేసీఆర్ అని, మంత్రి పొన్నం ఆరోపించారు. రాష్ట్రంలో సంక్షోభ పరిస్థితులను సృష్టించిందే భారాస ప్రభుత్వమని అన్నారు. సిరిసిల్ల జిల్లా చేనేత కార్మికులను ఇంటికి భోజనానికి పిలిపించి చెప్పిన ఒక్క మాటైనా అమలు చేయలేదని విమర్శించారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ డిజైన్ మార్చిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. వరద కాల్వలు ఎండిపోవడానికి అప్పటి భారాస ప్రభుత్వమే కారణమని, నిపుణుల అభిప్రాయం మేరకే ప్రాజెక్టులపై ముందుకెళ్తామని అన్నారు. కృష్ణా జలాలను ఏపీ సీఎం జగన్ తీసుకుపోతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. ఆయన పాలనలోనే కృష్ణా జలాలను అక్రమంగా ఏపీకి తరలించారని ఆరోపించారు. రూ.90 వేల కోట్లు ఖర్చుపెట్టి ప్రాజెక్టు కట్టలేకపోయావు. కేసీఆర్ చేసిన దోపిడీకి వేరే దేశాల్లో ఉరిశిక్ష వేస్తారు. ఉన్న నీటిని రైతులకు ఏవిధంగా ఉపయోగించాలో వారం వారం సమీక్షిస్తున్నాం. వారి ఇబ్బందులను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. 26 మంది భారాస ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కేసీఆర్ పొగరు వల్లే భారాసకు అతి తక్కువ సీట్లు వచ్చాయని విమర్శించారు. ఆయన మాటలను ప్రజలు ఇంకా నమ్మే పరిస్థితి లేదన్నారు.

# తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం

**మొదటిపేజీ తరువాయి..**

కోడ్ ఉందని అంటున్నారు. చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ ఎన్నికల కమిషన్ కు లేఖ రాయాలి. మేము కూడా ఉత్తరం రాస్తాం. కరువు వస్తే మమ్మల్ని తిడుతారా.? అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఏడాది 14 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు. కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. మేడిగడ్డ నుంచి 200 క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయి. మేడిగడ్డలో పిల్లర్లు కుంగితే రిపేర్ చేయకుండా కేసీఆర్ ను బద్నాం చేస్తున్నారు.' అంటూ కేటీఆర్ మండిపడ్డారు. 'అప్పుడు వర్షాలు పడి పంటలు మునిగిపోయాయని మంత్రి శ్రీధర్ బాబు గగ్గోలు పెట్టారు. ఇప్పుడు వర్షాలు పడలేదని అంటున్నారు. ఎన్నికల ముందు రైతుబంధు కోసం రూ.7 వేల కోట్లు సిద్ధంగా పెట్టాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆ డబ్బులు ఇవ్వొద్దని కాంగ్రెస్ ఆపింది. ఇప్పుడు ఆ డబ్బులు ఏమయ్యాయో చెప్పాలి. తెలంగాణకు నీళ్లు రావాలంటే ఎత్తిపోతలే మార్గం. కాళేశ్వరం ప్రాజెక్టులో అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి బ్యారేజీలు నిర్మించాం. భారీ మోటార్లు పెట్టి గోదావరి నీళ్లు ఎత్తిపోశాం. ఇవాళ కూడా గోదావరిలో 2 వేల క్యూసెక్కుల నీళ్లు పోతున్నాయి. 300 పిల్లర్లు ఉన్న బ్యారేజీలో 2 పిల్లర్లు కుంగితే ప్రాజెక్ట్ మొత్తం కొట్టుకుపోయిందని దుష్ప్రచారం చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. 'డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ ఇస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికీ ఒక్క మాట ఎందుకు మాట్లాడటం లేదు. ఎన్నికల్లో ఓడిపోయామని రైతుల తరఫున కొట్లాడకుండా ఆగుతామా?. వారికి అండగా నిలబడేందుకు ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలి. రైతు భరోసా, రూ.4 వేల పెన్షన్, రూ.2 లక్షల రుణమాఫీ వచ్చిన వాళ్లు కాంగ్రెస్ కు ఓటెయ్యండి. రాని వాళ్లు మాకు ఓటెయ్యండి. హామీలను నెరవేర్చకుంటే ప్రజలు మమ్మల్ని తిరస్కరిస్తారన్న భయం కాంగ్రెస్ పార్టీలో మొదలైంది. రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి కొరత ఉంది. మిషన్ భగీరథ నిర్వహణ కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదు. హామీలపై సర్కారును నిలదీద్దాం. 420 కాంగ్రెస్ హామీలను ప్రతి ఒక్కరికీ గుర్తు చేయాల్సిన అవసరం ఉంది. 30 వేల ఉద్యోగాలు ఇచ్చా అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి.. మీ ప్రభుత్వం వచ్చాక ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చిందో చెప్పాలి. ఈ రోజు రాష్ట్రంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదు. నేతన్నల కోసం టీఆర్ఎస్ పార్టీ దీక్షలు చేస్తోంది. ప్రభుత్వం నేతన్నలను ఆదుకునే వరకు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# పార్లమెంట్ పరిధిలోకి ఇడి, సిబిఐ

- **దర్యాప్తులో నిష్పక్షపాతికకు ప్రాధాన్యం**
- **సిపిఐ మేనిఫెస్టో విడుదల చేసిన రాజా**

న్యూఢిల్లీ,ఏప్రిల్6(((అక్షరం న్యూస్) లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను సీపీఐ విడుదల చేసింది. పార్టీ ప్రధాన కార్యదర్శి డి.రాజా శనివారంనాడిక్కడ ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను పార్లమెంటు పరిధిలోకి తెస్తామని హామీ ఇచ్చింది. తద్వారా వారి దర్యాప్తులో నిష్పాక్షికతకు అవకాశం కల్పించడం, అనవసర జోక్యాన్ని నివారించడం జరుగుతుందని తెలిపింది. ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం, సెక్యులరిజం, ఫెడరలిజం సిద్ధాంతాలను ప్రమోట్ చేసేందుకు సీపీఐ పోరాటం సాగిస్తుందని డి.రాజా తెలిపారు. పెరుగుతున్న అసమానత్వాన్ని తొలగిం చేందుకు అవసరమైన చర్యలను సీపీఐ తీసుకుంటుంది. సంపద పన్ను, వారసత్వ పన్ను వంటి పన్ను వనరుల బేస్‌ను విస్తరిస్తాం. ఆర్థిక వ్యవస్థ మరింత ఈక్వల్‌గా, న్యాయబద్ధంగా ఉండేందుకు కార్పొరేట్ టాక్స్ పెంచుతాం' అని ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఐ వాగ్దానం చేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని, రిజర్వేషన్ల పరిమితిపై రాజకీయంగా, చట్టబద్ధంగా పార్టీ పోరాడుతుందని సీపీఐ వాగ్దానం చేసింది. డీలిమిటేషన్, జనగణన వంటి క్లాజ్‌లను తొలగించి తక్షణం మహిళా రిజర్వేషన్ల అమలుకు పోరాడతామని తెలిపింది. జాతీయ జనగణన పక్రియను నిలిపివేసి, సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల కోసం తగిన విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటామని, కులగణన చేపడతామని వాగ్దానం చేసింది.

## వెబ్ సిరీస్‌లోకి సంజయ్ లీలా భన్సాలి




ఏప్రిల్ 6 ((అక్షరం న్యూస్)

బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. దేవదాస్, గంగూబాయి కతియావాడి, బాజీరావ్ మస్తానీ, రామ్ లీలా వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. పీరియాడిక్ డ్రామా, యాక్షన్ ఎంటర్‌టైనర్, ప్రేమకథలు ఇలా జానర్ ఏదైనా కానీ తనదైన చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తుంటాడు. అయితే భన్సాలీ మొదటిసారిగా నిర్మాతగా మారి ఒక వెబ్ సిరీస్ తెరకెక్కిస్తున్నారు. ఈ సిరీస్‌తోనే డిజిటల్ ప్లాట్ ఫామ్‌లోకి అడుగు పెడుతున్నారు భన్సాలీ. ఇక ఈ వెబ్ సిరీస్ పేరు హీరామండి: ది డైమండ్ బజార్ ఈ చిత్రానికి భన్సాలీతో పాటు విభు పూరి, మితాక్షర కుమార్ సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా. ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ వెబ్ సిరీస్‌కు సంబంధించి స్ట్రీమింగ్ తేదీని నిర్వహాకులు అనౌన్స్ చేశారు. ఈ సిరీస్‌ను 2024 మే 01 నుంచి ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ కానుంది. ఈ సిరీస్ కథ విషయానికి వస్తే.. ఇండిపెండెన్స్‌కు ముందు పాకిస్తాన్ లాహోర్‌లో ఉన్న వేశ్యల జీవితాల ఆధారంగా ఈ సిరీస్ రానున్నట్లు తెలుస్తుంది.

## ఒకేసారి స్టార్ హీరోల పోటీ

**జూన్‌లో విడుదల కానున్న ముగ్గురి చిత్రాలు**



ఏప్రిల్ 6((అక్షరం న్యూస్)

బాక్సాఫీస్ వద్ద స్టార్ హీరోలు ఒకే నెలలో పోటీ పడితే ఎలా ఉంటుంది. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం పండగే అని చెప్పొచ్చు. అలాంటి విజువల్ ఫీస్ట్ త్వరలోనే ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. త్వరలోనే ముగ్గురు స్టార్ హీరోలు ఒకేసారి బరిలో దిగబోతున్నారని తాజా అప్‌డేట్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. విక్రమ్, ధనుష్, కమల్ హాసన్. ఈ ముగ్గురూ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న వారే కావడం విశేషం. కాగా వీటిలో ఒకటి లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఇండియన్ 2 కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని జూన్ 13 లేదా 14న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఓ వార్త ఇప్పటికే ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. మరోవైపు విక్రమ్ నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవిక మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని కూడా జూన్‌లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న రాయన్ డీ50వ గా వస్తున్న ఈ చిత్రం నుంచి ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తున్న లుక్‌తోపాటు మరో లుక్ విడుదల చేయగా.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాడు. ఈ మూవీని జూన్ 7న విడుదలకు సన్నాహాలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు చాలా ఆసక్తికరంగా మారనుందడంలో ఎలాంటి సందేహం లేదు.

## గీతాంజలి మళ్లీ వచ్చింది..11న విడుదల




ఏప్రిల్ 6 ((అక్షరం న్యూస్)

2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి'. భయపెడుతూనే ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు కొనసాగింపుగా ప్రస్తుతం 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే చిత్రం రానున్న విషయం తెలిసిందే. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవీవీ సినిమా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. టైటిల్ పాత్రను అంజలి పోషిస్తుండగా.. శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, అలీ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11 రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ షురు చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 2 గంటల 20 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తుంది. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ మొదలవుతుందని టీజర్, ట్రైలర్‌లు చూస్తే అర్థమవుతుంది.

# త్వరత్వరగా చిత్రాల పూర్తి






### కొత్త సినిమాలకు హీరోల సంతకాలు

ఏప్రిల్ 6((అక్షరం న్యూస్)

కొత్త సినిమా ప్రయాణం మొదలు పెట్టేందుకు పలువురు కథానాయకులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఎప్పట్నుంచో చేస్తున్న సినిమాల్ని దాదాపు ముగింపు దశకు చేర్చేశారు. వీళ్లంతా ఇక నుంచి పూర్తయిన ఆయా సినిమాల ప్రచార హంగామాతోనూ... మరోవైపు కొత్త సినిమాల ప్రయాణంతోనూ బిజీగా గడపనున్నారు. కథానాయకులు ఏకకాలంలో రెండు మూడు సినిమాలకి పచ్చజెండా ఊపుతున్నారు. ఒక సినిమా పూర్తవ్వగానే మరో సినిమా కోసం రంగంలోకి దిగుతున్నారు. ప్రభాస్, పవన్‌కల్యాణ్ తదితర కథానాయకులైతే ఏకకాలంలో రెండు మూడు సినిమాల్ని సెట్స్‌పైకి తీసుకెళుతున్నారు. పాన్ ఇండియా సినిమా ట్రెండ్ మొదలయ్యాక ఒకొక్క సినిమా కోసం కథానాయకులు సుదీర్ఘంగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇదివరకు ఏడాదికి ఒకట్రెండు సినిమాలతో సందడి చేసిన కథానాయకులు... ఇప్పుడు ఒక్కో సినిమా కోసం రెండు మూడేళ్లు కేటాయించాల్సి వస్తోంది. విడుదల తేదీలు పదే పదే మారిపోతుంటాయి. చిత్రీకరణల్లోనూ, నిర్మాణానంతర పనుల్లోనూ జరుగుతున్న జాప్యమే అందుకు కారణం. అభిమానులేమో తమ కథానాయకుడి సినిమా విడుదల ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తుంటారు.

సామాజిక మాధ్యమాల ద్వారా కథానాయకుల్ని, దర్శకనిర్మాతల్ని తొందర పెడుతుంటారు. అయితే ఈమధ్య చిత్రసీమలో పరిణామాల్ని గమనిస్తే... పాన్ ఇండియా సినిమాల్లోనూ వేగం కనిపిస్తోంది. వడివడిగా ముగింపు దశకు చేరుకుంటున్నాయి. ప్రభాస్ 'కల్కి 2898 ఎ.డి', రామ్‌చరణ్ 'గేమ్ ఛేంజర్', ఎన్టీఆర్ 'దేవర', అల్లు అర్జున్ 'పుష్ప 2', రామ్ 'డబుల్ ఇస్మార్ట్'... ఇలా చాలా సినిమాల ప్రయాణం చివరి దశకు చేరుకుంది. ఇవి ఎప్పట్నుంచో చిత్రీకరణ దశలో ఉన్నాయి. ఈ సినిమాలన్నీ పూర్తయితే, ఈ కథానాయకులంతా కూడా మరో దఫా కొత్త సినిమాలకి సంబంధించిన కొత్త కబుర్లతో అభిమానుల్లో జోష్ పెంచనున్నారు. 'కల్కి 2898 ఎ.డి'ని దాదాపుగా పూర్తి చేసిన ప్రభాస్, త్వరలోనే 'ది రాజాసాబ్', 'సలార్ 2' సినిమాలపై దృష్టి పెట్టనున్నారు. పవన్‌కల్యాణ్ 'ఓజీ' సెప్టెంబరు 27న విడుదల ఖాయమని ఇటీవలే నిర్మాత ప్రకటించారు. మరోవైపు పవన్‌కల్యాణ్ చేతిలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం ఉంది. చాలా రోజులుగా ఒకే సినిమాతో సెట్స్‌పై ఉన్న రామ్‌చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్‌ల కోసం కొత్త కథలు, పాత్రలు ఎదురు చూస్తున్నాయి. రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' తర్వాత బుచ్చిబాబు సానా దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఇటీవలే సినిమాని లాంఛనంగా ప్రారంభించారు.

వచ్చే నెల నుంచే ఆ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది. వచ్చే ఏడాది వేసవికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో సినిమాని పట్టాలెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ 'దేవర' ఈ నెలలోనే టాకీ భాగం చిత్రీకరణని పూర్తి చేసుకోనుంది. మరోవైపు ఆయన ఈ నెల నుంచే బాలీవుడ్ చిత్రం 'వార్ 2' కోసం రంగంలోకి దిగుతున్నారు. అల్లు అర్జున్ 'పుష్ప 2' చిత్రీకరణని మే నెలాఖరులోపు పూర్తి చేయనున్నట్టు తెలుస్తోంది. ఆగస్టు 15 అంటూ మరోసారి విడుదల తేదీని ఖరారు చేస్తూ పోస్టర్‌ని విడుదల చేసింది. 'పుష్ప2' ముగింపు దశకు చేరుకోవడంతో, ఆయన తదుపరి చేయనున్న సినిమా గురించి చర్చ ఊపందుకుంది. బన్నీ తదుపరి చిత్రం దాదాపు అట్లీ దర్శకత్వంలోనే రూపొందనుంది. ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. ఆ తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో సినిమా కూడా చేయనున్నారు. మరో అగ్ర కథానాయకుడు మహేశ్‌బాబు ఇప్పటికే రాజమౌళి దర్శకత్వంలో రూపొందనున్న కొత్త సినిమా కోసం రంగంలోకి దిగారు. ఈ నెలలోనే ఆ సినిమాకి సంబంధించిన కొత్త సంగతులు వినిపించే అవకాశాలున్నాయి. ఇందులో ఓ కొత్త లుక్‌లో మహేశ్ కనిపించనున్నారని, అందుకోసం సన్నద్ధం అవుతున్నట్టు తెలుస్తోంది. రామ్, నాగచైతన్య తదితర యువ కథానాయకులు కూడా సెట్స్‌పై ఉన్న సినిమాల్ని పూర్తి చేసి కొత్త సినిమాలతో రంగంలోకి దిగేందుకు ప్రయత్నిస్తున్నారు. నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న 'తండేల్' చిత్రీకరణ సింహభాగం పూర్తి చేసుకుంది. ఆయన కార్తీక్ దండు దర్శకత్వంలో తదుపరి సినిమాని చేసే ప్రయత్నాల్లో ఉన్నారు. రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'డబుల్ ఇస్మార్ట్' దాదాపు పూర్తయింది. కొంత టాకీ, కొన్ని పాటలు మాత్రమే చిత్రీకరించాల్సి ఉంది. నాని కథానాయకుడిగా నటిస్తున్న 'సరిపోదా శనివారం' కూడా ఆగస్టు 29న విడుదల ఖరారైంది. ఇప్పటికే ఆయన 'దసరా' కలయికలో సినిమాని ప్రకటించారు. 'ఫ్యామిలీస్టార్'తో శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన విజయ్ దేవరకొండ... వెంటనే గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సినిమా కోసం రంగంలోకి దిగనున్నారు. స్పై థ్రిల్లర్ కథతో భారీ హంగులతో రూపొందనున్న సినిమా ఇది. ఈ వేసవి తర్వాత పలువురు అగ్ర తారల సినిమాల విడుదలతోపాటు, వాళ్ల కొత్త సినిమాల చిత్రీకరణలతో చిత్రసీమలో కోలాహలం కనిపించనుంది.

## పాండ్యాను ట్రోల్ చేయడం సరికాదు

**ఢిల్లీ జట్టు క్రికెట్ డైరెక్టర్ సౌరభ్ గంగూలీ**



న్యూఢిల్లీ,ఏప్రిల్6(((అక్షరం న్యూస్)

ఐపీఎల్ 17 సీజన్‌లో భాగంగా ఆదివారం ముంబయితో ఢిల్లీ తలపడనుంది. ప్రస్తుతం ఇరుజట్ల పరిస్థితి ఏమీ బాగోలేదు. ఢిల్లీ నాలుగు మ్యాచ్‌లు ఆడి ఒకే మ్యాచ్‌లో విజయం సాధించగా.. ముంబయి ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓటమిపాలై పాయింట్ల ఖాతా తెరవలేదు. దీంతో ఈ ఇరుజట్లు తలపడే మ్యాచ్ రసవత్తరంగా సాగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ మ్యాచ్‌కు ముందు ముంబయి కెప్టెన్సీ మార్పు అంశంపై టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్, ఢిల్లీ జట్టు క్రికెట్ డైరెక్టర్ సౌరభ్ గంగూలీ మాట్లాడాడు. కెప్టెన్సీ విషయంలో అభిమానులు హార్దిక్ పాండ్యను ట్రోల్ చేయొద్దని, అలా చేయడం సరికాదని దాదా సూచించాడు.అభిమానులు హార్దిక్ పాండ్యను ట్రోల్ చేయొద్దు. ఇది కరెక్ట్ కాదు. ఫ్రాంచైజీ అతడిని కెప్టెన్‌గా నియమించింది. కెప్టెన్‌గా నియమించడం అనేది క్రీడల్లో సాధారణ విషయం. టీమ్ ఇండియాకైనా, ఫ్రాంచైజీ టీమ్‌కైనా ఒకరిని కెప్టెన్‌గా నియమిస్తారు. అయితే, హార్దిక్‌కు ముంబయి పగ్గాలు అప్పగించడమనేది అతడు చేసిన తప్పు కాదు. అది ఫ్రాంచైజీ యజమాని తీసుకున్న నిర్ణయం. ఇక, రోహిత్ శర్మ విషయానికొస్తే.. అతడు అద్భుతమైన ఆటగాడు. టీమ్‌ఇండియా, ఐపీఎల్‌లో ముంబయి తరఫున ఆటగాడిగా, కెప్టెన్‌గా అదరగొట్టాడు' అని గంగూలీ వివరించాడు. ఈ సీజన్ ఆరంభానికి ముందు ముంబయి కెప్టెన్‌గా రోహిత్ శర్మ స్థానంలో హార్దిక్ పాండ్యను నియమించిన సంగతి తెలిసిందే. ఇది ముంబయి.. ముఖ్యంగా రోహిత్ అభిమానులకు రుచించలేదు. పాండ్యను కెప్టెన్‌గా నియమించినప్పటినుంచి అతడిని ట్రోల్ చేస్తున్నారు. మైదానంలోనూ 'రోహిత్.. రోహిత్' అంటూ నినాదాలు చేస్తూ హార్దిక్‌ను హేళన చేస్తున్నారు. అయితే, వీటిని అతడు పెద్దగా పట్టించుకోవడం లేదు.

## కింగ్ కోహ్లీ అజేయ సెంచరీ

**184 పరుగుల లక్ష్యాన్ని విధించిన బెంగళూరు**



జైపూర్,ఏప్రిల్6(((అక్షరం న్యూస్)

కింగ్ విరాట్ కోహ్లీ అజేయ సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ పరుగుల వరద పారించాడు. దీంతో రాజస్థాన్ రాయల్స్ ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు 184 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. విరాట్ కోహ్లీ(113)కి తోడు ఫాప్ డుప్లిసెస్(44) కూడా రాణించాడు. దీంతో ఓపెనర్లిద్దరూ కలిసి ఆర్సీబీకి అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. అయితే మిడిలార్డర్ విఫలం కావడంతో రావాల్సిన దాని కన్నా తక్కువే పరుగులే వచ్చాయి. కీలక వికెట్లతో రాజస్థాన్ స్పిన్నర్ చాహల్(2/34) సత్తా చాటాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు ఓపెనర్లు విరాట్ కోహ్లీ, ఫాప్ డుప్లిసెస్ అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 125 పరుగుల సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆరంభంలో జాగ్రత్తగా ఆడిన వీరిద్దరు క్రీజులో కుదురుకున్నాక ధాటిగా బ్యాటింగ్ చేశారు. పవర్ ప్లే ముగిసే సమయానికి ఆర్సీబీ 53/0 పరుగులు చేసింది. బౌల్ట్ వేసిన 9వ ఓవర్‌లో డుప్లిసెస్ 2 సిక్సులు బాదడానికి తోడు మూడు సింగిల్స్ రావడంతో 15 పరుగులొచ్చాయి. 10 ఓవర్లు ముగిసే సమయానికి ఆర్సీబీ స్కోర్ 88/0గా ఉంది. రియాన్ పరాగ్ వేసిన 11వ ఓవర్‌లో సిక్సు కొట్టి కోహ్లీ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. కోహ్లీ 39 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడు. ఈ సీజన్‌లో కోహ్లీకి ఇది మూడో 50? స్కోర్. ఈ క్రమంలో జట్టు స్కోర్ కూడా 100 పరుగులు దాటింది. ఈ భాగస్వామ్యాన్ని 13వ ఓవర్‌లో లెగ్ స్పిన్నర్ యజుర్వేంద్ర చాహల్ విడదీశాడు. 2 ఫోర్లు, 2 సిక్సులతో 33 బంతుల్లో 44 పరుగులు చేసిన డుప్లిసెస్ బట్లర్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు. దీంతో 125 పరుగుల వద్ద ఆర్సీబీ తొలి వికెట్ కోల్పోయింది. బర్గర్ వేసిన ఆ తర్వాతి ఓవర్లోనే ఒకే ఒక్క పరుగు చేసి ఔటైన ÷-లగెన్ మ్యాక్స్‌వెల్ మరోసారి నిరాశపరిచాడు. దీంతో 128 పరుగులకు ఆర్సీబీ 2 వికెట్లు కోల్పోయింది. అనంతరం అరంగేట్ర బ్యాటర్ సౌరవ్ చౌహాన్‌తో కలిసి కోహ్లీ ఆర్సీబీ స్కోర్‌ను 150 పరుగులు దాటించాడు. మరోసారి చెలరేగిన చాహల్ 18వ ఓవర్‌లో సౌరవ్ చౌహాన్(9)ను సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ చేర్చాడు. అనంతరం బర్గర్ వేసిన 19వ ఓవర్ నాలుగో బంతికి సింగిల్ తీసిన విరాట్ కోహ్లీ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 9 ఫోర్లు, 4 సిక్సులతో 67 బంతుల్లో సెంచరీ చేశాడు. ఈ ఏడాది ఐపీఎల్‌లో ఇదే తొలి సెంచరీ. ఐపీఎల్ కెరీర్‌లో కోహ్లీకి ఇది 8వ సెంచరీ. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సెంచరీలు చేసిన రికార్డు ఇప్పటికే కోహ్లీ పేరు మీద ఉన్న సంగతి తెలిసిందే. మొత్తంగా టీ20 కెరీర్‌లో కోహ్లీకి ఇది 9వ సెంచరీ. ఆవేష్ ఖాన్ వేసిన చివరి ఓవర్లో విరాట్ కోహ్లీ 3 ఫోర్లు బాదడానికి తోడు రెండు సింగిల్స్ కూడా రావడంతో 14 పరుగులువచ్చాయి. మొత్తంగా నిర్ణీత 20 ఓవర్లలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు 3 వికెట్ల నష్టానికి 183 పరుగులు చేసింది. చివరి 5 ఓవర్లలో 54 పరుగులొచ్చాయి. 12 ఫోర్లు, 4 సిక్సులతో 72 బంతుల్లో 113 పరుగులు చేసిన కోహ్లీ, 5 పరుగులు చేసిన గ్రీన్ నాటౌట్‌గా నిలిచారు. జైపూర్ బౌలర్లలో చాహల్ 2, బర్గర్ ఒక వికెట్ తీశారు.



## వరుసగా రెండు విజయాలు

ఐపిఎల్‌లో గతం కన్నా మెరుగ్గా హైదరాబాద్

హైదరాబాద్,ఏప్రిల్6(((అక్షరం న్యూస్)

ఐపీఎల్ 2024 అభిమానులను అలరిస్తోంది. బ్యాటర్ల బౌండరీల వరద, బౌలర్ల వికెట్ల వేట, ఫీల్డర్ల విన్యాసాలు అభిమానులకు ఫుల్ మజా పంచుతున్నాయి. ఈ క్రమంలోనే శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో చెన్నైసూపర్ కింగ్స్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఘనవిజయం సాధించింది. వరుసగా రెండు మ్యాచ్‌ల విజయంతో హైదరాబాద్ దూసుకుపోతోంది. వన్ సైడేడ్‌గా సాగిన ఈ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో చెన్నైని సన్‌రైజర్స్ చిత్తు చేసింది. మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై 5 వికెట్ల నష్టానికి 165 పరుగులు చేసింది. ముఖ్యంగా డెత్ ఓవర్లలో హైదరాబాద్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారు. నటరాజన్, భువనేశ్వర్ కుమార్, కమిన్స్, జయదేవ్ ఉనద్కత్ సీఎస్కే బ్యాటర్లను కట్టడి చేశారు. దీంతో చివరి 5 ఓవర్లలో చెన్నై 38 పరుగులే చేసింది. అనంతరం 166 పరుగుల లక్ష్య చేధనలో సన్‌రైజర్స్ బ్యాటర్లు చెలరేగారు. ఆరంభం నుంచే ధాటిగా బ్యాటింగ్ చేశారు. అభిషేక్ శర్మ(ంశిరతిబరౌ÷ఖ ఞారజీసపజీ) సునామీ ఇన్నింగ్స్‌తో చేధించాల్సిన లక్ష్యంలో సన్‌రైజర్స్ పవర్ ప్లేలోనే దాదాపు సగం పరుగులు చేసింది. అనంతరం ట్రావిస్ హెడ్, మార్క్రమ్ కూడా చెలరేగడంతో మరో 2 ఓవర్లు మిగిలి ఉండగానే హైదరాబాద్ లక్ష్యాన్ని పూర్తి చేసింది. అయితే ఈ మ్యాచ్ సాగుతుండగా ప్రేక్షకుల్లో చోటు చేసుకున్న ఓ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఓ పిల్లాడు చెన్నైసూపర్ కింగ్స్ అభిమానిగా మ్యాచ్ చూడడానికి మైదానానికి వచ్చాడు. చెన్నై జెర్సీ కూడా ధరించాడు. కానీ సన్‌రైజర్స్ బ్యాటింగ్ సమయంలో ఎందుకనో ఆ బుడ్డోడు మనసు మార్చుకున్నాడు. చెన్నైసూపర్ కింగ్స్ జెర్సీని తీసేసి సన్‌రైజర్స్ హైదరాబాద్ జెర్సీ ధరించాడు. ఆ బుడ్డోడు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు జెర్సీ ధరిస్తున్న వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ



- షాడో అధ్యక్షుడిగా నేతలను శాసిస్తున్న రాహుల్
- రాహుల్ సూచనలతోనే రానున్న ఎన్నికలపై వ్యూహం

న్యూఢిల్లీ,ఏప్రిల్6((అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి

శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు.

ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది.దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్దం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-06(అక్షరం న్యూస్)

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.శనివారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ మండలఅధ్యక్షుడు మెరుగు అంజగౌడ్ ఆధ్వర్యంలో భాజపా శ్రేణుల తో కలిసి పార్టీ జెండాను అవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న సబ్కా సాత్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ మంత్రాన్ని సాకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం మాయమాటలు చెప్పి కాలం వెళ్లదీస్తోందని ఆరోపించారు. ప్రతీ గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు అనంతరంటిఫిన్ బైటక్( సద్దుల సమావేశం నిర్వహించారు రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ లో బీజేపీ అధికారం రావడానికి కలిసికట్టుగా పనిచేయడానికి ఈ టిఫిన్ బైటక్ కార్యక్రమం దోహదం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, టౌన్ ప్రెసిడెంట్ మహేందర్, ప్యాక్స్ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్ రెడ్డి, కిసాన్ మోర్చ వరి వెంకటేష్, జిల్లా కార్యాలయ కార్యదర్శి బాధ నరేష్ , శ్రీనివాస రావు, గోపి,దీటి సత్తయ్య సత్యం, బుర్ర శ్రీను ,తదితరులు పాల్గొన్నారు

## అక్రమ వడ్డీ , ఫైనాన్స్ వ్యాపారస్తులపై పోలీసుల కొరడా

**- జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో దాడులు,**

**- 14 కేసులు నమోదు,16,13,000/- నగదు, 359 డాక్యుమెంట్లు స్వాధీనం**



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ ఏప్రిల్ -6 (అక్షరం న్యూస్):

జిల్లాలో అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై శనివారం రోజున జిల్లా వ్యాప్తంగా పోలీసులు 24 టీమ్ లు గా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అక్రమ వడ్డీ వ్యాపారాం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న 14 మంది పై కేసులు నమోదు చేసి 16,13,000/- నగదు రూపాయలు , 359 డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహజాన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొత్తంలో అవసరంకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఎస్పీ కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని, అలాగే స్థానిక పోలీసు వారికి ,డయల్100 కు ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్బిఐ నియమ నిబంధనలు,తెలంగాణా మని లెండింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్ట బద్దంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు.కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## యస్.బి.ఐ.టి. లో ముగిసిన వృత్తినైపుణ్య శిక్షణా తరగతులు..

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)



విద్యార్థులకు విద్యతో పాటు వృత్తి నైపుణ్య మెళకువలు కూడా అవసరమని గుండాల కృష్ణ తెలిపారు. శనివారంతో ఆరు రోజుల శిక్షణా తరగతులు ముగింపు వేడుకలకు హాజరైన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పలు ప్రవేశ పరీక్షలకు సమయపాలనతో పాటు మెళకువలు కూడా ముఖ్యమని దిశానిర్ధేశం చేసారు.సి.ఆర్.టి. పేరుతో నిర్వహించే ఈ శిక్షణా తరగతులు విద్యార్థులకు పలు బహుళ జాతి కంపెనీల ఎంపికలో క్రియాశీలకంగా ఉంటుంది అని, ఈ శిక్షణలో తక్కువ సమయంలో ప్రశ్నలకు సమాదానం ఇచ్చే మెళకువలు, ఎనలిటికల్ స్కిల్ను అవగాహన కల్పిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా”జి. ధాత్రి తెలిపారు. శిక్షణలో సి.యస్.సి, ఈ.సి.ఈ, ఈఈఈ, మెకానికల్ మరియు సివిల్ విద్యార్థులకు అందించామని, తద్వారా అన్ని పోటీ పరీక్షలకు సిద్ధంగా ఉంటారని వారు తెలిపారు.ఆప్టిట్యూడ్, రీజనింగ్ తో పాటుగా ప్రాబ్లమ్ సాల్వింగ్ పై అవగాహన కల్పించామని కళాశాల ప్రిన్సిపల్ డా” జి. రాజ్కుమార్ తెలిపారు. జాతీయ స్థాయిలో జరిగే బహుళ జాతి కంపెనీల ప్రవేశానికి కావలసిన పూర్తి శిక్షణను ఈ ఆరు రోజులలో అందిచామని వారు తెలిపారు. టీవియస్, ఇన్ఫోసిస్ మరియు హెచ్ సీయల్ వంటి కంపెనీల రిక్రూట్మెంట్ను అనుసరించి గతంలో వచ్చిన ప్రశ్నాపత్రాలను నమూనాగా తీసుకొని శిక్షణనిప్పించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు బాషా, పి. ధీరజ్, కె. దుర్గాప్రసాద్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా” కె. అమిత్ బంధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా” ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా” జె. రవీంద్రబాబు. డా” యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాల్లో ఆర్జేసి ప్రభంజనం



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)

కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన డిగ్రీ 1,3,5 వ సెమిస్టర్ ఫలితాల్లో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించారని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.వీరిలో బి ఎస్సీ లోఎస్.కె.సల్మా 8.13, ఎం. డి.ఆయేషా 8.05, ఎన్. సాత్విక 8.03,బి.విజయ లక్ష్మి 8.01,బి.శ్రీలక్ష్మి 8.0,వి.హారిక 8.74,ఎన్.భవాని 8.24,ఎస్. కె. ఖాజాబి 8.20,జి.శైలజ 8.01మార్కులు సాధించారన్నారు.అదేవిధంగా బీకాం లో జీ.గోపిక 8.52,జి.సమీరా 8.18,ఎస్. రుస్తం కె అలీ 8.12, డి.వర్షిణి 8.04, కె ప్రవల్లిక 8.03,జి.కుమార్ 8.03, కె.మానసా 8.02, సాధించారని వెల్లడించారు.అలాగే బి ఏ లో ఎస్కే. ఇఫ్తిజం 7.70,ఎస్. కె జాస్మిన్ 7.65,ఎస్. డి. సగ్రీన్ 7.50,ఎల్. శ్రావణి 7.18,వి.ఐశ్వర్య7.18 పాయింట్లు సాధించి ఆర్జేసి విద్యార్థుల సత్తా చాటారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో పలువురు వివిధ రంగాల్లో ఉన్నత మైన స్థితి లో స్థిర పడ్డారని తెలిపారు. అదేవిధంగా ఇంజనీరింగ్ విద్యార్దులకు దీటు గా క్యాంపస్ ప్లేస్ మెంట్ లలో విజయం సాధించి ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు. దీనికి తమ కళాశాల విద్యార్థులపై అధ్యాపకుల పర్యవేక్షనే కారణమని తెలిపారు. విద్యార్థులు వుత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన అధ్యాపకులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. భవిష్యత్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించే లా యాజమాన్యం కార్యా చరణ రూపొందించిందని వివరించారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్దులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎ.లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కామిశేట్టి కళ్యాణ మండపంలో రక్త దానం శిబిరం...

- **రక్త దానం చేయండి.. ప్రాణదాతలు కాండీ...**
- **మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత.**

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్)




మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేడు ఏప్రిల్ 7వ తేదీ ఆదివారం రోజున తలసేమియా పిల్లల సహాయం కోరకు స్థానిక కామిశేట్టి కళ్యాణ మండపం నందు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహిస్తున్నామని మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మోహన్ రావు తెలిపారు. శనివారం గుడిమెట్ల రజిత మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు బ్రతికి ఉన్నంతకాలం ప్రతి 15 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించుకోవలసి ఉంటుందని, ప్రస్తుత ఎండాకాలం సీజన్ లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం వలన పిల్లలు రక్తం దొరకక చాలా యిబ్బంది పడుతున్నారని, కొంతమంది చిన్నారులు చనిపోతున్నారని, ఒకరు రక్తదానం చేయడం వలన తలసేమియా చిన్నారులకు 20 రోజుల జీవితాన్ని ప్రసాదించిన వారు అవుతారని, మనం చేసే రక్తదానం చిన్న పిల్లల ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు మానవతా హృదయంతో స్పందించి రక్తదానం చేసి చిన్నారుల జీవితాల్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. వివరాలకు సెల్ నెంబర్ 8309633034 సంప్రదించాలని కోరారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 6: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బీజేపీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పాటు మండలంలోని కోమల్ల, మండేలగూడెం గ్రామాలలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేషం యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు పుప్పాల వేణు కుమార్, వల్లాల ఉపేందర్, వెంకటయ్య గౌడ్, వల్లాల శ్రీనివాస్, అవదూత శంకరయ్య, చందర్ నాయక్, కొమురయ్య, శోభ, సుగుణ, లక్ష్మి, గట్టమ్మ, రమ, పారిజాత, పద్మ, వేణుకుమార్, దేవర శ్రీకాంత్, కట్ట రాజేష్, పేర్ని అనిల్, తలకొక్కుల రాజేష్, మల్కాపురం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన “రైతు నిరసన దీక్ష”

పెద్ద ఎత్తున హాజరైన నియోజకవర్గ రైతన్నలు, ప్రజాప్రతినిధులు.

ముఖ్య అతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత

వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 6 అక్షరం న్యూస్/



కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన అన్నారు.. ప్రజా పాలన అంటే ఉన్నవాటిని అడ్డుకోవడమేనా?కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్ని కచ్చితంగా నెరవేర్చాలి.

లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా ఎన్నో నిరసనలు ఎదుర్కోవాల్సి వస్తుంది. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.బిఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు- ప్రజలు గెలిపించిన ప్రాంతం శస్యశ్యామలంగా ఉండాలని మనం ఉంటే, ఎవడు ఎక్కడపోతే మనకేంటి అనే భావనలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.- బోనస్ పేరు చెప్పి రైతుల్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది.- కాంగ్రెస్ పాలన అంటే ప్రజా పాలన కదా.. ప్రజా పాలన అంటే ఉన్నవాటిని అడ్డుకోవడమే...- కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో (అభయహస్తం) పేజీ నెంబర్ 8లో చాలా స్పష్టంగా ఉంది.- వరి పంట క్వింటాల్ కి 500 బోనస్, మొక్కజొన్న పంట క్వింటాల్ కి 330 బోనస్ లతో పాటు ఇతర పంటలకు బోనస్ చెల్లిస్తామని చెప్పింది.- చెప్పినట్టుగా బోనస్ డబ్బులు కచ్చితంగా రైతుల ఖాతాల్లో వెయ్యాలి, లేకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు ఊర్లో అడుగుపెట్టనివ్వరు జాగ్రత్త.- కాంగ్రెస్ ప్రభుత్వపు మాటలపై నమ్మకం లేక, వారిపై విశ్వాసం కోల్పోయి నేడు నియోజకవర్గంలో 40వేల ఎకరాలలో రైతులు పంటలు వేయకుండా కాళీగా ఉంచారు..- దీని కారణంగా నియోజకవర్గంలో అధిక మొత్తంలో దిగుబడి నష్టపోయింది.- కేసీఆర్ చొరవతో రామప్ప - పాకాల, రంగాయ చెరువు ప్రాజెక్టుల ద్వారా గతంలో ఈ ఉగాది పండుగ సమయానికి నియోజకవర్గంలో 292 చెరువులకు మత్తడి పోయించిన దమ్మున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ...- ఈనాడు ఒక్క చెరువైన మత్తడి పోస్తుందా రైతన్నలు గమనించాలే...- ఈ నియోజకవర్గంలో సాగునీరు గూర్చి, ప్రాజెక్టుల గూర్చి, 39 కిలోమీటర్ల మేర నీటిని నిల్వ ఉంటే చెక్ డ్యాంలపై, 292 చెరువులను నింపడానికి అవసరమయ్యే ఓటీ లు ఎక్కడ ఉన్నాయో అని స్థానిక ఎమ్మెల్యేకు గాని, జిల్లా మంత్రులకు గాని తెలుసా?- నీటి నిల్వలపై, ఏ కాలంలో ఏ పంట వేయాలి, ఎకరాకు ఎన్ని నీళ్లు కావాలని ఒక్కనాడైన అధికారులతో సమీక్ష జరిగిందా?వరంగల్ ఈస్ట్ ప్రాంత రైతులు ఈ ప్రాంత భౌగోళిక మార్పుల దృష్ట్యా ఎండాకాలం పంట లేటుగా వేస్తారు..- అంటే పంట చేతికి రావడానికి ఇంకా 1 నెల సమయం పడుతుంది. అప్పటివరకు కాలువల ద్వారా నీళ్లు ఇవ్వాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.- ఒక్కొక్క చెక్ డ్యామ్ ద్వారా 400 నుంచి 500 ఎకరాలకు నీరు ఇచ్చే 13 చెక్ డ్యామ్ లు కట్టించాను.. దీని వల్ల రైతులు ఇబ్బంది లేకుండా రైతులకు 2 పంటలకు 100 శాతం నీరు అందిచాము. నేను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో నర్సంపేట నియోజకవర్గానికి కొత్తగా 14 సబ్ స్టేషన్ల కట్టించి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చాము..- అంతేకాక కొత్తగా కొండాపూర్ లో, గురిజాలలో, నర్సంపేట పట్టణం ద్వారాకపేటలో సబ్ స్టేషన్లకు మంజూరు ఇప్పించి, టెండర్లు కుడా పూర్తిచేసుకుని ఎన్నికల కోడ్ కారణంతో ఆగిపోగా ఇప్పటివరకు వాటి గూర్చి మాట్లాడే దిక్కు లేదు. కరెంట్ కోత ప్రారంభమైంది, ప్రజలు గమనించాలి.- కౌలురైతును ఆదుకోవాలి, 2 లక్షల ఋణమాఫీ ఏమైంది?.. రైతుబంధు డబుల్ అన్నావు... ఇప్పుడు అవన్నీ ఏమైనయి..- ఇది కేవలం రైతు దీక్ష కాబట్టి రైతుల సమస్యలపై మాట్లాడడం జరిగింది. ఇకముందు ఇలాంటి నిరసన దీక్షలు చాలా ఉంటాయి కాబట్టి బీఆర్ఎస్ శ్రేణులు ఎప్పటికి సిద్ధంగా ఉండాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పి వైస్ చైర్మన్, ఒడిసిఎంస్ చైర్మన్, జడ్పి ఫ్లోర్ లీడర్, మున్సిపల్ వైస్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, మాజీ సర్పంచ్ లు, ఆర్ఎస్ఎస్ డైరెక్టర్లు, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర బహిరంగ సభను విజయవంతం చేద్దాం

**- కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య**



**మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ ఏప్రిల్ 05/ అక్షరం న్యూస్:** ఏప్రిల్ 6న చలో తుక్కుగూడ జన జాతర బహిరంగ సభను కొత్తగూడ మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వజ్జ సారయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న జన జాతర సభకు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ఏప్రిల్ 6న ఉదయం 8 గంటలకు తుక్కుగూడకు మండలాల నుండి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, అన్ని విభాగాల నాయకులు పార్టీ కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంఖ గాంధీ కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ మాజీ కేంద్ర మంత్రివర్యులు ఇతర పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రి వర్గం పాల్గొంటున్నట్లు తెలిపారు.

## భావిత కుటుంబానికి విజ్జన్న యువసేన వితరణ

**- అల్లం వినోద్ రెడ్డి ఉదారత**



**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 6 అక్షరం న్యూస్:** బాధిత కుటుంబానికి అండగా నిలిచిన యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లం వినోద్ రెడ్డి మరోసారి తన ఉదారత చాటుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని పోచమ్మ వీధిలో ఉంటున్న అబ్దుల్ షకీల్ భార్య సంజీత బేగం విద్యుత్ షాక్ గురికావడం వల్ల రక్తం సరఫరా లేక అవయవాలన్నీ సచ్చు బడిపోయాయి. దీంతో ఆమె సంవత్సరం కాలంగా మంచానికి పరిమితం అయింది. పేద కుటుంబానికి చెందిన భార్యకు వైద్య సేవల కోసం అప్పులు చేయాల్సి వచ్చింది. దీంతో కుటుంబం గొడవ టైం కష్టంగా ఉంది. తన అంచర్ల ద్వారా విషయం తెలుసుకున్న విజ్జన్న యువ సేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి అధ్వర్యంలో 50 కిలోల బియ్యం, నగదు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెహరాజ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, హైమద్ పాల్గొన్నారు.

## జనమంతా జాతరకు..

**- పాలేరు నుంచి వందలాదిగా తుక్కుగూడ తరలిన కాంగ్రెస్ శ్రేణులు**
**- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన దయాకర్ రెడ్డి**



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 6 / అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో విడుదల కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ తిరుమలాయపాలెం కూసుమంచి నేలకొండపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులుజనం భారీగా తరలి వెళ్లారు. నాలుగు మండలాల్లోని దాదాపు అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు, ప్రజలు వందలాదిగా బస్సుల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా జాతీయ మేనిఫెస్టో విడుదల కానుందని ఇందిరమ్మ రాజ్యంలో దేశ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. గతంలో తుక్కుగూడ సభానంతరం నిరంకుశ బీఆర్ ఎస్ కు బీటలు వారాయని, ఇప్పుడు ఈ సభానంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతా జాగ్రత్తగా వెళ్లి క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రపంచంలోనే అది పెద్ద రాజకీయ పార్టీగా బిజెపి



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 6 /అక్షరం న్యూస్ :** ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి రూపుదిద్దుకోవడంలో కార్యకర్తల కృషి మరువలేని ఎంతోమంది ప్రాణ త్యాగాల కష్టం మీద ఏర్పడిన పార్టీ బిజెపి అని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. భారతీయ జనతా పార్టీ44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్ల సత్యనారాయణ తో కలిసి వినోద రావు జెండా ఆవిష్కరించి వినోద రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ సమర్థత స్ఫూర్తివంత నాయకత్వంలో సర్వజన అభివృద్ధి లక్ష్యంగా భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబడడం కోసం బిజెపి నిర్విరామంగా కృషి చేస్తుందన్నారు బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీలో సముచిత స్థానం ఉంటుందని అన్నారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పార్టీకి విశేష సేవలు అందించిన సీనియర్ నాయకులు దామెరసత్యం విద్యాసాగర్ దుద్దుకూరి వెంకటేశ్వరరావు కనమర్లపూడి ఉపేందర్ భాగ్యలక్ష్మి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్వాలా నరసింహారావు అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు మోహన్ రాథోడ్ ఖమ్మం నగర బిజెపి అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు వన్ టౌన్ అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్ శ్యాంసుందర్ సురేష్ తుమ్మ శివ ఏపూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 06 (అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ వేములవాడ పట్టణం బిజెపి కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది వారు మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలతో వాజిపాయ్ ,అద్వానీ చూపించిన మార్గంలో ప్రపంచం మెచ్చిన నాయకుడు మోదీ మరియు జెపి నడ్డా, అమిత్ షా నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ దేశాన్ని. అవినీతి రహిత,రక్షణాత్మక మైన , అభివృద్ధే లక్ష్యంగా ప్రపంచ దేశాల్లో భారత్ ను విశ్వాగురువు గా తీర్చిదిద్ద దానికి నిరంతర కృషికి ప్రజల మద్దతు కార్యకర్తల కృషి ఎల్లవేళలా ఉండాలని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తు పై ఓటేసి భారీ మెజారిటీ తో బండి సంజయ్ ని గెలిపించి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని పలపరచండి అని ప్రజలను కోరుతూ ప్రజలకు కార్యకర్తలకు 44 వ బిజెపి అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ , బిజెపి పట్టణ అధ్యక్షులు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు కోల కృష్ణ స్వామి, పిన్నింటి హనుమండ్లు, చందనం సత్యనారాయణ,మనోజ్, రాహూల్,నర్సయ్య బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా రాములోరి కళ్యాణం నిర్వహిస్తాం...!







**- ఆర్డిఓ రాజేశ్వర్**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈనెల 09/04/2024 నుండి తేదీ.17/04/2024 వరకు రాజన్న ఆలయంలో శ్రీరామ నవరాత్రి ఉత్సవంలో సందర్భంగా అశేష భక్త జనానికి చేయవలసిన ఏర్పాట్లు గురించి స్థానిక ఆర్డిఓ రాజేశ్వర్ అధ్యక్షతన చైర్మన్ గెస్ట్ హౌస్ లో సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారుల చే సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలోపోలీసు శాఖ వారిచే రథోత్సవం మరియు అన్ని ఇతర ప్రముఖ ప్రదేశాలలో కల్యాణ వేదిక వద్ద శాంతి భద్రతల నిర్వహణకు ఏర్పాట్లు చేయుటకు,వైద్య మరియు ఆరోగ్య శాఖ వారిచేవైద్య శిబిరాల నిర్వహణ అంబులెన్స్ ఆరోగ్య సిబ్బందిని నియమించడం వేములవాడ మునిసిపాలిటీ వారిచే పట్టణంలో పారిశుధ్య నిర్వహణ అలాగే తాగునీటి సరఫరా.టి.ఎస్.ఆర్.టి.సి.ప్రత్యేక బస్సులు నడుపుటకు,సెస్ వారిచే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయుటకు,అగ్నిమాపక విభాగం దాని సిబ్బందితో పాటు ఫైర్ ఇంజన్లను ఉంచడం.ప్రొహిబిషన్ %ఽ% ఎక్సైజ్ శాఖ వారిచే వేములవాడ (ముఖ్యంగా శ్రీ బద్ది పోచమ్మ దేవాలయం వద్ద) మరియు చుట్టుపక్కల గ్రామంలో మత్తు మందు అమ్మకాలపై నిషేధం విధించుటకు మరియు దేవస్థానం నుండియాత్రికుల బస ఏర్పాటు (చౌల్ట్రీలు మరియు పెండల్స్) మొత్తం దేవస్థానం ప్రాంతంలో పారిశుద్ధ్యం, ధర్మ గుండంలో యాత్రికులకు సరఫరా చేసే క్యూ-లైన్ల భద్రతా చర్యలు, రథోత్సవం పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ కోసం కల్యాణోత్సవం. మరియు అదనపు కార్మికుల నియామకం చేసి ,మెయింటెనెన్స్ క్యూ లైన్ కోసం సత్యసాయి వాలంటీర్లను నియమించడం, క్యూ లైన్ వెంబడి మరియు కల్యాణోత్సవం ప్రాంగణాల్లో మరియు ఇతర అవసరమైన ప్రదేశాలలో యాత్రికులకు తాగునీటి సరఫరా చేయుటలు సూచించారు. ఈసమావేశంలో రాజన్న ఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్ మరియు డీఎస్పీ నాగేంద్ర చారి ఆలయ అధికారులు, మునిసిపల్,మెడికల్, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**వరంగల్ జిల్లా/ ఖానాపూర్ మండలం/ ఏప్రిల్ 6 అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినత్సవం ఏప్రిల్ 6 సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ,జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ సూచనల మేరకు,నియోజక వర్గ నాయకులు గోగుల రానా ప్రతాప్ రెడ్డి పిలుపు మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో టిఫిన్ బైటెక్ కార్య క్రమాలు నిర్వహించడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా రాజు యాదవ్ మాట్లాడుతూ 10 సంవస్సారాల భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బూత్ అధ్యక్షులను,కార్య కర్త లను కోరారు. కేంద్ర ప్రభుత్వ లబ్ది దారుల ఇంటిటి వెళ్లి ప్రచారం చేయాలని,కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న ఉచిత రేషన్ బియ్యం,వ్యక్తి గత మరుగు దొడ్లు,వీధి దీపాలు,చెత్త సేకరణ, సి సి రోడ్లు,రైతు వేదిక,నర్సరీలో మొక్కల పెంపకం,స్మశాన వాటిక,డంపింగ్ యార్డు,ఉజ్వల గ్యాస్ యోజన, కిసాన్ సమ్మన్ యోజన,రైతులకు ఎరువుల పై సబ్సిడీ,సుకన్య సమృద్ధి యోజన,నూతన గ్రామ పంచాయితీలకు బిల్డింగ్,ముద్ర లోన్లి,తదితర కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న పథకాలను ఇంటింటి ప్రచారం చేయాలని కార్య కర్త లను కోరారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు అవుతున్న సంక్షేమ పథకాలు,మరియు 10 సంవస్సారల కాలంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి నీ చూసి భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాల్సిందిగా మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ మునిగిపోయిన నావా అని,కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటిలు అమలు చేయకుండా మోసం చేసిందని,మరోసారి కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి మోసపోవద్దని మండల ప్రజలను కోరారు. ఆ యా గ్రామాల్లో జరిగిన టిఫిన్ బై టె క్ కార్య క్రమం లో మండల ప్రధాన కార్యదర్శి జల్లి మధు,మండల ఉపాధ్యక్షులు నర్లపురం పాపయ్య,అటిక కుమారస్వామి,కార్యదర్శులు బూడిద ముకేష్, కోయ్యేడి శ్యామ్, గోపగానీ హరి, లక్ష్మణ్ మహిళా మో ర్చా అధ్యక్షులు ఎర్ర కల్యాణి,గిరిజన మోర్చా అధ్యక్షులు ఈసం లక్ష్మి నారాయణ , బుక్య లక్పతి,సామ మల్లరెడ్డి ,తోట బిక్షపతి,సుధాకర్,యువ మోర్చ నాయకులు మెర్గు శోబాన్ కుమార్,రాజ బోయిన వెంకటేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.







# భారతీయ జనతా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం

**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 6 అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ నర్సంపేట బూత్ నెంబర్ 168వ ఆధ్వర్యంలో 44వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనత పార్టీ జెండాను ఆవిష్కరించిన నర్సంపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా బీజేపీ నర్సంపేట పార్టీ కుటుంబ సభ్యులందరికీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బూత్ స్వశక్తీకరణలో కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్ 168 లో నిర్వహించిన టిఫిన్ బైటెక్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్క బూత్ అధ్యక్షుడు కూడా తమ తమ బూత్ లలో 51% ఓట్లు బీజేపీ పార్టీకి వచ్చే దిశగా పని చేయాలనీ కోరారు. ఈసారి జరిగే పార్లమెంట్ ఎలక్షన్లలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని నర్సంపేట నుండి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు..

ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు కౌన్సిలర్లు మినుముల రాజు, గోల్యా నాయక్, వీరన్న,బీజేపీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు గూడూరు సందీప్ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్ ఠాగూర్ శివాన్జన్ సింగ్, మల్యాల సాంబమూర్తి, కందికొండ శ్రీనివాస్,వల్లాజి నరేందర్, సామల ప్రవీణ్ కుమార్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు తౌటం నిశాంత్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్,చిలుక కుమార్ ,బోర్రి మొగిలి, రాపోలు కిట్టు యువమోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్ ప్రధాన కార్యదర్శి భవాని శంకర్, కొంకిస విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గోదావరిఖనిలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**- సీనియర్లకు సత్కారం కాషాయ జెండా ఎగురవేసిన బీజేపీ నేత కందుల సంధ్యారాణి.**

**జ్యోతి నగర్ ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** భారతీయ జనతా పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం గోదావరిఖని చౌరస్తాలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బిజెపి జెండాను బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక మహెూన్నతమైన ఆశయం కోసం భారతీయ జనతా పార్టీ పురుడు పోసుకున్న నాటి నుండి ఇప్పటివరకు కూడా పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా నిరంతరం జండా మోస్తూ బిజెపి అభివృద్ధికై ఎదుగుదలకై పార్టీకి కృషి చేస్తూ పార్టీకి సమిధల్లాగా పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు హృదయపూర్వకంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గతంలో 1984లో కేవలం రెండు సీట్లతో మొదలైన ప్రస్థానం ఇప్పుడు పూర్తి మెజారిటీతో అధికారంలోకి వచ్చిన పార్టీ బిజెపి. ఈరోజు దేశంలో అనేక మార్పులను తీసుకొచ్చిన ఘనత బిజెపి ది, నరేంద్ర మోడీ నాయకత్వానిది. పటిష్టమైన సిద్ధాంతం తో పాటు భారతదేశ అభివృద్ధి కోసం పాటుపడుతూ బీద బలహీన వర్గాలని కలుపుకుంటూ సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని బీజేపీ పని చేస్తూ ఉన్నది. 2024లో 400 సీట్ల పైచిలుకు గెలుస్తామని ప్రతి సర్వేలో తేలుతుంది. పార్టీ ఇంత ఎత్తున ఎదిగింది అంటే కారణం జెండాలు మోసిన ఎన్నో కోట్ల మంది కార్యకర్తలు ఉన్నారు కాబట్టే ఈ విజయాలు సొంతమయ్యాయి. కావున ప్రతి ఒక్క కార్యకర్తని కాపాడుకోవాల్సిన బాధ్యత నాయకులకు, పార్టీ కలిగి ఉన్నది. కాషాయమే జెండా గా దేశ శ్రేయస్సే ఎజెండా గా అనుకునే ప్రతి కార్యకర్తకు మనస్ఫూర్తిగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను అని అన్నారు. అనంతరం భూత్ కమిటి సభ్యులు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలిసి టిఫిన్ బైఠక్ కార్యక్రమంలో పాల్గోన్నారు. సీనియర్ కార్యకర్తలు కోమల పురుషోత్తం, మంతెన రాజయ్య, బూర్ల లక్ష్మీనారాయణ, గోపాల్ రావు, ముప్పిడి సుధాకర్ బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ పాలకుర్తి జడ్పిటిసి శ్రీమతి కందుల సంధ్యారాణి సీనియర్ నాయకులంతా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెరుగు హన్మంత్ గౌడ్, బల్మూరి వనిత,గాండ్ల ధర్మపురి, సుల్వ లక్ష్మీనర్సయ్య, పెద్దపల్లి రవీందర్, కోమల మహేష్, క్యాతం వెంకటరమణ,మహావాది రామన్న,కొండపర్తి సంజీవ్, గోపాగోని నవీన్, మచ్చ విశ్వస్, తోట కుమారస్వామి, మిట్టపల్లి సతీష్, పైతరీ రాజు, మీసం హరీష్, బరుపటి నారాయణ,పద్మ,అపర్ణ, మహేందర్, ఆకాష్, రంజిత్, హర్ష,తదితరులు పాల్గొన్నారు.



## దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బిజెపి పార్టీ

- ఘనంగా బిజెపి 44 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మోహన్



**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 06 (అక్షరం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల మోహన్ ఆధ్వర్యంలో 44వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పార్టీ బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించడం గర్వకారణం అని అన్నారు. కేవలం రెండు ఎంపీ సీట్లతో మొదలైన ప్రస్థానం ఇప్పుడు 350 పైగా సీట్లతో సాధించిన ఘనత బిజెపి పార్టీది అన్నారు. బిజెపి పార్టీ 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కార్యకర్తలందరికీ స్వీట్లు పంపిణీ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలంతా కూడా భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ విద్యార్థులకు ఉచిత మోటివేషన్ తరగతులు..



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా లోని వేములవాడ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల లో ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషనల్ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుండే సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవాలి అన్నారు. విద్యార్థులు చదివిన విషయాలు సులభంగా గుర్తుంచుకోడానికి కావలసిన మెమరీ టెక్నిక్ లు ఉదాహరనాలతో వివరించారు. ఇంపాక్ట్ డైరెక్టర్ కుతాడి తిరుపతిలి మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఎదుగాలంటే ఆలోచన విధానాన్ని పెంపోందించుకోవాలని ఆలోచనలను ఆచరణ లో పెట్టె విధానాలను కథలతో వివరించారు. విద్యార్థులు తలుచుకుంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు జీవితం లో గొప్పగా ఎదుగాలంటే తమకు ఉన్న సమయాన్ని ఏ విదంగా ఉపయోగించుకోవాలో వివరించారు. విద్యార్థులు తమలో ఉన్న టాలెంట్ ఏంటో గుర్తించి దానిమీద ఫోకస్ పెడితే ఎన్నో అద్భుతాలు సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ శ్యామల, తో పాటుగా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వెంకట్రావు, ని తిరుపతి, ని ఘనంగా సత్కరించారు. విద్యార్థులు మాట్లాడుతూ చాలా కొత్త విషయాలు నేర్చుకున్నామని ఇంపాక్ట్ ఫౌండేషన్ కి కృతజ్ఞతలు తెలియచేసారు.

## వారసంతలో లయన్స్ క్లబ్ అన్నదాన ప్రసాదం



**జ్యోతి నగర్ ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఉచిత నిత్య అన్న ప్రసాదం లిశనివారం వీక్లీ మార్కెట్ గోదావరిఖనిలి నందు లి150 మంది నిరుపేదలకు అన్న ప్రసాద వితరణ చేశారు. లయన్ కి మల్లికార్జున్ శశికళ నార్ల ప్రసాద్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రామగుండం మరియు గోదావరిఖని స్ఫూర్తి. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి అధ్యక్షులు సంధినేని గోపాలరావు రమణ రావు ప్రకాష్ చౌద పోదాటి ప్రవీణ్ బంక రామస్వామి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన దయాకర్ రెడ్డి, కమలాకర్



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / ఏప్రిల్ 6/ అక్షరంన్యూస్ :** కామంచికల్ తిరుపతమ్మ ఫంక్షన్ హాల్ శనివారం జంగాల లింగయ్య స్వాతి కుమార్తెల ఓణీల ఫంక్షన్ కి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి సిపిఐ జిల్లా నాయకులు పుచ్చకాయల కమలాకర్ విచ్చేసి చిరంజీవులు యామిని కావేరిని అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ఏనుగు వెంకటరెడ్డి ప్రతాపనేని రఘు కాంగ్రెస్ నాయకులు యాదాల లింగయ్య ప్రతాపనేని గాంధీ జంగాల రామారావు చింతకాయల వెంకన్న సిపిఐ సీనియర్ నాయకులు వేములపల్లి రాధాకృష్ణ జంగాల ఉపేందర్ రావు షాహిన్ దేవరపల్లివెంకటకృష్ణ పాల్గొన్నారుద.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జాటోత్ హరీష్ నాయక్



**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 6/అక్షరం న్యూస్:** కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన తోట మధు మంజుల కుమారుడి వివాహానికి మాజీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్ శనివారం నాడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బానోత్ దేవేందర్,విజయ్,మోహన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిన్న కెసిఆర్ పొలం "బాట" - నేడు నిరసన "దీక్ష"...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 06 (అక్షరం న్యూస్):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పిలుపు మేరకు తెలంగాణ ప్రాంత రైతన్న పండించిన అన్ని పంటలకు క్వింటాల్ కు 500 బోనస్ చెల్లించాలనీ డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వేములవాడ నియెజకవర్గ ఇంఛార్జ్ చెల్మెడ లక్ష్మి నరసింహరావు నాయకత్వంలో శనివారం బిఆర్ఎస్ పార్టి ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు నిరసన దీక్ష చేపట్టారు.

**దీక్ష 5 ముఖ్యాంశాలు..**

1. గ్రామాల వారీగా పంటల నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి.
2. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు యాసంగి పంటలకు మద్దతు ధరకు అదనంగా రూ.500 /- బోనస్ చెల్లించాలి.
3. రైతులకు 2 లక్షల రుణ మాఫీ వెంటనే చేయ్యాలి.
4. రైతు భరోసా క్రింద ఏకరానికి 15000 లు చెల్లించాలి.
5. రైతు కూలీలకు 12000 వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి.

అనే డిమాండ్లు నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రైతాంగానికి మద్దతుగా భారత రాష్ట్ర సమితి చేస్తున్నా ఈ నిరసన దిక్ష ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలగలనీ రైతులకు ఇచ్చిన హామీలు నేరవేరేదాక మిమ్మల్ని వదిలేదిలేదనీ హెచ్చరించారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో నియోజకవర్గస్థాయి రైతు దీక్ష ... హాజరైన నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు , జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీలు బండ మల్లేశం యాదవ్, చంద్రయ్య గౌడ్, జడ్పిటిసిలు మ్యాకల రవి, నాగం భూమయ్య, సెస్ డైరెక్టర్ లు రేగులపాటి హరిచరణ్ రావు, ఆకుల దేవరాజం, పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మల్యాల దేవయ్య, మ్యాకల ఎల్లయ్య, కమలాకర్, సత్తిరెడ్డి, కందుల క్రాంతి కుమార్, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, రాఘవరెడ్డి, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, నరాల శేఖర్, గోలీ మహేశ్, పిఎసిసి అధ్యక్షులు బండ నరసయ్య యాదవ్, జలగం కిషన్ రావు, రామ్మోహన్ రావు, నాయకులు పొలాస నరేందర్, తీగల రవీందర్ గౌడ్, ప్రభాకర్ రావు, నేరెళ్ల జ్యోతి, రామ తీర్థపు రాజు, కుమ్మరి శ్రీనివాస్, గడ్డం హనుమాన్లు, ఏశ తిరుపతి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రాజు, చిలక పెంటయ్య, బైరగోని రమేశ్ , ఈర్లపల్లి రాజు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, నాంపల్లి ఆర్ఎంపీ డాక్టర్ వాసాల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ నేరగాళ్లు పంపిన లింక్ లను మెసేజ్ లను క్లిక్ చేసి మోసపోవద్దు.
- మీ ప్రమేయం లేకుండా మీ మొబైల్ కి వచ్చే ఓటిపి ఎవరికి షేర్ చేయద్దు.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఏప్రిల్ - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వారం రోజుల క్రితం సైబర్ నేరాగళ్ళ చేతిలో మోసపోవద్దు అని ఎస్పీ మాట్లాడుతూ .... సైబర్ నేరగాళ్లు రోజు రోజుకు పెరుగుతున్న టెక్నాలజీని ఆసరా చేసుకుని అమాయక ప్రజలను అధిక వడ్డీ ఆశా చూపి పెట్టిన పెట్టుబడి కంటే అధిక డబ్బులు వస్తాయని మోసం చేస్తున్నారని, జిల్లా ప్రజలు ఇలాంటి అన్ లైన్ యాప్ లలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ప్రజలు ఎవరైనా సైబర్ మోసాలకు గురి అయితే వెంటెనే హెల్ప్ లైన్ నంబర్ 1930 ,డయల్ 100 కి కాల్ చేసి తెలియజేయగలరని అన్నారు.

**ఈ వారం రోజుల వ్యవధిలో జరిగిన సైబర్ నేరాలు..**

వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు ఓఎల్ఎక్స్ లో సోఫా అమ్ముతా అని అడ్వర్టైజ్మెంట్ పెట్టడం జరిగింది అది చూసిన సస్పెక్ట్ బాధితునికి కాల్ చేసి తనను హోల్సేల్ గా పరిచయం చేసుకొని బాధితునికి (క్యూఆర్) కోడ్ స్కానర్స్ పంపించడం జరిగింది అవి స్కాన్ చేస్తే మీకు అమౌంట్ వస్తాయని బాదితున్ని నమ్మించగా బాదితుడు స్కాన్ చేయడంతో 98 వేల రూపాయలు లాస్ అయ్యారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా క్రింది జాగ్రత్తలు పాటించండి.

- మీకు లాటరి వచ్చిందని, కాల్ గాని మెసేజ్ గాని వచ్చిందా ?.. ఆశపడకండి, అనుమానించండి.
- లాటరి పేరుతో సైబర్ మోసాలు, అప్రమత్తంగా ఉండండి. మీకు ఇలాంటి మెసేజెస్ వస్తే వెంటనే 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చెయ్యండి.
- వేలల్లో పెట్టుబడి లక్షల్లో లాభాలు అంటూ వచ్చే వాట్సాప్, టెలిగ్రామ్ ప్రకటనలను నమ్మకండి.
- తక్కువ డబ్బులు పెట్టినప్పుడు లాభాలు ఇచ్చి ఎక్కువ మొత్తంలో డబ్బులు పెట్టినప్పుడు డబ్బులు ఇవ్వకుండా మోసం చేస్తారు. ఇలాంటి సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 కి కాల్ చెయ్యండి.
- మీకు ఉద్యోగం ఇస్తాం అంటూ మెసేజెస్ చేసి, మిమ్మల్ని డబ్బులు కట్టమంటున్నారు అంటే వాళ్ళు సైబర్ మోసగాళ్ళు అని గ్రహించండి.
- సోషల్ మీడియా లో ప్రకటనలు చూసి పెట్టుబడి పెట్టకండి, కొంచెం ఆగి ఆలోచించండి, అది సైబర్ మోసం కూడా కావచ్చు.
- మీ ప్రమేయం లేకుండా మీకు ఓటీపీ వస్తే దాన్ని ఎవరికీ చెప్పకండి. అది సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ అయివుండవచ్చు.

# పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పోలింగ్ నిబంధనలపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- ప్రతి పోలింగ్ అధికారి హ్యాండ్ బుక్ ను రెండు, మూడు సార్లు చదవాలి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారులకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ -06 అక్షరం న్యూస్:** భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించేలా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

శనివారం పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొన్నారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 1050 మంది పోలింగ్ అధికారులకు ఏప్రిల్ 2, ఏప్రిల్ 4, ఏప్రిల్ 6 తేదీలలో మూడు రోజుల పాటు పోలింగ్ నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లచే అవసరమైన శిక్షణ అందించడం జరిగింది.

లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి గతంలో మనం వంద సార్లు ఎన్నికల విధులు నిర్వహించినప్పటికీ అప్రమత్తంగానే ఉండాలని, ప్రతి ఎన్నికకు ఎన్నికల కమీషన్ కొత్త, కొత్త మార్గదర్శకా లను జారీ చేస్తుందని, నిబంధనలను పాటిస్తూ పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ అధికారులకు అందించిన హ్యాండ్ బుక్ ను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రెండు, మూడు సార్లు చదవాలని కలెక్టర్ సూచించారు.

పోలింగ్ సమయంలో ఏదైనా సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై మనకు పూర్తి అవగాహన ఉండాలని, ఎన్నికల కమీషన్ నిబంధనలపై వివిధ రాజకీయ పార్టీల పోలింగ్ ఏజెంట్లకు సంపూర్ణ అవగాహన ఉంటుందని, మనకు నిబంధనలపై అవగాహన లేకపోతే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని, కాబట్టి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహనతో పోలింగ్ విధులకు హాజరు కావాలని కలెక్టర్ సూచించారు.

గతంలో అనేకమార్లు పోలింగ్ విధులు నిర్వహించినప్పటికీ ప్రతి ఎన్నిక ప్రత్యేకంగా ఉంటుందని, కొత్త నిబంధనలు వస్తుంటాయని, అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని సూచించారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత వివిప్యాట్ లో స్లిప్పులను తొలగించాలని కలెక్టర్ తెలిపారు. మాక్ పోలింగ్ ముగిసిన తర్వాత తప్పనిసరిగా సి.ఆర్.సి చేయాలని, సి.ఆర్.సి చేయడం మర్చిపోతే, కౌంటింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురవు తాయని, రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు తప్పనిసరిగా సి.ఆర్.సి జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో సంబంధిత నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.

పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు ముందు రోజే కల్పించి, పోలింగ్ కు సిద్ధంగా ఉందని ముందుగానే సంబంధిత అధికారుల నుంచి సర్టిఫికెట్ తీసుకుంటా మని, పోలింగ్ కేంద్రాల వద్ద షామియాన, లైన్ ల వద్ద కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, మహిళలకు పురుషులకు ప్రత్యేకంగా లైన్లు ఉండాలని, దివ్యాంగులు సీనియర్ సిటిజన్లు త్వరగా వారి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

ఓటర్ వివరాలు నమోదు చేసే 17ఏ రిజిస్టర్ లో ఓటరు గుర్తింపు కార్డు చివరి 4 సంఖ్యలు వేస్తే సరిపోతుందని, పోలింగ్ బూత్ లోకి సెల్ ఫోన్లు అనుమతించ బడవని, ఓటర్లను సరిగ్గా చెక్ చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

శిక్షణా కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు కల్పించాలని, శిక్షణకు వచ్చిన ప్రతి ఒక్కరి దగ్గర నుంచి ఫారం 12 వివరాలను సేకరించి వాటిని పకడ్బందీగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎం.ఈ.ఓ. సురేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు కేసీఆర్ భరోసా..





- తెలంగాణ గొంతుక బీఆర్ ఎస్ ఎంపీ లు ..
- అన్నదాతలను ఆదుకోవాలి..
- కల్లూరు లో జరిగిన రైతు భరోసా దీక్షలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, సండ్ర వెంకట వీరయ్య

**ఖమ్మం/ తల్లాడ కల్లూరు ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** కెసిఆర్ అన్నదాతలకు అన్ని విధాల అండదండలుగా ఉండి రైతుబంధుగా పేరుగాంచి, రైతులను అన్ని విధాలా ఆదుకున్నారని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎంపీ నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు పిలుపుమేరకు శనివారం కల్లూరు లో జరిగిన రైతు భరోసా దీక్షలో నామ పాల్గొని మాట్లాడారు .బీఆర్ఎస్ పార్టీ మాత్రమే రైతు పక్షాన నిలబడి ఉందని అన్నారు. పార్లమెంట్లో తెలంగాణ వాణి బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందని అన్నారు. అసమర్థ కాంగ్రెస్ పాలన వల్ల ప్రజలు తాగు ,తాగు నీరు అందక నరక యాతన అనుభవిస్తున్నారని అన్నారు .సరైన సమయంలో సాగునీటిని ఇవ్వ లేకపోవడం వల్ల పంటలు ఎండిపోయి తీవ్ర నష్టానికి గురయ్యారని చెప్పారు .ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, వారికి ఇస్తానన్న రూ. 500బోనస్ ను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు . పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎంపీలు రైతులకు అండగా ఉండి తీవ్రంగా వ్యతిరేకించడం జరిగిందని చెప్పారు .వాళ్ళ చట్టాలను కేంద్రం వెనక్కి తీసుకునేంత వరకు కొట్లాడడం జరిగిందని గుర్తు చేశారు . తెలంగాణ రాక ముందు ఉన్న పరిస్థితులు ప్రస్తుతం తెలంగాణలో ఉన్నాయని, ఆనాడు 25 లక్షల మంది దుబాయి, ముంబాయి వంటి సుదూర ప్రాంతాలకు వలస వెళ్లి కూలినాలి చేసుకునే వారని ,కేసీఆర్ సీఎం అయిన తర్వాత ప్రతి ఒక్కరూ వ్యవసాయం చేసి, పెద్ద ఎత్తున పంటలు పండించి సంతోషంగా జీవించారని అన్నారు. కానీ ఇప్పుడు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందని, పంటలు ఎండిపోయి, అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . సముద్రంలో వృధాగా కలుస్తున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం గోదావరి నీటిని 600 మీటర్ల పైకి తీసుకొచ్చి వదిలిపెట్టి తద్వారా రైతులకు సాగునీటిని అందించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని , ఇది ఒక చరిత్ర అన్నారు.కెసిఆర్ రైతు పక్షంగా ఉండడం వల్ల పెద్ద ఎత్తున పంటలు సాగు జరిగినాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు అన్ని ఒట్టి బూటకమని కొట్టి పారేశారు. కాళేశ్వరంపై తన పార్లమెంట్లో అనేక ప్రశ్నలు అడిగిన సందర్భం లో కేంద్రం స్వయంగా అవినీతి లేదని , ఎనభై వేల కోట్ల వరకు ఖర్చు చేశారని,తద్వారా సాగు, తాగునీరు అందిస్తున్నారని వివరించడం జరిగిందని నామ గుర్తు చేశారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ రైతు బిడ్డని ,రైతు కష్టాలు తెలిసిన మంచి మనిషి అని అన్నారు. పార్లమెంట్లో రైతు వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చినప్పుడు నామా ఎంపీలను సమీకరించి కేంద్రంపై పెద్ద ఎత్తున కొట్లాడి ఆ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేసిన పోరాట పటిమ గల నాయకుడని కొనియాడారు నామ ను మంచి మెజార్టీతో గెలిపించుకొని పార్లమెంట్ కు పంపించాలని రవిచంద్ర విజ్ఞప్తి చేశారు .ఇంకా ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్,నాయకులు పాలెపు రామారావు , వెంకటేశ్వరరావు దొడ్డ శ్రీనివాసరావు ,వెంకట లాల్ ,కొత్తూరు ఉమామహేశ్వరరావు , చారి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ,ఎంపీటీసీ లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# అసమర్థ కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాలి..





- రైతుకు అవమానాలు..
- రైతుకు బీఆర్ఎస్ ఒక్కటే భరోసా..
- కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షం..
- వైరా రైతు భరోసా దీక్షలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, మదన్ లాల్

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 6( అక్షరంన్యూస్):** అసమర్థ కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అడుగడుగునా అవమానాల పాలవుతున్నారని, బీఆర్ ఎస్ రైతన్నలకు సంపూర్ణ భరోసా కల్పిస్తుందని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. శనివారం వైరాలో జరిగిన రైతు భరోసా దీక్షలో నామ నాగేశ్వరరావు పాల్గొని, మాట్లాడారు. కేసీఆర్ పాలనలో ప్రోత్సకాలతో అన్నదాతలు సంతోషం గా ఉండి, పెద్ద ఎత్తున పంటలు పండించి, రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థానం లో ఉంచారని అన్నారు. రైతులను అన్ని విధాలా ఆదుకోవడం తో పాటు పుష్కలంగా సాగునీటి వసతి ని కల్పించి, సమయానికి పెట్టుబడి సాయాన్ని అందించడం వల్ల భారీగా పంట దిగుబడి వచ్చిందని అన్నారు. కేసీఆర్ హయంలో రైతన్నలు ఎంతో సుభిక్షంగా ఉన్నారని అన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో అన్నీ కష్టాలే పడుతున్నారని, సాగునీరు లేక నోటికాడికి వచ్చిన పంటలు కళ్ళ ముందే ఎండి పోతుంటే రైతుల కళ్ళ నీళ్లపర్యంతమయ్యారని,చేసిన అప్పులు తీరే మార్గం లేక ప్రభుత్వం అడుకోకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న దుస్థితి నెలకొన్నదని అన్నారు. గతంలో ఎన్నడూ ఈ దుస్థితి లేదన్నారు. కాళేశ్వరం కట్టి, 600 మీటర్ల పైకి గోదావరి నీళ్లు తెచ్చి, సాగు నీరందించిన చారిత్రక సీఎం కేసీఆర్ అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ ఎస్ ఎంపీ లు గెలిస్తేనే పార్లమెంట్ లో తెలంగాణా వాణి వినపడుతుందని అన్నారు. ఒక్క బీఆర్ఎస్ ఎంపీ లుంటేనే రాష్ట్రాన్ని కాపాడగలుగుతారని పేర్కొన్నారు. ప్రజలు ఆలోచనలో పడ్డారని, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపించాలని అన్నారు. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రైతు బిడ్డ నామ అని, గ్రామంలో పుట్టి, రైతు కష్టాలు దగ్గరగా చూశారని, పోరాట పటిమ గల ఎంపీ నామ అన్నారు. కేంద్రం రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకువస్తే ఎంపీ లను సమీకరించి, పార్లమెంట్ లో పోరాడి, వాటిని అడ్డుకున్న నాయకుడు నామ అని కొనియాడారు. నామ గెలిస్తేనే జిల్లా గొంతుక పార్లమెంట్ లో వినిపిస్తుందని, మన హక్కులు కోసం గర్జిస్తుందని అన్నారు. పార్టీ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్ మాట్లాడుతూ ఇప్పుడు పరిస్థితుల్లో నామ గెలుపు అనివార్యం అన్నారు. నామ గెలిస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ దుష్ట పాలనను ప్రజలు అర్థం చేసుకున్నారని, కసితో ఉన్నారని, ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. నామ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బానాల వెంకటేశ్వరరావు, వనమా విశేశ్వరరావు, సీతారాములు, టౌన్ పార్టీ నాయకులు, మండలాల నాయకులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, బూత్ స్థాయి నాయకులు తదితరులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిరుపేదలకు పంపిణీ చేసిన భూములను ఆపడంలో మతలబ్ ఏంటి...?

- కేటాయించిన అధికారే అడ్డుకోవడం వెనుక రహస్యం ఏంటీ...?
- గత ప్రభుత్వం కేటాయించింది..ఈ ప్రభుత్వం ఆపమంటుంది..దీని వెనుక ఆంతర్యం ఏంటి...??









**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 6/అక్షరం న్యూస్:** విలేజ్ కేసముద్రం శివారులోని 399 గల సర్వే నంబర్ లోని అసైన్డ్ భూమిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లను నిర్మించుకోవాలని ఇండ్ల పట్టాలను పంపిణీ చేసింది.నాడు కేటాయించిన రెవెన్యూ అధికారి నేడు అడ్డుకోవడంలో మతల బేంటి...? గత ప్రభుత్వం కేటాయించిన భూములను ప్రస్తుత ప్రభుత్వం ఆపడం వెనుక అంతర్యం ఏంటి..? వీటన్నిటికీ రాజకీయ నాయకుల ఒత్తిడేలే కారణమా అంటే అవుననే చెప్పాలి.కేసముద్రం మండలం భుక్యారాం తండాలోని 399 సర్వే నెం.లోని 32 గుంటల అసైన్డ్ భూమిని 45 మంది నిరుపేదలకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసింది.అయితే పట్టాలు పొందిన లబ్ధిదారులు అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంలో ఇండ్లను నిర్మించుకోవచ్చని అట్టి స్థలంలో ఎలాంటి నిర్మాణాలను చేపట్టలేదు.దీంతో సాధారణ ఎన్నికలలో గత బిఆర్ఎస్ పార్టీ ఓటమిని చవిచూసింది.తరువాత నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలను పొందిన లబ్ధిదారులకు హద్దులను నిర్ణయించాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపడంతో లబ్ధిదారులందరూ స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు లబ్ధిదారులకు స్థలాలను కేటాయించి హద్దులను ఏర్పాటు చేయడం జరిగింది.దీంతో లబ్ధిదారులలోని కొందరు తమకు కేటాయించిన భూములను చదును చేసుకుని ముగ్గు పోసి పునాదులను తీశారు.కానీ కేటాయించిన రెవెన్యూ అధికారే ఎటువంటి కారణాలు తెలపకుండా ఇంటి నిర్మాణాలను చేయవద్దని కింది అధికారులతో పనులను నిలిపి వేయిస్తున్నాడు.గత ప్రభుత్వం నిరుపేదలకు కేటాయించిన స్థలాలను ఈ ప్రభుత్వం అడ్డుకోవడం వెనుక విస్మయాన్ని గురిచేస్తుంది.అప్పుడు స్థలాలను కేటాయించి హద్దులను నిర్ణయించిన రెవెన్యూ అధికారే నేడు పనులను ఆపడం వెనుక కారణాలు ఏంటని విమర్శలు వినిపిస్తున్నాయి.పేద ప్రజల పక్షాన విధులు నిర్వహించాల్సిన అధికారులే రాజకీయ నాయకులకు కొమ్ముకాస్తూ వారు చెప్పిందల్లా గంగిరెద్దుల తలలూపుకుంటూ చేయడం విమర్శలకు తావిస్తోంది. అధికారుల తీరు వల్ల నిరుపేదలు నష్టపోవాల్సిన దుస్థితి నెలకొంది.ఇండ్ల పట్టాలను పొందిన లబ్ధిదారులు తమకు కేటాయించిన స్థలాలలో పనులు చేసుకునేలా స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.గత ప్రభుత్వం ధనికులకు ఇండ్ల పట్టాలను కేటాయించినట్లయితే వారి పట్టాలను మాత్రం నిలిపివేయాలే కానీ అప్పు చేసుకుని రూపాయి రూపాయి కూడా పెట్టుకుని ఇంటి నిర్మాణాలను చేపడుతున్న పేదవారి పొట్టను కొట్టొద్దని ఈ సందర్భంగా లబ్ధిదారులు అధికారులను వేడుకుంటున్నారు...

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ ఎస్సై




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 6 అక్షరం (క్రైమ్ ప్రతినిధి):** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ఎస్సై రంజిత్ 20 రూపాయలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. రైటర్ విక్రమ్ కు కూడా ఇందులో పాత్ర ఉందని ఏసీబీ అధికారులు ఇద్దరిని విచారిస్తున్నారు. సామాన్య మానవుడు న్యాయం కొరకు దేవాలయం లాంటి పోలీస్ స్టేషన్కు వెళితే చెయ్యి తడుపుతే తప్ప పని కాదన్నా చందంగా కొంతమంది అధికారులు దిగజారుడుతనానికి పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ బాధితుడు న్యాయం కోసం మాదాపూర్ పోలీస్ స్టేషన్కు వెళితే బాధితుడు వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు, మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ సెక్టార్కు ఎస్సైగా పనిచేస్తున్న రంజిత్ వద్దకు ఓ బాధితుడు ఇటీవల తనకు న్యాయం చేయాలంటూ వచ్చాడు, అయితే కొంత మొత్తంలో డబ్బులు ఇస్తేనే కానీ పని జరగదని తెలిపాడు, అప్పటికే కొంతమేర డబ్బులు ముట్టజెప్పిన నేపథ్యం... మిగతా బ్యాలెన్స్ శనివారం బాధితుడు రైటర్ విక్రమ్ కు ఇస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రంజిత్, రైటర్ విక్రమ్ ను ఏసీబీ అధికారులు విచారిస్తున్నట్లు ఏసీబీ డిఎస్పి ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు.

## 9న ఎన్టిపిసిలో ఉగాది కవి సమ్మేళనం

**జ్యోతి నగర్ ఏప్రిల్ 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఎన్టిపిసి రిక్రియేషన్ క్లబ్ జ్యోతిక ఆధ్వర్యంలో ఈ నెల 9న పంచాంగ శ్రవణం కవి సమ్మేళనం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు శ్రీ వెంకటేశ్వర హరిహర దేవాలయంలో ఈసారి కవి సమ్మేళనం ఉదయం పదిగంటలకు ఏర్పాటు చేశారు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన కవులు కవయిత్రులు పాల్గొనాలని రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి రాజనర్సయ్య కోరారు. స్నేహ సాహితీ అధ్యక్షులు ఏలేశ్వరం వెంకటేష్ వర్లు ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహిస్తామని చెప్పారు

## కేబుల్ బ్రిడ్జిపై సెల్ఫీలు దిగడం ప్రాణాంతకం

- "యువతలో మార్పు రావాలి ఇనిస్పెక్టర్ మల్లేష్"





**శేరిలింగంపల్లి ఏప్రిల్ 6 అక్షరం క్రైమ్ ప్రతినిధి:** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీగా ఉండే కేబుల్ బ్రిడ్జిపై సెల్ఫీలు దిగడం ప్రాణాంతకంగా మారుతుంది. ఇందుకోసం పోలీసులు తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇవ్వడం లేదు. ఫలితంగా ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి. కేబుల్ బ్రిడ్జిపై అర్ధరాత్రి జరిగిన ఘటనలో ఒక యువకుడు ప్రాణాలు కోల్పోగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయ. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి 12.30 గంట సమయంలో మాదాపూర్ కేబుల్ బ్రిడ్జిపై ఈ ఘటన జరిగింది. హిట్ అండ్ రన్ ఘటన సర్వత్రా ఆందోళన కలిగిస్తున్నాయి. కేబుల్ బ్రిడ్జి పై ఫోటోలు దిగుతున్న ఇద్దరు యువకులు అనిల్, అజయ్ లను వేగంగా వచ్చిన ఇన్నోవా కారు ఢీకొట్టింది. అనిల్ శరీరం పై నుంచి కారు దూసుకుపోయింది. మరో వ్యక్తి అజయ్ స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనలో అనిల్ ను పోలీస్ వాహణంలోనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన ఇన్నోవా కారు నెంబర్ ఏపీ 28 డి వి 7999 ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కారు యజమాని వెంకట్ రెడ్డి వద్ద కారు తీసుకొని నడిపించిన వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం తాగి వాహనం నడిపించారా లేదా రక్త నమూనాలు పరీక్షించిన తర్వాతే తెలుస్తుందని ఇన్స్పెక్టర్ మల్లేష్ చెప్పారు.

**"కేబుల్ బ్రిడ్జి పై సెల్ఫీలు వద్దు: ఇన్స్పెక్టర్ మల్లేష్"**

కేబుల్ బ్రిడ్జి పై సెల్ఫీలు నిషేదించినట్లు ఇన్స్పెక్టర్ మల్లేష్ చెప్పారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కేబుల్ బ్రిడ్జి వంతెన పై నడిరోడ్డు మీద వాహనాలు నిలిపి ఉంచడం, సెల్ఫీలు దిగడం పూర్తిగా నిషేదించాం. ఇందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బ్రిడ్జి వంతెనకు ఇరువైపులా ఉన్న గోడ ఎత్తు పెంచాలని జిహెచ్ఎంసి అధికారులకు కోరామన్నారు. ఎత్తు పెంచడం వలన బ్రిడ్జి పైనుంచి దూకి ఆత్మహత్యలు నివారించడంతోపాటు సెల్ఫీలు తీసుకునే సమస్య తీరుతుందని అన్నారు. మాదాపూర్ కేబుల్ బ్రిడ్జి ఆత్మహత్యలకు కేంద్రంగా మారుతుంది. ఇందుకోసం ప్రత్యేక చర్యలు చేపడతామని ఇన్స్పెక్టర్ వివరించారు.

## ఛలో తుక్కుగుడా..జన జాతరకు కదిలిన ప్రజానికం

- వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్




**శేరిలింగంపల్లి ఏప్రిల్ 6 అక్షరం ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి అశేష జనావాహినితో జన జాతరకు కదిలిన ప్రజానికం తుక్కుగుడా రాజీవ్ గాంధీ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించనున్న భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించనున్న పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టో శుభ సందర్భంగా ఏర్పాటు చేసిన తుక్కుగుడా సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో తరలిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ సైన్యం. జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించిన చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ గడ్డ నుంచి భవిభారత్ ప్రధాని రాహుల్ గాంధీ దేశ స్థితిగతులను మార్చేందుకు ముందుకు సాగుతున్నారని, ఈ గడ్డ నుంచే పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటిస్తుందడం చాలా గర్వకారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అమ్మ ఆదర్శ కమిటీలకు విధులు భాధ్యతలపై అవగాహన



**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్06(అక్షరం న్యూస్):** శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ యాదగిరి,ఎంఈఓ కేవిఎన్ రెడ్డి,డిపిఎం వంగ రవిందర్,పిఆర్ ఏఈ యాదగిరి,ఎపిఎం చెన్నబోయిన కుమారస్వామి ల ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న గ్రామైక్యా సంఘాల అధ్యక్షులు అమ్మ ఆదర్శ కమిటీలకు విధులు భాధ్యతల పై అవగాహన కల్పించారు.ఎంఈఓ కేవియన్ రెడ్డి మాట్లాడుతూ...ప్రస్తుతం పాఠశాల ఎస్ఎంసి కమిటీలను ప్రభుత్వం రద్దు చేసిందని,వాటి స్థానం లో గ్రామైక్య సంఘాల అధ్యక్షులను పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గా,ప్రధానోధ్యాయులు కన్వీనర్ గా ఉండి,ఇరువురి పేరుతో జాయింట్ బ్యాంకు ఖాతా సోమవారం వరకు పూర్తి చేయాలని,పాఠశాలల్లో మౌలిక వసతులను గుర్తించి పనులు కూడా చేసుకోవడానికి పాఠశాలలకు కొన్ని నిధులు మంజూరు అయ్యాయనీ,తాగు నీరు,మరుగుదొడ్లు,ఎలక్ట్రిసిటీ అత్యవసర పనులు గుర్తించి పూర్తి చేసుకోవాలని,పాఠశాల లో విద్యార్థులకు యూనిఫాం లు కుట్టిచ్చే బాధ్యత కూడా ఉందని,పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచి, డ్రాపౌట్స్ లేకుండా చేయాలని అన్నారు.ఇక్కడ ప్రధానో పాధ్యాయులు సత్యనారాయణ,సిసి లు దేవేందర్,రమేశ్,పర్శరాములు,శ్రీనివాస్ రెడ్డి,జమున,సిఓ కిశోర్ గ్రామైక్య సంఘాల అధ్యక్షులు,ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలి

- అధిక ఫీజులు వసూలు చేస్తున్న కార్పోరేట్ కళాశాలలకు ఇంటర్ బోర్డు అడ్డుకట్ట వేయాలి.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్



**కరీంనగర్/సైదాపూర్,ఎప్రిల్06(అక్షరం న్యూస్):** జిల్లాల్లో ప్రైవేట్ జూనియర్ కళాశాలలలు ఇంటర్ బోర్డు నిబంధనలు పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ముందస్తు అడ్మిషన్లు,వేసవి తరగతులు నిర్వహిస్తున్నారని, జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు వెంటనే ప్రైవేట్ జూనియర్ కళాశాలల ఆగడాలు అరికట్టాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాలల ముందు ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రయివేట్ జూనియర్ కళాశాలలు ఎటువంటి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా వివిధ కోర్సుల పేరు మీద,పండగల పేరుమీద, వివిధ ఆకర్షణీయమైన పేర్లు పెట్టి విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ ఫీజుల రాయితీ ఇస్తామంటూ ఇష్టానుసారంగా అడ్మిషన్లు చేపడుతున్నా జిల్లా ఇంటర్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికే కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులకు ఇంకా ఫలితాలు రాకముందే రెండవ సంవత్సరం తరగతులు నిర్వహిస్తూ,ఒక్కో విద్యార్థి నుండి యాభై శాతం ఫీజులు వసూలు చేస్తున్నారనీ, ఎటువంటి విద్యాప్రమాణాలు పాటించకుండా ఇరుకు గదులలో తరగతులు నిర్వహిస్తున్నారని జిల్లా వ్యాప్తంగా నిబంధనలు పాటించని జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని రామారపు వెంకటేష్ డిమాండ్ చేశారు.

## పారిశుధ్య లోపంతో కాలనీ వాసులకు ఇబ్బందులు



**మద్నూర్ /ఏప్రిల్ 06 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలోని పోచమ్మ కాలనీ లో పైంప్ లైన్ పగిలి బురదమయంగా ఏర్పడి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న పంచాయతీ వారు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు తమ యొక్క ఆవేదనను తెలియ జేయడం జరిగింది. శనివారం రోజున పోచమ్మ కాలనీ లో రోడ్డుపైన నీరు నిల్చి ఉండటం తో ఆ ప్రాంతమంతా బురమయంగా మారడం జరిగింది. పక్కకు ఉంటున్న ఇండ్లలో మురికి వాసనా, దోమల బెడ్ దతో చిన్న పిల్లలు, పెద్దలకు ఆరోగ్య సమస్యలు ఏర్పడుతున్నాయాని తెలియజేయడం జరిగింది. ఈ దారి గుండా నడవటానికి అనేక ఇబ్బందులు,పారిశుధ్య లోపంతో కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ విషయం పంచాయతీ సెక్రెటరీ, గ్రామ కారోబారి దృష్టికి తీసుకోవెల్లిన సమస్యను పరిష్కరించకుండా ప్రజల యొక్క విన్నపలను చూసి చూడనట్టు వ్యవహారం నడుపించడం జరుగుతుందని తెలిపారు. శనివారం రోజున పంచాయతీ కారోబారికి పారిశుధ్యం లోపం పరిష్కరించాలని కోరిన పట్టించుకోకపోతున్నానరని కాలనీ వాసులు తెలియ జేయడం జరుగుతుంది. విధుల పట్ల నిర్లక్ష్యం గ్రామ అభివృద్ధి, పారిశుధ్యం, పరిశుభ్రత పై దృష్టి సారించక పలు కాలనీలలో మురికి కాలువల నీటితో ప్రజల ఆరోగ్య సమస్యలు తలెత్తు తున్నాయని గ్రామ ప్రజలు తమ యొక్క ఆవేదనను తెలియ జేయడం జరుగుతుంది. ఇప్పటికైనా మండల, జిల్లా అధికారులు గ్రామ పంచాయతీలలో ప్రజల యొక్క సమస్యలు, సమయ పాలన పాటించే విధంగా పంచాయతీ సిబ్బంది కార్యనిర్వహణ నిర్వహించ్చేటట్లు దృష్టి వహించాలని గ్రామ ప్రజలు కోర్తున్నారు.

## సింఎం చిత్రపటానికి పాలాభిషేకం



**మద్నూర్ /ఏప్రిల్ 06(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గ్రామంలో లింగాయత్ వర్గస్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. శనివారం రోజున గ్రామానికి చెందిన లింగాయత్ వర్గస్థులు కాంగ్రెస్ ప్రభుత్వం లింగాయత్ కార్పొరేషన్ ఏర్పార్చడం తో హర్షం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన నిదర్శనం అని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ఇప్పటి వరకు లింగాయత్ వర్గస్థుల కోసం చేసిన సంక్షేమం ఒకటి కూడా లేదని తెలిపారు. కేంద్రంలో ఉన్నటువంటి బీజేపీ ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకు కొరకు ప్రజలకు మధ్య పెట్టి ఓట్లను రాబట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. లింగాయత్ అభివృద్ధి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం కావడం జరిగిందని తెలిపారు. గతంలో లింగాయత్ వర్గస్థులకు బిసి - డి రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం మరియు అప్పటి జహిరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ మూలంగా లింగాయత్ లకు బిసి రిజర్వేషన్ కల్పించిన విషయాన్నీ లింగాయత్ వర్గస్థులు మర్చిపోలేరని ముక్తాకంఠం తో తెలియ జేశారు. ఇప్పుడు కూడా జహిరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ శెట్కార్ కృషి మూలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తో లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుచేయడం హర్షదగ్గ విషయం అని తెలిపారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా లింగాయత్ వర్గస్థులు కాంగ్రెస్ పార్టీకి మద్దతు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహేష్ గ్రామ లింగాయత్ వర్గస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ జనతాపార్టీ 44వ ఆవిర్భావం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్06/అక్షరం న్యూస్:** మండల పరిధిలో అయిజ భారతీయ జనతాపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్నీ ఘనంగా నిర్మించడం జరిగింది. బిజెపి జెండాను ఆవిష్కరించడం జరిగింది.(ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల అధ్యక్షులు నరసింహా శెట్టి మరియు గోపాలకృష్ణ మాట్లాడుతూ,. దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్నటువంటి, భారతీయ జనతాపార్టీలో కార్యకర్తగా వున్నందుకు మేము గర్విస్తున్నము. నన్ను నా దేశాన్ని గర్వపడేలా చేస్తున్నటువంటి మన ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ, నా భారతీయ జనతాపార్టీ.శనివారం 44 ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా ఈరోజు 66వ పోలింగ్ భూత్ లలో టిఫిన్ బైఠక్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. నాగర్ కర్నూల్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అయిజ పట్టణ ప్రధాన కార్యదర్శి కంపాటి భగత్ రెడ్డి,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటేష్ యాదవ్, జిల్లా చేనేత సెల్ కో-కన్వీనర్ బండ శివన్న, అయిజ పట్టణ ఉపాధ్యాక్షులు లక్ష్మణ్ గౌడ్,66 భూత్ అధ్యక్షులు గడి రఘు, ఇబ్రహీం, అయిజ పట్టణ మైనార్టీ మోర్చా అధ్యక్షులు షరీఫ్, భీమేష్ మరియు క్రియాశీలక కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకి

# ఐఎన్‌టీయుసి సంపూర్ణ మద్దతు...

- ఐఎన్టీయూసీ జాతీయ నేత బాబర్

**జ్యోతి నగర్ పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీని భారీ మెజారిటీతో గెలిపించాలని ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బాబర్ సలీం పాషా పిలుపునిచ్చారు. ఎన్టిపిసి టౌన్షిప్ లోని గుర్తింపు యూనియన్ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ హవా కొనసాగుతున్నదని దేశవ్యాప్తంగా కూడా ఇండియా కూటమి విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ బిజెపిని ఓడించాలని కార్మిక హక్కులు తాకట్టుపెట్టి అదాని అంబానీలకు పరిశ్రమలు ధార దత్తత చేస్తూ కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నారని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ ప్రైవేటు వారి లాభాల కోసం తాపత్రయపడే బిజెపిని గద్దె దించాలని అన్నారు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని కార్మికులంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. 1989 నుంచి పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడుగా ఉన్న గడ్డం వెంకటస్వామి ఎరుల కర్మగారాన్ని మూతపడకుండా కాపాడాలని అన్నారు. కాయల పడిన సింగరేణి లాభాల బాటలోకి తెచ్చారని ఆయన గుర్తు చేశారు రాజకీయ పురుడు మాజీ కేంద్రమంత్రి కాక వెంకటస్వామి మనవడు గడ్డం వంశీని రామగుండం ప్రజలు ఆదరించాలని అన్నారు ఎన్టిపిసి లోని కాంట్రాక్ట్



కార్మికులు ఉద్యోగులు అధికారులు అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటామని వారి పరిపాలన పట్ల ప్రజల్లో పెద్ద ఎత్తున ఆదరణ కొనసాగుతుందని అన్నారు ఈ విలేకరుల సమావేశంలో ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ నాయకులు ఏ రాజేశ్వర్ వేముల కిష్టయ్య రమేష్ రాజేశం బానేశ్వర్ మహబూబ అలీ కాంట్రాక్ట్ కార్మిక సంఘ నాయకులు భూమళ్ళ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# నెల నెలా మెడికల్ క్యాంపు నిర్వహణలో మరో ముందు అడుగు...

- త్వరలో జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం...

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** ప్రతి నెలా తప్పకుండా గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నగర పుర ప్రముఖులు బీమవరుపు పుల్లారావు తెలిపారు.శనివారం మంచికంటి భవన్ లో సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బివికె ) ఆధ్వర్యంలో బిపి, షుగర్ , ఫిట్స్ మెడికల్ క్యాంపు విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన నున్నా నాగేశ్వరరావు , బీమవరుపు పుల్లారావు లు మాట్లాడుతూ మనిషి జీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టి తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు, ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపు లో మరింతగా రానున్న కాలంలో వైద్య సేవలు అందించడం కోసం తగిన ప్రయత్నాలు నడుస్తున్నాయి అని,
ఈ నేపథ్యంలో ఈ ఉచిత క్యాంపు నిర్వహణ మరింతగా మెరుగు పరచడానికి త్వరలో వైరా రోడ్ లో జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం చేయబోతున్నట్లు తెలిపారు. ప్రముఖ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ సంస్థలో నిర్వహణలో వున్న వివిసి ,బివికె



ఆధ్వర్యంలో ఈ మెడికల్ షాపు నడుస్తుంది అని పేర్కొన్నారు. ఏప్రిల్ , లేదా మే నెలలో మెడికల్ షాపు ప్రారంభం అవుతుంది అని, ప్రతి రోజూ పేషెంట్లకు మెడికల్ షాపు అందుబాటులో వుండటం ఫలితంగా ప్రజలకు మరింత తక్కువ ధరలకు మందులు పంపిణీ చేస్తామని తెలిపారు . ఈ సందర్భంగా ప్రముఖ హార్ట్ డాక్టర్ హర్ష తేజ నిర్వహణలో 100 మంది పేషెంట్లకు ఉచితంగా ఏకో టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరిక్షలు, చెవి ముక్కు గొంతు పరిక్షలు పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి , షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్, కంటి డాక్టర్ ఈవై లావణ్య ప్రముఖ డాక్టర్లు సి.భారవి, కొల్లి.అనుదీప్, రావిళ్ళ.రంజిత్ , పి.సుబ్బారావు , జెట్ల.రంగారావు , డాక్టర్ విజయ్ , మరియు బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై.శ్రీనివాసరావు, బోడపట్ల.సుదర్శన్, శివనారయణ, నర్రా.రమేష్, రామారావు, పి.వాసు, అఫ్జల్, గుమ్మడి బిక్షం, పి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుని అరెస్టు రిమాండ్‌కు తరలింపు..

- నిందితుడని చాకచక్యంగా పట్టుకున్న పట్టణ ఇన్చార్జి సీఐ. శ్రీనివాస్

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 06 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఈనెల రెండో తేదీన జరిగిన సిర్రం మహేష్ హత్య కేసులో నిందితుడైన దర్ర తిరుపతి నీ శనివారం రోజు అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపడం జరిగింది. వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సిర్ర మహేష్ కి గత 12 సంవత్సరాలు క్రితం పద్మతో వివాహం జరగగా వీరికి ఇద్దరు కూతుర్లు కలరు గత మూడు సంవత్సరాల క్రితం భార్యాభర్తల మధ్య గొడవలతో భార్యతో విడిపోయి ప్రస్తుతం సిర్రం మహేష్ ఒంటరిగా ఉంటున్నాడు గత సంవత్సరం నర నుండి మహేష్ వేములవాడలో బిల్డింగ్ మేస్త్రిల దగ్గర కూలీ గా పని చేస్తూ జీవిస్తున్నాడు గత ఆరు నెలల నుండి భగవంతరావు నగర్కు చెందిన బుట్టి శ్రీనివాస్ యొక్క రేకుల రూమ్ లో కిరాయికి ఉంటూ కూలీ పనులు చేసుకుంటున్నాడు కాగా భగవంతు రావు నగర్ కి చెందిన ధర్ర తిరుపతి కూడా బిల్డింగ్ మేస్త్రీల దగ్గర కూలీగా పని చేస్తూ సిర్రం మహేష్ తో స్నేహం ఏర్పడింది గత నాలుగు నెలల నుండి సిర్రమ్ మహేష్ యొక్క రూమ్ లో దర్ర తిరుపతి ఉంటున్నాడు కాగా తిరుపతి కూడా ఒంటరి జీవితం గడుపుతున్నాడు ఇతనికి పెళ్లయి గొడవలతో భార్య చాలా రోజుల క్రితం వదిలిపెట్టి వెళ్ళిపోయింది శిర్రం మహేష్ రూమ్ లో వుంటున్నందుకు కిరాయి డబ్బులు తిరుపతి ఇవ్వడం లేదు. కిరాయి లేకుండా ఫ్రీ గా ఉంటున్నాడని సీర్రం మహేష్ దర్రా తిరుపతిని రోజు సూటి పోటి మాటలతో వేధిస్తున్నాడు. రూమ్ వుడ్చమని వంట చెయ్యమని తాగుడు ఎక్కువ అవుతుందని పని చేస్తలేవ్ ఎందుకని నిన్ను రూమ్ లో వుందనివ్వకుంటే నువ్వు ఫూట్ పాత్ మీద బతకాల్సి వస్తుందని రోజు మానసికంగా వేదించడంతో అతని వేదింపులు బుట్టి శ్రీనివాస్ కి చెప్పుకుంటూ దర్ర తిరుపతి బాధపడుతుండే వాడు. మహేష్ తిరుపతిని




అపుడపుడు మిగతా కూలీల ముందు చులకనగా మాట్లాడేవాడు. అట్టి విషయం మనసులో పెట్టుకొని తిరుపతి మహేష్ ని ఎలాగైనా చంపాలని ఉద్దేశం తో తేదీ 01.04. 2024 రోజున రాత్రి మహేష్ రూమ్ కి వెళ్ళి మృతునికి బాగా మద్యం త్రాగించి మృతుడు మద్యం మత్తులో ఉండగా నిందితుడు పెద్ద సిమెంట్ బండరాయి తీసుకువచ్చి మృతుని ముఖంపై పలుమార్లు కొట్టి చంపి అక్కడి నుండి పారిపోయినాడు. శనివారం నమ్మదగిన సమాచారం మేరకు నిందితున్ని చెక్కపల్లి రోడ్డు లో సబ్ష్టేషన్ దగ్గర వేములవాడ ఇంచర్గ్ సిఐ శ్రీనివాస్. తమ సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా పట్టుకుని క్రైం సీన్ రీ కన్స్ట్రక్షన్ చేసి అక్కడ పొదల్లో దాచిన రక్తపు మరకలు గల నిందుతుని బట్టలు మరియు హత్యకు ఉపయోగించిన సిమెంట్ బండరాయిని స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్ కు తరలించినామని వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారీ తెలిపారు. కార్యక్రమం లో ఇంచార్జి సిఐ శ్రీనివాస్, ఎస్ఐ. అంజయ్య. పాల్గొన్నారు.

# స్థానికంగా ఉండరు ప్రజల సమస్యలు తీర్చారు






**మద్నూర్ / ఏప్రిల్ 06(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** గ్రామలు అభివృద్ధి గా పారిశుధ్యంగా ఏర్పాడాలన్నా ప్రజల యొక్క సమస్యలు పరిష్కారాలు కావాలన్నా గ్రామ పంచాయతీ కార్య నిర్వహణ అధికారుల పాత్ర చాలా ముఖ్యం. మద్నూర్ మండలం మెనూర్ గ్రామ పంచాయతీ పరిస్థితులు అదోరకంగా ఉంటున్నాయి అని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు . గ్రామంలో ఏ సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా గ్రామ పంచాయతీ కి వేల్లి తమ యొక్క గ్రామ సమస్యలు తెలియ జెస్తారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం తో ప్రజలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. గ్రామ పంచాయతీ కార్యనిర్వహణ లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పంచాయతీ కారోబారి పాత్ర కీలకంగా ఉంటాది. వీరు కూడా సమయ పాలన పాటించుకోకపోవడం ఏదో ఇలా అచ్చి ఆలా వెళ్లి పోవడం మాకు ఎవరు అడుగే వారు ఉన్నారని తమ ఇష్ట రీతంగా విధులు నిర్వహించడం తో ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం కాకా నానా తంటలు గ్రామ ప్రజలు పడుతున్నారు. మెనూర్ గ్రామంలో పోచమ్మ గల్లీలో బొర్ పైంప్ పలిగిరి నీరు కాలనీ లో వృధాగా వెళ్లి అక్కడ పారిశుధ్య లోపం బురదమయంగా ఏర్పడటం తో కాలనీ వాసులకు రాకపోకలకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని కాలనీ వాసులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీ సెక్రటరీ కి స్థానికులు ఫోన్ చేసిన పట్టించుకోకపోవడం, స్థానికంగా ఉన్న కారోబారి దృష్టికి పారిశుధ్య సమస్యలు తెలియ జేసినా పట్టించుకోకుండా వ్యవహారం కొనసాగించడం జరుగుతుందని కాలనీ వాసులు వాపోతున్నారు. పోచమ్మ గల్లీ వాసులు సెక్రెటరీ ఫోన్ లేపకపోవడం తో స్వయంగా గ్రామ పంచాయతికి వెళ్లిన శనివారం రోజున 11:00 గంటలకు గ్రామ పంచాయతీ కి తాళం వేసి ఉన్న దృశ్యం కాలనీ వాసులకు స్పష్టంగా ఏర్పడటం జరిగింది. సమయ పాలన పాటించకపోవడం, ఉన్నత అధికారుల దృష్టి లేకపోవడం తో గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న వారు తమ ఇష్టం అనుసరంగా డ్యూటీలకు వచ్చి వెళ్తున్నారని కాలనీ వాసులు తమ యొక్క ఆవేదనను తెలియజేయడం జరిగింది. ఉన్నత అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యక అధికారులు పంచాయతీ సిబ్బంది విధుల సమయం పూర్తి స్థాయిగా అందుబాటులో ఉండేటట్లు గ్రామ ప్రజల యొక్క సమస్యలు, ఫిర్యాదులను పర్షిలించి ప్రజలకు గ్రామ పంచాయతీ ద్వారా సేవాలు అందె విధంగా దృష్టి వహించాలని పోచమ్మ కాలనీ వాసులు కోర్తున్నారు.

## జన జాతర సభకు భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/(అక్షరం న్యూస్) ఏప్రిల్ 6:** హైదరాబాదు లో ని తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో శనివారం సాయంత్రం జరిగే తెలంగాణ జన జాతర బహిరంగ సభకు మండలం నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. తరలి వెళ్లిన వారిలో మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవి, ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్, లింగాల జగదీష్ చందర్ రెడ్డి, గాదె మహేందర్ రెడి, గంగిడి నరసింహారెడ్డి,పేర్ని రవి, చీమలపాటి రవీందర్ జి, గాదే రమేష్, కడారి రవి, నీలం యువరాజ్, రంగు రాజు, వెంకటేశ్వర్లు, ఇబ్రహీం పాష, వెంకట్ నాయక్, ఉడుత గోపాల్, చెంచు రమేష్,శ్రావణ్, వడ్లకొండ శివప్రసాద్, రంగు రాజు తదితరులు ఉన్నారు.

## జనమంతా జాతరకు...

- పాలేరు నుంచి వందలాదిగా తుక్కుగూడ తరలిన కాంగ్రెస్ శ్రేణులు..
- జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన దయాకర్ రెడ్డి



**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం రూరల్: కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టో విడుదల కోసం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన జన జాతర బహిరంగ సభకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు, జనం భారీగా తరలి వెళ్లారు. నాలుగు మండలాల్లోని దాదాపు అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు, ప్రజలు వందలాదిగా బస్సుల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ ర్యాలీని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా జాతీయ మేనిఫెస్టో విడుదల కానుందని, ఇందిరమ్మ రాజ్యంలో దేశ వ్యాప్తంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందబోతున్నాయని అన్నారు. గతంలో తుక్కుగూడ సభానంతరం నిరంకుశ బీఆర్ ఎస్ కు బీటలు వారాయని, ఇప్పుడు ఈ సభానంతరం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అంతా జాగ్రత్తగా వెళ్లి... క్షేమంగా స్వస్థలాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- అశోకనగర్ లో క్షేత్ర స్థాయిలో నీటి సరఫరా తీరును పరిశీలించిన కలెక్టర్



**వరంగల్ జిల్లా /ఖానాపూర్ మండలం ఏప్రిల్ 6 అక్షరం న్యూస్:** వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఖానాపూర్ మండల పరిధిలోని అశోకనగర్ లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా వ్యవస్థను జిల్లా పంచాయతీ అధికారి కల్పన, మండల ప్రత్యేక అధికారి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, లతో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో చివరి ఇంటి వరకు త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరగాలన్నారు. గ్రామంలో ప్రజలను నీటిసరఫరా తీరును అడగగా సంతృప్తి వ్యక్తం చేశారు. బోర్‌వెల్స్, చేతి పంపుల పనితీరుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ మిషన్ భగీరథ తాగునీటి సరఫరా అనివార్య కారణాల వలన నిలిచిపోతే ప్రత్యామ్నాయంగా తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మరమ్మతులకు గురైన బోర్లు, చేతి పంపులను వెంటనే బాగుచేయించాలని సూచించారు. సర్పంచులు లేనందున ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు సందర్శించి తాగునీటి ఎద్దడి రాకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని సూచించారు.

## మారెళ్ళ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో జన జాతర తుక్కుగూడ బహిరంగ సభకు తరలివెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు..




**ఖమ్మం / తల్లాడ, ఏప్రిల్ 6, (సీకే న్యూస్):** హైదరాబాదులోని జన జాతర తుక్కుగూడ బహిరంగ సభకు తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గోపాలపేట గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో జండాను మారెళ్ళ మల్లికార్జున రావు తో పాటు మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఇంచార్జ్ తాళ్ల వెంకటేశ్వర్లు జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధారా ఫ్రాన్సిస్, కొంగల లక్ష్మయ్య, గొడ్ల రవి, గొడ్ల ప్రసాద్, గొడ్ల కోటి, ఇసనపల్లి బాబు, కొత్తపల్లి విజయ్, గొడ్ల రాకేష్, బోల్లేపోగు నరసింహారావు, గొడ్ల ప్రభాకర్ రంగ,కొత్తపల్లి వెంకటయ్య, కందుల రామకృష్ణ, రెంటపల్లి రాంబాబు, నరేష్,కొంగల యాకోబు, అన్నమయ్య, జనార్దన్, తిరపత రావు, దావీదు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి...





- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** ప్రభుత్వ స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, నిఘాతో పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విలువైన ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల గుర్తింపు చేసి, అట్టి వాటిపై భూ రక్షణా బృందాలు తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. ఖాళీ స్థలాల్లో క్రమబద్ధీకరణ జీవో 59 లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురయిన చోట వెంటనే స్థలాలు స్వాధీనం చేసుకొని, ఫెన్సింగ్, సిసి కెమెరాల ఏర్పాటుచేసి, రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. బృందాలు క్షేత్ర పరిశీలన చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలని, ప్రతి ప్రభుత్వ స్థలం పరిరక్షణ చేయాలని అన్నారు. సర్వే నెంబర్ 37 లో స్వాతంత్ర్య సమరయోధులు, ఎక్స్ సర్వీస్ మెన్ లకు కేటాయించిన 439 ప్లాట్లలో ఓపెన్ ప్లాట్లు 267, తాత్కాలిక నిర్మాణాలు 54, శాశ్వత నిర్మాణాలు 11, బేస్ మెంట్ లు 106, పాక్షిక నిర్మాణాలు 1 ఉన్నట్లు, వీటిపై సమగ్ర విచారణ జరిపి, అసైన్డ్ దారులకు చట్టప్రకారం నోటీసులు ఇచ్చి, ఆధారాలతో హాజరుకు తెలుపాలన్నారు. పువ్వాడ ఉదయ్ నగర్ లో ఖాళీ ప్లాట్ల విషయమై చర్యలు చేపట్టాలన్నారు. టేకులపల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో 33 ఇండ్లకు తాళాలు, 20 ఇండ్లు అద్దెకు, ఒక ఇల్లు అమ్మడం జరిగిందని, వీటిపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ఉన్న నిర్మాణాలు గుర్తించి తొలగించాలన్నారు. కోర్టు కేసుల్లో ఉన్న స్థలాల విషయమై ఫాలో అప్ చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, అన్యాక్రాంతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు

# ఓటు హక్కును వినియోగించుకోవాలి..

- జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ కోరారు. శనివారం లకారం టాంక్ బండ్ వద్ద జిల్లా యంత్రాంగంచే ఓటరు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఓటు ఎంతో కీలకమైందని మీరు ఖమ్మం ఎంపీ ని ఎన్నుకుంటే ఎంపీలంతా కలిసి ప్రధానమంత్రిని ఎన్నుకుంటారని పేర్కొన్నారు. దేశాన్ని శాసించే ప్రధాని ఎవరు ప్రభుత్వం ఏది అనేది మీ ఓటు ద్వారానే తెలుస్తుందన్నారు. మన దేశ భద్రత ఎలా ఉండాలి ఫారెన్ పాలసీ ఎలా ఉండాలి అనేది కూడా ప్రధానమంత్రి స్థాయిలో నిర్వహిస్తారు అన్నారు. ప్రతి ఒక్క ఓటు ముఖ్యమే అన్నారు. ఓటు హక్కు ఉన్న వారు తప్పకుండా ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవాలన్నారు. మరో వారం రోజులు కొత్త ఓట్లకు నమోదుకు అవకాశం ఉందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేరిణి తాండవం నృత్యం, ఆర్కెస్ట్రా, మిమిక్రి, సంగీత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ కలెక్టర్స్ మయాంక్ సింగ్, యూవరాజ్, ఆర్డిఓ జి.గణేష్, జిల్లా రెవిన్యూ అధికారి రాజేశ్వరి, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె. శ్రీరామ్, పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.










# కొత్తగూడెం ఈద్గా మరియు స్మశాన వాటిక (ఖబ్రస్థాన్) అడక్ కమిటి ఏర్పాటు

## అడక్ కమిటి అధ్యక్షుడిగా మహ్మాద్ గౌస్, ఉపాధ్యక్షుడిగా ఉమర్ ఫారూఖ్ ను నియమిస్తూ వక్ఫ్ బోర్డ్ ఉత్తర్వులు జారీ







**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.06/ అక్షరం న్యూస్ :** కొత్తగూడెం ఈద్గా మరియు ఖబ్రిస్థాన్ కు హడహాక్ కమిటీ ని తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అడక్ కమిటి అధ్యక్షుడిగా మహ్మద్ గౌస్ మోహినుద్దీన్ , ఉపాఅధ్యక్షుడిగా ఉమర్ ఫారూఖ్ మరియు ఇరవై ఆరు మంది సభ్యులను నియమిస్తూ వక్ఫ్ బోర్డు సిఇఓ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అడహాక్ కమిటి అధ్యక్షులు మహ్మద్ గౌస్ మోహినుద్దీన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగ ఈ సంవత్సరం కూడా ఈద్గా లో నమాజ్ నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి అని, ఈద్గా లో నమాజ్ కువచ్చే ముసల్లిలకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చెస్తున్నామని తెలిపారు. కొత్తగూడెం ఈద్గా లో రంజన్ పండుగ నమాజ్ ఉదయం 9:00 గంటలకు ప్రారంభం అవుతుందని ,పండుగ నమాజ్ ఆచరించేందుకు వచ్చే ముసల్లిలు తమవెంట జానీమాజ్లు తెచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు యంఏ. రజాక్, అన్వర్ పాషా, ఖమర్, యఖుబ్ ఖాద్రీ, మహబూబ్ ఖాద్రీ, సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, మహ్మద్ హుస్సేన్ ఖాన్, మహ్మద్ అక్తర్ పాషా, అమీర్ ఖాద్రీ, బషీర్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

- కొత్తగూడెం ఈద్గా మరియు ఖబ్రస్థాన్ స్మశాన వాటిక కమిటీల నియామకంలో మితిమీరిన రాజకీయ పార్టీల జోక్యం
- రాజకీయ పార్టీల జోక్యం పై అసహనం వ్యక్తం చేస్తున్న ముస్లిం మత పెద్దలు ,రాజకీయ విశ్లేషకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ని కొత్తగూడెం పట్టణ ఈద్గా మరియు ఖబ్రస్థాన్ తెలంగాణ వక్ఫ్ బోర్డు ఆధీనంలో ఉండడంతో ఇక్కడ కమిటీలు వేయడం ఎప్పుడు తలనొప్పిగానే మారింది. ఇక్కడ కమిటీ ల విషయంలో రాజకీయ పార్టీల జోక్యం మితిమీరి పోతోందని ముస్లిం సంఘాలు ,మత పెద్దలు ,రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న స్థలాలకు అన్ని జమాత్ ల మత పెద్దలను కలిపి ఒక కమిటిగా వేయాల్సి ఉండగా అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనం కోసం తమ పార్టీ నాయకులను కమిటీ బాద్యులను చేసి కమిటీలు వేస్తున్నారని మొదటి నుంచి ముస్లిం లలో రాజకీయ పార్టీల పట్ల అసహనం నెలకొని ఉంది ... కాగా ఈసారి వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉన్న ఆధ్యాత్మిక స్థలాలకు కమిటీలు వేసే క్రమంలో నియోజకవర్గానికి చెందిన సీపీఐ పార్టీ ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు మరియు కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పొందేం వీరయ్య ల లెటర్ హెడ్ ల మీద తమ అభ్యర్థులకు కమిటీ ఇవ్వాలని పోటా పోటీగా వక్ఫ్ బోర్డుకు పైరవీలు చేయడం కొత్తగూడెం నియోజకవర్గ ముస్లిం సంఘాలలో చర్చనీయాంశంగా మారింది. ఇలా ఆధ్యాత్మిక ప్రదేశాలలో స్థానికులు ,స్థానికేతరులు ఎవరో తెలుసుకోకుండా రాజకీయ పార్టీల నాయకులు తమ రాజకీయ స్వలాభం కోసం తమ పార్టీ అనుకూల వ్యక్తులకు కమిటీలు ఇప్పించడం పై ప్రజల్లో అసహనం, వ్యతిరేకత నెలకొంటుం దని రాజకీయ పార్టీల నాయకులు గుర్తించక పోవడం శోచనీయమని పలువురు మత పెద్దలు భావిస్తున్నారు. ఇక ఈద్గా వక్ఫ్ బోర్డ్ ఆధీనంలో ఉండడంతో ఇక్కడ నమాజ్ చదివించే ఇమామ్ లేదా స్థానిక ప్రభుత్వ ఖాజీ వక్ఫ్ బోర్డ్ నుంచి నియమితులైన వారవడం వల్ల నమాజ్ చదివించే ఆనవాయితీ ఉంది .ఈ సారి ఇలా జరుగుతుందా లేదా అనేది చూడాలని ముస్లిం మతపెద్దలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మట్టిలో మాణిక్యాలను తీస్తున్న దేవా కళాకారులు

- ప్రోత్సహించడం దేవా కే చెల్లుబాటు. బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్షుడు దాసరి రామస్వామి




**పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ ఏప్రిల్ 06 అక్షరం న్యూస్:** కళాకారులను ప్రోత్సహించడం ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ దేవాకే చెల్లుబాటు అవుతుందని బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ అధ్యక్షుడు దాసరి రామస్వామి అన్నారు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పులిపాక దేవా నిర్వహించిన ఉగాది పురస్కారాల అవార్డు ప్రధానోత్సవానికి దాసరి రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఎందరో గ్రామీణ చిన్నారులకు యువతి యువకులకు డ్యాన్స్ నేర్పి ఉన్నత స్థాయిలో నిలబెట్టిన ఘనత దేవా కే నిలుస్తుంది అని అన్నారు కాగా ఈ అవార్డుల ఫంక్షన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు వివిధ కలలో ప్రతిభ కనబరిచిన వారికి ఈ అవార్డు ఇవ్వడం అభినందనీయమని సూచించారు దూర ప్రాంతాల నుండి కళాకారులు వచ్చి దేవాను ప్రోత్సహించడం మంచి ధర్మం అని అన్నారు ఎందరో కళాకారులు తమ ప్రతిభ ఆధారంగా అవార్డు పొందుతున్నారని అన్నారు రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని దేవాకు సూచించారు ఈ కార్యక్రమంలో అంతడుపుల నాగరాజు తుమ్మ రాజ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు జబ్బర్ ఖాన్ దాసరి జ్యోతి వర్షిని జాను ఝాన్సీ రావుల చారి సిరి స్నేహ పొన్నం అజయ్ వెంకన్న గౌడ్ రవి వర్మ గురుమూర్తి కళ్యాణి మార్కులక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## కూరపాటితో నామ మర్యాదపూర్వక భేటీ..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** ఖమ్మం మమత ఆస్పత్రి రోడ్డులో ఫైవ్ ఇలిమెంట్స్ అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న టీడీపీ రాష్ట్ర నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు ను శనివారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారిరువురి మధ్య గత స్మృతుల నేపథ్యంలో మాటా మంతి జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో ఉన్నప్పుడు జరిగిన బాబ్లీ ప్రాజెక్టు వద్ద సరిహద్దుల్లో జరిగిన గొడవ, పోలీస్ లాఠీ ఛార్జీలో గాయపడిన అంశాలను గుర్తు చేసుకున్నారు.తన కోసం అడ్డుపడిన అంశాన్ని గుర్తు చేసుకున్నారు. ఇంకా ఆనాటి పలు అంశాలపై ఈ సందర్భంగా వారిద్దరూ నెమరు వేసుకున్నారు. వారితో పాటు ఇంటూరి శేఖర్, మలీదు వెంకన్న , తదితరులు ఉన్నారు.

**ఇంటూరి శేఖర్ కు నామ పరామర్శ ..**

ఖమ్మం మమత ఆస్పత్రి రోడ్డులో నివాసం ఉంటున్న డీసీసీబీ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు ఇంటూరి శేఖర్ స్వగృహానికి శనివారం ఎంపీ నామ నాగేశ్వరరావు గారు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వెళ్లి,మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మలీదు వెంకన్న, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నుంచి రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర

-జెండా ఊపి ప్రారంభించిన ఎంపీపీ.




**వరంగల్ జిల్లా /సంగెం /ఏప్రిల్ 06/అక్షరం న్యూస్:** సంగెం మండల కేంద్రం నుండి తుక్కుగూడ జన జాతర మహాసభ కు తరలి వెళ్లిన కాంగ్రెస్ , మండల గ్రామ,నాయకులు సంగెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి మరియు ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి జెండా ఊపి ప్రారంభించారు.కార్యక్రమంలో సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్, సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అగపాటి రాజు,ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు అచ్చ నాగరాజు, మాజీ సర్పంచులు ఇలా సాగరంవెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గుండేటి రాజ్ కుమార్ , సంగెం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ ,సంగెం గ్రామ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి వంశీ,సంగెం గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మునుకుంట్ల శ్రీనివాస్, సంగెం గ్రామ ఉపాధ్యక్షులు మెట్టుపల్లి కుమారస్వామి, జున్న రాజమల్లు, , తీగల రాజేష్, దుడ్డ రాజు,కుంటపల్లి గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర గోపి, గ్రామ పార్టీ అధ్యక్షులు పెంతల ప్రతాప్ ,యూత్ అధ్యక్షులు కావటి రాజు , కుంటుపల్లి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర సునీల్, శ్రీనివాస్, ఆగపాటి రామకృష్ణ, ఒద్దూరి శ్రీనివాస్ , నమిండ్ల ఏలియా, నల్లతీగల రవి, మెట్టుపల్లి పవన్ కార్తీక్, తాటికొండ సాయి , నాల్లం రాములు , జగన్నాథ చారీ , జున్న దేవేందర్ , కొమురమల్లు,గుండేటి మొగిలి, కాంగ్రెస్ నాయకులు తరలి వెళ్లారు.

## జిల్లా స్థాయి అంబేద్కర్ పై వ్యాసరచన పోటీలు

-అయిజ పట్టణ అంబేడ్కర్ ఉత్సవ కమిటీ



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్06/అక్షరం న్యూస్:**మండల పరిధిలో జిల్లా స్థాయి అంబేద్కర్ వ్యాసరచన పోటీలకు విశేషంగా స్పందించిన విద్యార్థి, విద్యార్థినీలు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అయిజ పట్టణ అంబేడ్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అయిజ పట్టణంలోని శనివారం కాకతీయ పాఠశాల యందు భారత రాజ్యాంగ నిర్మాత బోధిసత్వ బాబాసాహెబ్ డా బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ రచనలు అంశాల గురించి 8,9,10 తరగతి గల విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలకు వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో సుమారు 240 మంది పిల్లలు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.అయిజ అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు జరపడం వల్ల విద్యార్థుల్లో మహనీయుల జీవిత చరిత్ర మరియు రాజ్యాంగం గురించి అవగాహన పెంచుకొని వారిలో రాజ్యాంగ స్ఫూర్తిని పెంపొందించుకొని ఉత్తమమైన పౌరులుగా తయారవుతారని ఉత్సవ కమిటీత సభ్యులు మాట్లాడడం జరిగింది. పరీక్ష అయిపోయిన అనంతరం పాల్గొన్న విద్యార్థులకు కమిటీ సభ్యులు వారికి చల్లటి కూల్ డ్రింక్స్ ఇచ్చి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్బన్న,లోకరాజు,బీసన్న,శ్రీకాంత్, అంజనేయులు,ఆనంద్ రాజు,ఇసాక్,రాజు సుధాకర్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహా పట్టాభిషేక కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చెయ్యాలి

- సీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలు గోడ పత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్.06/ అక్షరం న్యూస్:** శ్రీరామనవమి మహాపట్టాభిషేకం మహోత్సవాలు వీక్షణకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కేటాయించిన విధులను పక్కద్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ హాలులో శ్రీరామనవమి, మహా పట్టాభిషేక కార్యక్రమాల నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనాల నియమావళి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, కళ్యాణ వేడుకల నిర్వహించు మండపాన్ని 26 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టారులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేడుకలు వీక్షించేందుకు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు చెప్పారు. భక్తులు ఒక సెక్టార్ నుంచి ఒక సెక్టార్ కు వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రతి సెక్టార్లో కూలర్లు ఏర్పాటు చేయాలని, భక్తుల వసతి (లాడ్జి) లను ఆన్లైన్ బుక్ చేసుకునే సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. ఆన్లైన్ ద్వారా టికెట్లు విక్రయాలు చేపట్టాలని, ఇప్పటి వరకు 1330 టికెట్లు విక్రయించి నట్లు చెప్పారు. మహోత్సవ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రత్యేకంగా గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వివరించారు. మహోత్సవాల రోజుల్లో మాంసం, మద్యం విక్రయాలను నిలిపి వేయించాలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సెక్టార్లో విధుల నిర్వహణకు ప్రత్యేక పారిశుధ్య సిబ్బందిని నియమించాలని డిపిఒ కు సూచించారు. పట్టణంలో పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షణకు 25 జోన్లుగా విభజించి, ప్రతి జోన్ ఒక ఎంపీవో తో పాటు నలుగురు కార్యదర్శులు నియమించినట్లు ఆయన చెప్పారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 08743-232444 నంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంచినీటి సరఫరాకు పట్టణంలో 200 మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి సరఫరా పర్యవేక్షణకు 30 మంది ఏఈలు, మంచినీటి పరీక్షలు నిర్వహణకు 12 మంది సిబ్బందిని నియమించినట్లు చెప్పారు. అగ్ని ప్రమాదాలు నివారణకు అగ్నిమాపక వాహనాలను, ఎస్టింగ్విష్ పరికరాలను సిద్ధంగా ఉంచాలని అగ్నిమాపక అధికారిని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. భక్తులు వాహనాలు పార్కింగ్ కొరకు 5 ప్రాంతాలను ఎంపిక చేసినట్లు చెప్పారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట భారికేడింగ్ ఏర్పాటుతో పాటు నాటు పడవలను, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. స్వామివారు కళ్యాణ మండపానికి విచ్చేయుచున్నప్పుడు భక్తుల రద్దీ నియంత్రణకు మూడంచల భద్రత ఏర్పాటు చేయాలని పోలీసులు అధికారులకు సూచించారు. వంతెనపై వాహనాలు ఆగిపోతే తక్షణమే తరలించేందుకు వీలుగా క్రేన్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. 24 గంటలు పని చేయు విధంగా అత్యవసర వైద్య కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వైద్య, సేవలు అందించేందుకు 20 బెడ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ఐసియు వార్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, ఎర్పాట్లు పరిశీలించి విద్యుత్ అధికారులు ధృవీకరణ నివేదిక అందచేయాలని చెప్పారు. చిన్నారులు తప్పిపోయిన సందర్భంలో గుర్తించడానికి వీలుగా జేబులో చిరునామాతో పాటు సెల్ ఫోన్ నెంబర్లను పెట్టాలని ఆయన భక్తులకు సూచించారు. హోటల్ యజమానులు ఆహార పదార్థాలకు నిర్ణీత ధరలను నిర్దేశించాలని, ధరల పట్టికలను ఏర్పాటు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారిని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం తలంబ్రాలు పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా 60 కౌంటర్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. భద్రాచలం విచ్చేసిన ప్రతి భక్తునికి తలంబ్రాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన దేవస్థానం అధికారులకు సూచించారు. భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన భద్రాచలం ఆర్డీవో ను ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ తలంబ్రాలు గోడ పత్రికను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పిఓ ప్రతిక్ జైన్,ఎఎస్పీ పరితోష్ పంకజ్,డి ఆర్ డి ఓ విద్యచందన,దేవస్థానం ఈవో రమాదేవి, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఆర్డిఓలు మధు, దామోదర్ రావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలను వెంటనే పరిష్కరించండి

- మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్):** మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు నియోజకవర్గంలోని ఆరు మండలాల బిఆర్ఎస్ నాయకులతో కలిసి రైతు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ....... ప్రజా సమస్యలపై బిఆర్ఎస్ కు ఉన్న అవగాహన ఏ పార్టీకి లేదనీ, రైతులకోసం మిగతా పార్టీలు ఎందుకు నిరసనను చేయట్లేదని ప్రశ్నించారు.కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిదని కుంటి సాకు చెప్పి నీల్లు ఉన్నా రైతులకు నీళ్ళు ఇవ్వలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. పంటలు నష్టపోయారు కాబట్టి ఎకరాకు 25వేల రూపాయలు రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎకరాకు 25వేల రూపాయలు ఇవ్వాలని ప్రతిపక్ష నాయకుడి ఉన్నపుడు రేవంత్ రెడ్డే డిమాండ్ చేశాడని అధికారంలోకి వచ్చాక రైతుల సమస్యలు గుర్తురావడంలేదా అని ప్రశ్నించారు. జివి రామకృష్ణారావు మాట్లాడుతూ....... అధికారంలోకి వచ్చాక హైదరాబాదులో భూ వ్యాపారుల లిస్టును తయారుచేసి వారితో లావాదేవీలను కుదుర్చుకోవడానికి సమయం దొరుకుతుంది కానీ రైతుల సమస్యలు పట్టించుకోవడానికి సమయం దొరకడంలేదని తెలంగాణలో కుట్ర దారుడు మోసగాడు ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డి అని అన్నారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు కాళేశ్వరం ప్రాజెక్టు ఒక కుంభకోణం అని దాని ద్వారా టిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు మింగిందని అన్న రేవంత్ రెడ్డికి లక్ష్మీ పంప్ హౌస్ నుండి రైతుల పొలాలకు నీళ్ల వెళ్లడం కనిపించడం లేదా అని ఆ నీళ్ల కాళేశ్వరం నీళ్ల కాదా అని అన్నారు కేసీఆర్ అడుగు బయట పెట్టాడని రానున్న రోజుల్లో ప్రజల పక్షాన ప్రతిపక్షంగా నిలబడి ప్రభుత్వం మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాడుదాం అన్నారు.వరి కోతలు పూర్తయ్యాయని నాలుగు రోజుల్లో ఐకెపి కేంద్రాలు ప్రారంభం అవుతాయని వెంటనే క్వింటాల్కు 500 రూపాయల బోనస్ను రైతులకు చెల్లించే జీవోను విడుదల చేస్తున్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రికి క్రికెట్ ఆటపై ఉన్న శ్రద్ధ రైతుల సమస్యలపై లేదని ప్రతిపక్ష నాయకుడిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని ప్రయత్నం చేస్తుంటే దాన్ని కూడా ప్రభుత్వం ఓర్వడంలేదని తెలంగాణలో పెట్టాల్సింది జనయాత్రలు కాదని కరువు యాత్రలని అప్పుడే ప్రజా సమస్యలు తెలుస్తాయని ఎద్దేవా చేశారు.డిసెంబర్ 3న కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, 9తారీఖున రైతులకు రుణ మాఫీ చేస్తామని ఎవలన్న బ్యాంకులో డబ్బులు కట్టిన రైతులుంటే ఎంబడే పోయి మల్ల అప్పు తెచ్చుకోండని రేవంత్ రెడ్డి అన్నాడని, నాలుగు నెలలైనా రుణమాఫీ చేయలేదని ప్రశ్నించారు. రైతులు ఎవరు చనిపోలేదని ఎక్కడైనా చనిపోతే అడ్రసు పంపాలని రేవంత్ రెడ్డి అన్నాడని మేము అడ్రస్లు పంపినంక మీ ప్రభుత్వం ఎందుకు పీకడానికి ఉన్నదా అని విమర్శించారు. 33 జిల్లాల్లో ఎంతోమంది అధికారులు మీ చేతిలోనే ఉన్నారని మనిషి చనిపోతే ప్రభుత్వానికి లెక్క లేదని చస్తే చావని అన్నట్టుగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. రైతులను కాపాడుకోవాలని ఆలోచనతో కేసీఆర్ మృతి చెందిన రైతుల వివరాలు సేకరించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే సుమారు 259 మందికీపైగా మరణించిన రైతుల వివరాలు సేకరించారని అన్నారు. తెలంగాణలో కరువు అనేదే ఉండకుండా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రాష్ట్రాన్ని రైతు రాజ్యాంగా తీర్చిదిద్ది లక్షల ఎకరాలకు నీరు అందించిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు పార్లమెంటులో ప్రజా సమస్యలపై పోరాడాలన్న నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నా ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా ప్రజా సమస్యలపై పోరాటం చేసే బోయినపల్లి వినోద్ కుమార్ ను మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు.కార్యక్రమంలో మానకొండూర్, తిమ్మాపూర్,శంకరపట్నం,గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జనజాతరకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు






**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఏ(పిల్ 6(అక్షరం న్యూస్):** తక్కుగూడలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ జన జాతరకు బహిరంగ సభ కి గంగారం మండల నాయకులు భారీ సంఖ్యలో కదలి వెళ్లారు ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే రాహుల్ గాంధీ సిఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈ బహిరంగ సభలో ఐదు గ్యారెంటీ లతో కుడిన జాతీయ మేనిఫెస్టో ని రాహుల్ గాంధీ విడుదల చేయనున్నట్లు తెలిపారు ఈకార్యక్రమానికి ఎంపిపి సుర్ణపాక సరోజన జగ్గారావు జడ్పీటీసీ ఈసం రమ సురేష్ మాజీ సర్పంచ్ లు ఈసం సమ్మయ్య మద్దెల సాంబయ్య భూక్యా బాలు ఈసం నర్సక్క దనసరి కమలహాసన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ కేసులను త్వరితగతిన కోర్టులో ప్రవేశపెట్టాలి





- జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి : పాటిల్ వసంత్

**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్.06/ అక్షరం లీగల్ న్యూస్ :**పెండింగ్ కేసులను త్వరితగతిన కోర్టులో ప్రవేశపెట్టాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ జిల్లా పోలీసు అధికారులను కోరారు. శనివారం జిల్లా కోర్టులలోని సమావేశ హాల్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ... ప్రతి కేసు వివరాలు, కేసులలో పెండింగ్ వారెంట్లు, వారెంట్లు అమలుపరచు విధానము, వ్వారెంట్స్ అమలుపరచలేనివాటిలో జామినిదారులకు నోటీసులు ఇవ్వాలని, సాక్షాలకు వచ్చిన సాక్షిలను ప్రతి కేసులో త్వర త్వరగా ప్రవేశపెట్టాలని, కేసుల తుది తీర్పుకు సహకరించాలని, పాత కేసులలో త్వరగా సాక్షులను ప్రవేశపెట్టాలని, ఐపీసీ కేసులు, ఫోక్సో కేసులు, చెక్కు బౌన్స్ కేసులలో వారంట్లను త్వరితగతిన అమలుపరచాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ, జిల్లా ఎస్పీ బిరుదు రాజు రోహిత్ రాజు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వెలగల నాగిరెడ్డి, రావి విజయ్ కుమార్, డి సి ఆర్ బి డి ఎస్ పి మల్లయ్య స్వామి, కొత్తగూడెం డిఎస్పి ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ప్రొబేషన్, ఎక్సైజ్ బి.కరంచంద్, పోలీసు అధికారులు, ఏఎస్ఐలు, కోర్టు డ్యూటీ కానిస్టేబుళ్లు, కోర్టు లైజన్ ఆఫీసర్లు , జిల్లా కలెక్టర్ ఆఫీస్ లీగల్ సూపరింటెండెంట్ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ పురుషోత్తం, కొత్తగూడెం మున్సిపల్ ఆర్ ఐ ప్రసాద్, ఆర్ అండ్ బి ఏ ఈ, తదితరులు హాజరయ్యారు.

# ఓటు హక్కుపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి..





**- ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలి...**
**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్**

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** ఓటరుగా నమోదు, ఓటుహక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్వీప్
కోర్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటుహక్కు అర్హతగల ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటుహక్కు పై ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఓటు ప్రాముఖ్యత తెలిసేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టి చైతన్యం తేవాలని అన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని, స్వచ్ఛతా ఆటోలు, శానిటేషన్ ఆటోల ద్వారా ప్రచారం చేయాలన్నారు. కళాశాలల్లో అడ్మిషన్లు పొందిన 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చూడాలన్నారు. ఓటరు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలన్నారు. నియోజకవర్గ ప్రధానకార్యస్థానాల్లో 2కె రన్ లు నిర్వహించి, యువతను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలన్నారు. నేలకొండపల్లి, ఖిల్లా తదితర చారిత్రక స్థలాల్లో స్వీప్ కార్యాచరణ చేయాలన్నారు. పెట్రోల్ బంక్ లు, పోస్టాఫీసులు, రైల్వే స్టేషన్లు, షాపింగ్ మాల్స్, పెద్ద వాణిజ్య సముదాయాల్లో సి-విజిల్, ఓటర్ హెల్ప్ లైన్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ పై ప్రచార స్టాండీలు, ఫ్లెక్సీలు ఏర్పాటుచేయాలన్నారు. ప్రచార సంబంధ బ్యాడ్జీలు, టూ వీలర్ స్టిక్కర్లు రూపొందించి అందజేయాలన్నారు. హైస్కూలు, కళాశాలల్లో మాక్ పోల్ చేపట్టి, అవగాహన కల్పించాలన్నారు. క్విజ్ తదితర కాంపిటీషన్లు నిర్వహించాలని, ప్రతి ఉత్సవాల్లో ఓటు శీర్షికను చేర్చాలన్నారు. సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటుచేయాలన్నారు. సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని, ఇదివరకే డౌన్లోడ్ చేసుకున్న వారి మొబైళ్లలో సి-విజిల్ యాప్ ఉన్నది లేనిది పరిశీలించాలని అన్నారు. ఎల్ఇడి వాహనాలు, మెస్సేజ్ బ్లాకుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. పట్టణాల్లో వాల్ పెయింట్స్ చేపట్టటాలన్నారు. విద్యార్థులచే ఇట్టి పెయింటింగ్ వేయించాలన్నారు. గ్రానైట్, రైస్ మిల్లర్లు, వర్కర్లు, ఎస్ హెచ్ జి మహిళలతో ఓటర్ అవగాహన ఫోరమ్ సమావేశాలు చేపట్టాలన్నారు. ఎన్ఎస్ఎస్ లను ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. వచ్చే రెండు వారాలు పూర్తిగా స్వీప్ కార్యాచరణ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. అర్హతగల ప్రతి ఒక్కరూ ఓటుహక్కు పొందేలా, ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం కల్పించాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఓ హరికిషన్, డిఆర్డీఓ సన్యాసయ్య, ఎస్డీసి ఎం. రాజేశ్వరి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా పరిశ్రమల అధికారి అజయ్ కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్రవర్తి, ఆర్సీఓ లు ప్రత్యూష, అరుణకుమారి, సిఎంఓ రాజశేఖర్, మునిసిపల్ కమిషనర్లు వేణు, షఫీయుల్లా, రవి బాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మా అన్న చిలువేరు సమ్మన్న...

**- దహన సంస్కారాలు చేయలేని స్థితిలో ఓ నిరుపేద కుటుంబం...**
**- ఆపన్నహస్తం అందించి అంత్యక్రియలు జరిపించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్..**



మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 6/అక్షరం న్యూస్:-రోడ్డు ప్రమాదం జరిగితే పక్కన నుంచి చూసి చూడనట్లు వెళ్లే నేటి రోజులివి.. ఎదుటివారు ఇబ్బందుల్లో ఉంటే సమస్య తీర్చడం కాకుండా చూసి సంతోషించేవారే.మానవత్వం మాయమైపోతూ కాఠిన్యం,కర్కశత్వం పెచ్చుమీరుతున్న కాలమిది.కాని ఇక్కడ ఆపద ఉందంటే చాలు అరక్షణంలో వాలిపోతూ ఎందరో అభాగ్యుల పాలిట పెన్నిధిగా మారారు.నిరుపేదలకు చేయూతగా నిలుస్తున్నారు. వారెవరో కాదండోయ్ అందరి సుపరిచితుడు దయా హృదయుడు చిలువేరు సమ్మయ్య గౌడ్.వివరాల్లోకి వెళితే శనివారం నాడు ఓ పేదింటి పెద్దాయన చనిపోతే అంత్యక్రియలు చేయలేని దుర్భర పరిస్థితుల్లో ఆ కుటుంబం ఉంటే.. నేనున్నానంటూ తానే ముందుండి కార్యక్రమాలు నడిపించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నాడు సమ్మిగౌడ్.కేసముద్రం విలేజీలోని ఎన్టీఆర్‌నగర్‌కాలనీకి చెందిన పల్లకొండ సమ్మయ్య(62) అనారోగ్యంతో మృతిచెందాడు.సమ్మయ్య భార్య చిలుకమ్మ గత రెండేళ్ల క్రితం కరోనాతో మరణించారు.సమ్మయ్య చిలుకమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు వీరన్న,మహేష్‌లు ఉన్నారు.వారికి ఎలాంటి ఆధారం లేదు. సమ్మయ్య అంత్యక్రియలు నిర్వహించడానికి చిల్లిగవ్వ లేని దీన స్థితి.దీంతో సమ్మయ్య శవాన్ని అనాథ శవంలా రోడ్డుపై వేయాల్సి వచ్చింది.ఆ సమయంలో ఎన్టీఆర్‌నగర్‌కాలనీవాసులు సమ్మిగౌడ్ ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చారు.వెంటనే స్పందించిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మృతుడు సమ్మయ్య శవానికి దగ్గర ఉండి అంత్యక్రియలు నిర్వహించారు.సమస్య తెలియగానే స్పందించిన సమ్మి గౌడ్ ను ప్రజాసంఘాల నాయకులు ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సలహాదారు సామల నరసయ్య,గండి వీరేందర్‌గౌడ్,కత్తెర శాల శ్రీనివాస్,జయరాజ్, రాజ్‌కుమార్,మర్రి మహేందర్,ఆలకుంట రవి,మాదగాని శ్రీను,ఉపేందర్,గుప్త నాగయ్య,ఎనిమామల ప్రవీణ్,యాలకుంట ప్రశాంత్,ఎస్కే.పాషా, ఆలకుంట రజిత తదతరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసిన డాక్టర్ వాసాల శ్రీనివాస్

**- అన్ని మతాల వారిని గౌరవించడమే మన భారత దేశ సంస్కృతి.**
**- డాక్టర్ వాసాల శ్రీనివాస్‌ను ఘనంగా శాలువాతో సత్కరించిన 5వ. వార్డు ఇస్లాం నగర్ ముస్లిం సోదరులు**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 06 (అక్షరం న్యూస్):** ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని, ప్రతి పండుగ పరస్పర సోదరభావాన్ని పెంపొందిస్తాయని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వాసాల శ్రీనివాస్ అన్నారు. ముస్లిం ల పవిత్ర మాసం రంజాన్ ఉపవాసాల సందర్భంగా రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని శనివారం రోజున 5వ. వార్డు ఇస్లాం నగర్ మజీద్ ఆవరణలో డాక్టర్ వాసాల శ్రీనివాస్ ఇఫ్తార్ విందులో పాల్గొని, ముస్లిం సోదరులకు తినిపించి తరువాత వారు ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఉపవాసదీక్ష పాటించేవారు అబద్దం ఆడకుండా, పరనిందకు పాల్పడకుండా గడపడంతో పాటూ, శారీరక, మానసిక వాంఛలకు దూరంగా, నిగ్రహంతో వుంటూ ఆసాంతం దైవచింతనతో గడుపుతూ వుంటారని, ఈ ఉపవాస దీక్ష లక్ష్యం మనిషిలో దైవభీతి, దేవుడిపట్ల నమ్మకం మొదలైన మహత్తరమైన సుగుణాలను పెంపొందింపజేయడమేనని ఉద్భోధించారు. కుల మతాలకు అతీతంగా అందరూ సోదరభావంతో మెలగాలని, ఉపవాసాలు నిరుపేదల ఆకలిదప్పికలను తేలుసుకునేందుకు, వారి పట్ల మనకున్న సేవాభావాన్ని పెంపొందిస్తాయని ఉద్భోధించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరిమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 5వ. వార్డు ఇస్లాం నగర్ ముస్లిం సోదర సోదరీమణులు ముస్లిం పెద్దలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని డాక్టర్ వాసాల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపిన ముస్లిం సోదరులు.

# రైతులకు విత్తన డీలర్లు కంపెనీలు నష్టపరిహారం ఇవ్వాలి






**- బీజేపీ అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు**

**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలములో ఈ రబీ కాలంలో బోర్లు బావుల క్రింద వేసిన గూడూరు అంజనాపురం బిల్లుపాడు తెలగవరం గ్రామాలలో వరి వేసిన రైతులు పరిస్థితి కడుదమనీయంగా ఉన్నది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు మాట్లాడుతూ ఈ గ్రామాలలో రైతులు ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరులో సాయిరాం సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణంలో డీలరు వంకాయలపాటి రామారావు వద్ద హెచ్ఎంటి సోనా వరి విత్తనాలు వినాయక సీడ్స్ అండ్ ఫార్మ్స్ విత్తనాలను కొగోలు చేశారు కొనుగోలు చేసిన వారిలో తెలగవరంలో గొల్లమందల నరేష్ పది ఎకరాలు అంజనాపురంలో తేలప్రోలు నాగులు 15 ఎకరాలు గూడూరులో ఎక్కిరాల వెంకటేశ్వర్లు రెండు ఎకరాలు ఇంకొందరు రైతులు కొనుగోలు చేశారు. ద
ఒక్కో రైతు ఎకరానికి సుమారుగా 20 నుంచి 25 వేల రూపాయలు పెట్టుబడి పూర్తిస్థాయిలో పెట్టినాడు పంట కోతకు వస్తే కనీసం ఎకరానికి నాలుగు నుంచి ఐదు బస్తాల దిగుబడి కూడా వచ్చేట్లు కనపడటలేదు దానివల్ల కనీసం పెట్టుబడి కూడా రాని స్థితిలో రైతు అగమ్య గోచర పరిస్థితిలో ఉన్నాడు దీనిపై వ్యవసాయ అధికారులను రైతులు సంప్రదిస్తే ఈరోజు వ్యవసాయ క్షేత్రాల్లో వ్యవసాయ అధికారులు కూడా పరిశీలించడం జరిగినది ఈ విధంగా నకిలీ విత్తనాలు సరఫరా చేస్తే ముందు ముందు వ్యవసాయం చేయడమే ప్రశ్నార్ధకమవు తుంది కాబట్టి ప్రభుత్వం వారు తక్షణమే ఈ విత్తనాలను సరఫరా చేసిన డీలర్లు తయారుచేసిన కంపెనీ దారులపై తగిన విధంగా చర్యలు తీసుకొని వారిని చట్టపరంగా శిక్షిస్తూ రాబోయే ఖరీఫ్ సీజన్ కు నకిలీ విత్తనాల బెడద లేకుండా రైతాంగాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని నకిలీ వరి విత్తనాలను తయారు చేసినటువంటి కంపెనీలను డీలర్లు సరఫరాదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతులకు న్యాయం జరిగే వరకు భాజపా తల్లాడ మండల శాఖ రైతులు వెంట నిలుస్తుందని తెలియజేస్తున్నాము. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్కి వ్యవసాయ శాఖ మాత్యులకు కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గాద కృష్ణారావు నాయకులు ఎల్లంకి సుధాకర్ రాయల రమేష్ రైతులు గొల్లమందల నరేష్ గాలప్రోలు నాగులు ఎక్కిరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలపై సమీక్ష సమావేశం



**శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 6 ( అక్షరంన్యూస్):** శంకరపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణపై మండల విద్యాధికారి కేతిరి వెంకట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గ్రామైక్య సంఘం అధ్యక్షులు,స్కూల్స్ ప్రధానోపాధ్యాయులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ బషిరుద్దీన్, ఏఈ తిరుపతి,సూపర్డెంట్ శ్రీధర్ పాల్గొన్నారు.

## ఫ్లాగ్ మార్చిలో ప్రజలకు అవగాహన కార్యక్రమం



**శంకరపట్నం/కరీంనగర్/ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్):** తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం శంకరపట్నం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో ఫ్లాగ్ మార్చి ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిలో మండలంలో కట్టుదిట్టంగా అమలు చేశామని తెలిపారు. నగదు,మద్యంపై,ఉచిత మద్యంపై ప్రత్యేక నిఘ ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ జరుగుతుందని అన్నారు.ఎవరు ఓటర్లను ప్రలోభ పెట్టే,ఎలాంటి చర్యలకు దిగవద్దని,పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు.సరైన ఆధారాలు లేకుండా 50వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లినట్లయితే సీజ్ చేస్తామని తెలిపారు.అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు వ్యాపారం పెళ్లిళ్ల ఇతర అవసరాలకు డబ్బులు తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలు చూపించాలన్నారు. ఎలక్షన్ టోల్ ఫ్రీ నెంబర్ 1950,సివిజిల్ యాప్,డయల్ 100 కి సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## పాడి రైతు కుటుంబానికి పుస్తె,మట్టెలు వితరణ



**శంకరపట్నం/ కరీంనగర్(అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం అంబాల్పూర్ లోని నిరుపేద కుటుంబానికి చెందిన పాడి రైతు గుడిసె రాజయ్య కుమార్తె వివాహం జరిగింది.పాడి రైతు రాజయ్య కుటుంబానికి చేయూతగా కరీంనగర్ పాల డైరీ సూపర్వైజర్ ప్రకాష్ ఆధ్వర్యంలో కళ్యాణ వేదికలో పుస్తె,మట్టెలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డైరీ అధ్యక్షుడు,మాజీ ఉపసర్పంచ్ మడ్డి రవి గౌడ్,కార్యదర్శి జక్కి సదానందం,సభ్యులు రావణ వేణి కుమార్, గుజ్జుల జనార్దన్ రెడ్డి,

## నకిలీ పత్రాల సూత్రధారి వివరాలు సేకరించిన ప్రభుత్వ వర్గాలు



శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్ 6 (అక్షరం న్యూస్)కరీంనగర్ జిల్లాలో సంచలనం రేపుతున్న నకిలీ పాత్రల సూత్రధారి వివరాలను ప్రభుత్వ వర్గాలు సేకరించడంతో శంకరపట్నం మండలంలోని లింగాపూర్ గ్రామం తెరపైకి వచ్చింది.గ్రామంలో ముగ్గురు ల్యాండ్ మాఫియా ముఠా సభ్యులలో ఒకరు నకిలీ పత్రల తయారుగా బయటపడడంతో ప్రభుత్వ వర్గాలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాయి. కొన్ని రోజులపాటు,ఆ నోట ఈ నోట బట్టబయలు కావడంతో,స్పందించిన ప్రభుత్వ వర్గాలు గ్రామములో రహస్యంగా ప్రత్యేక విచారణ చేపట్టి మూట సభ్యులు చేసిన మోసాలు నకిలీ పత్రాల వ్యవహారంపై బయటపడడంతో పలు ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు గుర్తించాయి.గ్రామం వదిలి విదేశాలలో ఉంటున్న వారి వివరాలు సేకరించి, భయభ్రాంతులకు గురిచేసి మాఫియా మూట సభ్యులు అతి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసి వారం రోజులు గడప ముందే లక్షలు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు ప్రభుత్వ వర్గాల విచారణలో వెల్లడైంది. గ్రామంలో కొందర్ని బెదిరించి, నగదు వసూలు,నకిలీ పత్రాలు తయారుచేసి జారీ చేసిన విషయాలు,రాత్రి వేళలో రహస్య ప్రాంతంలో సమావేశం నిర్వహించి, ఎత్తుగడలు,వేసిన, సంఘటనలతో పాటు ఈ మూట సభ్యులకు అన్నితంగా ఉండే వివరాలను ప్రభుత్వ వర్గాలు సేకరించాయి.రాజకీయ పరిణామాలను బట్టి ల్యాండ్ మాఫియా ముఠా సభ్యులు రాజకీయ పార్టీలను సంబంధించిన ప్రజాప్రతినిధులను,రాజకీయ నాయకులను నమ్మించడంలో ఈ ముఠా సభ్యులకు ఎవరు సాటి రారు,మాయ మాటలతో నమ్మించి చెప్పుడు మాటలతో రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులను నమ్మించడంలో ఈ ముఠా సభ్యులు దిట్టగా గ్రామంలో పేరు ఉంది.

## శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో అపోలో ప్రాంగణ నియమకాలు



**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 07 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాలలో శనివారం అపోలో ఫార్మసి బృందం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ నియామకాలలో బి ఫార్మసీ %ద% ఎం ఫార్మసీ చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సత్తాను చాటారు. ప్రాథమిక రాష్ట్ర పరీక్ష సాంకేతిక పరీక్ష వ్యక్తిత్వ పరీక్ష అనే మూడు విడుతలుగా అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించగా 58 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ....... పరీక్షల్లో ఎంపికై నియామక పత్రాలు అందుకున్న విద్యార్థులను దీనికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని అభినందించారు. విద్యార్థులు కళాశాలలో ఉన్న అన్ని వసతులను తమ అభివృద్ధి కోసం ఉపయోగించుకుని మరిన్ని మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ఏ. రామ నరసింహారెడ్డి మాట్లాడుతూ..... తమ కళాశాల విద్యార్థులు 1.8 నుండి 2.2 లక్షల వార్షిక వేతనాలతో ప్రాంగణ నియమాకంలో ఎంపికయ్యారని తెలిపి ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఓ.డిలు డా. రవీందర్ రెడ్డి డా. చంద్రమౌళి, రాంప్రసాద్,ధనుంజయ్ లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రితో వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్య అభివాదం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 6 :** హైదరాబాదు లోనితుక్కుగూడలో శనివారం జరిగిన జన జాతర కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలతో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య అభివాదం తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ మెజార్టీతో గెలిచి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మకు బహుమతిగా అందజేస్తానని తెలిపారు

## మహిళల భద్రతకే షీ టీంలు...

- షీ టీం ఎస్ఐ సునంద...



**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 6/అక్షరం న్యూస్:** మహిళల భద్రత కోసమే షీ టీంలు ఉన్నాయని షీ టీం ఎస్సై సునంద తెలిపారు.శనివారం నాడు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు మండలంలోని సెయింట్ జాన్ పాఠశాలలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు షీటీం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షీటిం ఎస్ఐ సునంద మాట్లాడుతూ...వేధింపులు,ఈవ్ టీజింగ్‌కు గురయ్యే మహిళలు,యువతులు,విద్యార్థినులు షీ టీంను ఆశ్రయించాలని,లేదా డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు,బాల్య వివాహాల నిర్మూలన,బాల కార్మిక వ్యవస్థ,మద్యపాన నిషేధం తదితర వాటిపై అవగాహన కల్పించారు.సోషల్ మీడియా పై అవగాహన కలిగి ఉండాలని వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో పెట్టకూడదని,సోషల్ మీడియాను పరిధిలోపే వాడాలని తెలిపారు.బాలికలను,మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తనపై కూడా దృష్టి సారించాలన్నారు.క్రమశిక్షణతో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.మహిళలు ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలనుకుంటే షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 8712656935,7901142009 లకు తెలియపరచిన వెంటనే చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో షీటిం ఎఎస్ఐ ఆనందం,అరుణ,పార్వతీ,రమేష్,ఊర్మిళ,కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## శ్రీ రామ్ నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

- అసోసియేషన్ ప్రెసిడెంట్ గా కె.శివకుమార్





**కొండాపూర్ ఏప్రిల్ 6 అక్షరం ప్రతినిధి :** కొండాపూర్ డివిజన్ పరిధిలోనీ శ్రీరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ను మాజీ అధ్యక్షులు , ప్రస్తుత గౌరవ అధ్యక్షులు చాంద్ పాషా అధ్వర్యంలో నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు గా కె. శివకుమార్, ఉపాధ్యక్షులుగా విజయకుమార్ రెడ్డి, వెంకటేశ్వర రావు, కోశాధికారి చంద్ర మౌళి, ప్రధాన కార్యదర్శి టి. వెంకట రమణ, కార్య నిర్వహణ అధ్యక్షులు మేడిశెట్టి రాము జాయింట్ సెక్రటరీ నర్సింహరెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ నారాయణమ్మ, వసంత. మనోజ్, గురుమూర్తి, మహేందర్ సింగ్, ధనుంజయ, పుల్లయ్య, భాస్కర్ రావు, రాజ గోపాల్, పి, పుల్లయ్య, సలహా దారులుగా ఆకుల సోమయ్య, కే.ఏ పాత్రుడు, షేక్ కాసిన్ని పేర, పగిడి వెంకటేశ్వర్లు, సాంబ శివరావు, బంగారెడ్డి లని కాలనీ వాసులు ఎన్నుకుని శనివారము సాయంత్రం రోజున శ్రీ రామ్ నగర్ కాలనీ లో వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నీలం రవి ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ నాయకులు సి.ఎచ్. వెంకట్ రెడ్డి ల తో పాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్వర్యంలో బహిరంగ సభకు వెళ్లిన నాయకులు...



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో తల్లాడ మండలంలో పలు గ్రామాల నుంచి హైదరాబాదులో తుక్కుగూడ నందు జరిగే కాంగ్రెస్ జన జాతరకు కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. బస్సులు , కార్లతో బయలుదేరిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు సభకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో సమర్థవంతమైన, నాయకత్వంతో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కటికీ కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన గుగులోత్ వీరు నాయక్...



**మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 6/అక్షరం న్యూస్:** కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన తోట మధు మంజుల కుమారుడి వివాహానికి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, బిఆర్ఎస్ మండల నాయకులు ముత్యాల శివకుమార్ శనివారం నాడు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు నూతన వధవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రావుల మురళి,బానోత్ వెంకన్న నాయక్,తోట అఖిల్,దేవేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు...

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.
- వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తం అయ్యేందుకు పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి...
- మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్



**మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ ఏప్రిల్ 06/ అక్షరం న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి కళావతి భాయ్ హెచ్చరించారు. శనివారం కొత్తగూడ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పీహెచ్‌సీలో అందుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కార్యక్రమాల పనితీరు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి కళావతి మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా పీహెచ్‌సీతో పాటు పీహెచ్‌సీ పరిధిలోని సబ్ సెంటర్లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా అయ్యేందుకు పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని అపరిశుభ్రత వలన ఎక్కువగా అంటూ వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.వైద్యులు సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రసవాలు విధిగా చేయాలన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో వైద్య సేవలకు వస్తారని వారికి సరైన వైద్యం అందించాలని కోరారు. జిల్లా వైద్యాధికారి గా మొదటి సారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినా సందర్భంగా మండల వైద్య అధికారి శివ ప్రసాద్, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య అధికారి అంబరీష్, బిందు శ్రీ,లపి ఓ మంగమ్మ, స్టాఫ్ నర్సు ప్రీతి,మమత, ఏ ఎన్ ఎం లు, ఆశలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు సత్వరమే పూర్తి చేసి

# పాలేరు రిజర్వాయర్‌కు అనుసంధానం చేయాలి





- పాలేరు నుంచి సాగర్ ఆయకట్టుకు సాగునీరు అందించాలి..
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 6 (అక్షరంన్యూస్) ఏన్కూరు :**-సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు వెంటనే పూర్తి చేసి పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయడం ద్వారా ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు కు సాగునీరు అందించాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రైతు సంఘం బృందం సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాకి జీవనాధారమైన సీతారామ ప్రాజెక్ట్ సత్వరమే పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని అన్నారు.

సీతారాం ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో పాప కోలు గుట్టల వరకు తవ్వి అనంతరం నిలుపుదల చేశారని పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేసే తిరుమలాయపాలెం మండలంలో భూసేకరణ జరిపి కాలువలు పూర్తి చేసి మధ్యలో ప్రధాన కాలువలు గత మూడు సంవత్సరాల నుంచి త్రవ్వకుండా కాలయాపన చేయటం మూలంగా జిల్లాలో రైతాంగానికి సాగునీరు అందక తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు. మరొకవైపున కృష్ణా పరివాహక ప్రాంతంలో సరైన వర్షాలు కురవక నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిండక ఎడమ కాలు ఆయకట్టు బీడుగా మారిందని వేలాది ఎకరాల్లో వేసిన పంటలు ఎండిపోయి తీవ్రంగా రైతులు నష్టపోయారని సత్వరమే సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు . ప్రధాన కాలువలు పూర్తి చేయకుండా పంట కాలువలు కోసం అధికారులు తొందరపాటు చర్యలు సరికాదని అన్నారు వైరా రిజర్వాయర్ కు అనుసంధానం పేరుతో అవసరం లేని దగ్గర వంద కోట్ల రూపాయలు ఖర్చు తో కాలువలు కోసం అధికారులు ప్రయత్నం చేయడం సరికాదని సమగ్ర చర్చ, శాస్త్రీయ పరిశీలన, టెక్నికల్ అంశాల ఆధారంగా తక్కువ ఖర్చు, తక్కువ నష్టం తో ఎక్కువ ఆయకట్టు కు సాగునీరు అందించే అవకాశాలు పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, వజ్జా రామారావు మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోతు బాలాజీ, దొంతి బోయిన నాగేశ్వరరావు, వెల్పుల రాములు, లాకవత్ నాగేశ్వరరావు,బానోత్ రణసింగ్,నామా కృష్ణారావు,గంగవత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా నీటి అక్రమ వ్యాపారం





- మూడు పూలు, ఆరు కాయలుగా వ్యాపారం..
- స్థానికంగా అడుగంటిపోయిన బోర్లు...
- వాల్టా చట్టానికి మంగళం!
- అక్రమ బోర్లలో పుష్కలంగా వస్తున్న నీరు, దీంతో యద్ధేశ్చగా వ్యాపారాలు.
- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు.
- జేబులు నింపుకుంటున్న వ్యాపారులు..
- రోజురోజుకు పెరిగిపోతున్న నీటి వ్యాపారం
- ఏటా తగ్గిపోతున్న భూగర్భజలాలు
- ఇబ్బంది పడుతున్న జనం పట్టించుకోని అధికారులు

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 06/ అక్షరం న్యూస్ :** యద్ధేశ్చగా నీటి ట్యాంకర్ల అక్రమ దందా జరుగుతున్నా అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని వట్టినాగుల పల్లి లో నీటి విక్రయాల దందా మూడు పూవులు, ఆరు కాయలుగా కొనసాగుతుంది.

వాల్టా చట్టానికి వ్యతిరేకంగా నీటి విక్రయాలు జరుపుతూ ఒక్కరోజులోనే వందలాది ట్యాంకర్ల నీటిని విక్రయిస్తూ భూగర్భ నీటి నిల్వకు మంగళం పాడుతున్నారు. అధికారుల కనుసన్నల్లో ఈ అక్రమ దందా పురుడుపోసుకొని కొనసాగుతున్న దీనికి అడ్డుకట్టవేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారని బీఆర్ఎస్ కంటెస్టెడ్ కౌన్సిలర్ బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ వట్టి నాగులపల్లి లో అక్రమార్కులు అక్రమంగా బోర్లు వేసి నీటిని తోడేస్తున్నారని దీంతో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోతున్నాయని ఆరోపించారు.

భూగర్భ జలాలను ఇష్టానుసా రంగా ధ్వంసం చేసుకుంటూ పోతే భవిష్యత్తులో ప్రజలకు తాగేందుకు నీటి బొట్టు కూడా దొరకదన్నారు. అక్రమంగా బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా నీటి వ్యాపా రం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, అటువంటి బోర్లను సీజ్ చేయాలని కోరారు. అసలే వేసవి కాలం కావడంతో నీటి దందా యద్ధేశ్చగా సాఫీగా కొనసాగుతుంది. అక్రమంగా వేసిన బోర్లలో పదుల సంఖ్యలో ట్యాంకర్లు వచ్చి నీటిని నింపుకోని వివిధ అపార్ట్‌మెంట్‌లు, హోటల్స్ తదితర వాటిల్లో విక్రయాలు కొనసాగిస్తున్నారు. ఈ అక్రమ బోర్లు కారణంగా స్థానికంగా ఉన్న బోర్లు ఎండిపోవడంతో ప్రజలకు నీరు అందడం లేదని వాపోతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అధికారులు సైతం ఎన్నికల విధుల్లో బీజీగా ఉండటంతో వ్యాపారస్తులకు మరింత కలసి వచ్చింది. నీటి వ్యాపారం ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో నీటి కష్టాలు తప్పవని పలువురు ఆవేదన వ్యక్తం. చేస్తున్నారు. భూగర్భజలాల శాతం తగ్గే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇప్పటికైనా ఈ అక్రమ నీటి దందాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# కన్నుల పండుగగా పెద్దమ్మ పెద్ది రాజుల కల్యాణం





**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-06(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కొలువుదీరిన పెద్దమ్మతల్లి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవాలు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి ఈ కార్యక్రమంలో భాగంగా శనివారంపెద్దమ్మ ఆలయంలో కల్యాణ మహోత్సవాన్ని ముది రాజ్ సంఘ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. పెద్దమ్మ, పెద్దిరాజులకు వేద పండితుల తో కల్యాణాన్ని జరిపించారు.కల్యాణానికి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు శుక్రవారం డప్పు చప్పుల్లు, బైండ్లవారి నృత్యాల నడుమ, అమ్మ వారికి పెద్దమ్మ బోనాలను ముదిరాజ్‌లు ఊరేగింపుగా దేవాలయానికి తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు.అనంతరం పెద్దమ్మ తల్లికి భక్తులు ఓడి బియ్యం కానుకలు సమర్పించుకున్నారు పెద్దమ్మ దేవాలయం ఎదుట పెద్దపట్నం వేసి బైండ్ల వారి విన్యాసాలు మేక గావ ప్రదర్శించారు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం పెద్దమ్మ పెద్దిరాజులను ముదిరాజ్ కులస్తులను గ్రామాన్ని గ్రామ ప్రజలను చల్లగా చూడాలని కోరుకుంటున్నట్లు ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు నాయకులు జిల్లా మండల స్థాయి ముదిరాజ్ సంఘం నాయకులు.చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పెద్దమ్మ, పెద్దిరాజులను దర్శించుకున్నారు వచ్చిన ముఖ్య నాయకులను ముదిరాజ్ సంఘం వారు శాలువాలతో సత్కరించి సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘం సభ్యులు నాయకులు తదితరులు ఉన్నారు .